సాహితీ
గత వారంరోజుల్లో వెలువడిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-8-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 184 పేజీలు: 10+4 వెల: 6.50

భూమిపై పడుతున్న అంతరిక్ష ప్రయోగాల చెత్త 5లో

కర్ణాటకకు ఇప్పుడే రావొద్దు: విజయ్‌కి డికె సలహా



డీలిమిటేషన్‌కు మద్దతు ఇచ్చేవారు దేశద్రోహులే

తమిళనాడు రాజకీయ ప్రాతినిధ్యాన్నినహరించేందుకు కేంద్రం కుట్ర 6లో



డ్రగ్స్ రహిత భారత్ యువత లక్ష్యం 5లో

నశాముక్త్, వికసిత్ భారత్ సంకల్పం నెరవేరుతోంది: ప్రధాని మోడీ



రాజకీయాల్లోకి 'కాక్రోచ్'!

5న పార్టీ కీలక సమావేశం

సిజెపి భవిష్యత్‌కార్యాచరణ ఖరారు 2లో

## నీట్ పిజి 2026

## సంస్కరణలకు శ్రీకారం

### అభ్యర్థులకు మూడు పరీక్షా నగరాల ఎంపిక అవకాశం

### 30న 1300 పైగా కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** నీట్ పిజి-2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పలు కీలక సంస్కరణలను ప్రకటించింది. ఈనెల30న జరగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)నిర్వహణ ఏర్పాట్లను కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ అధికారులతో సమీక్షించారు. అనంతరం అభ్యర్థులకు మరింత సౌలభ్యం కల్పించే చర్యలను వెల్లడించారు. ఈ యేడాది నీట్ పిజి-2026 పరీక్ష దేశవ్యాప్తంగా ఒకే షిఫ్ట్‌లో నిర్వహించనున్నారు. దాదాపు 340 నగరాల్లో ఏర్పాటు చేసిన 1,300కు పైగా పరీక్షా కేంద్రాల్లో పరీక్ష జరుగుతుంది. అభ్యర్థులకు ఊరట కలిగించే నిర్ణయంగా పరీక్షా >>2

## విద్య, పరిశోధనలో ఎపికి ఆస్ట్రేలియా సాయం

### నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలపై సంతకాలు

### మంత్రి లోకేష్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యామంత్రి జూలియన్‌హిల్ సమక్షంలో ఒప్పందాలు

### ఐఐటి తిరుపతిలో సోలార్ తయారీ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు



విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంఒయులు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ఆస్ట్రేలియా భాగస్వామ్యంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, సమ్మిళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో భారత్‌ఆస్ట్రేలియా సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ ఏపీ ప్రభుత్వం ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్య, పరిశోధన, పారిశ్రామిక సంస్థలతో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆదివారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అంతర్జాతీయ అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంవో యూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా అక్కడి విశ్వవిద్యాలయాలు, పరి శోధనా సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులతో జరిపారు. ఏపీకి రావాలని ఆస్ట్రేలియా ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఏపీలో అవకాశాలు, ఇస్తున్న రాయితీలను వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. దీనిపై అప్పుడే సానుకూలంగా స్పందించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులు. మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా టూర్ వల్లే కీలకమైన ఎంవోయూలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సి షన్,ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్‌వేల్స్ కలిసి >>2



పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు

### జాతీయ జెండా రూపొందించిన వెంకయ్య కృష్ణా జిల్లా వాసి కావడం గర్వకారణం

### ఆయన సేవలు నిరంతరం స్మరించుకోవాలి

### పింగళి 150వ జయంతి కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఆగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ జెండా రూపొందించి దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించిన స్వాంతంత్ర్య సమర యోధులు పింగళి వెంకయ్యకు తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పించే లక్ష్యంతో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెడుతున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా చిలకలపూడి పోలీస్ స్టేషన్ సమీపంలోని పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. దేశం మొత్తం గర్వపడేలా జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య కృష్ణా జిల్లా వాసి అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు. అలాంటి మహనీయుని సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. పింగళి వెంకయ్య ఆశయాలకు అనుగుణంగా >>2



ఆదివారం విజయవాడలో తక్కువ ధరకు బియ్యం దుకాణం ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## రూ.52కే సన్న బియ్యం

### 150 రైతు బజార్లు, 500 రైస్‌మిల్ అవుట్‌లెట్లలో విక్రయాలు: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బియ్యం ధరల పెరుగుదల నేపథ్యంలో వినియోగదారులకు భారీ ఊరట కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారిస్తూ, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తక్కువ ధరలకే బియ్యం విక్రయాలను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ఉదయం విజయవాడలోని ఏపీఐఐసీ (కాలనీలో గల రైతు బజార్‌లో శాసన సభ్యులు గద్దె రామమోహన్, జిల్లా >>2



### ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అరెస్ట్

### మొత్తం 15మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

### భారీగా నిరసనలు

**చిప్పగిరి/ఆలూరు ,ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గత రాత్రి మండల పరిధిలోని నేమకల్ పంచాయతీ మజారా గ్రామమైన సంఘాలలో వైయస్సార్‌సిపి కార్యకర్త గిరి, టిడిపి కార్యకర్తలు గురునాథ్ >>2

## పొగాకు రైతులకు భారీ ప్యాకేజి



### ప్రతి రైతుకు రూ.50వేల వడ్డీలేని రుణాలు

### కిలోకు రూ.10 ఎపి ప్రభుత్వ ప్రోత్సాహకం

### రైతుల ఖాతాల్లో నేరుగా జమ: కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా భారీసహాయ ప్యాకేజీ ప్రకటించాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ప్రతి రైతుకు రూ.50వేల వడ్డీలేని రుణాలను రెండేళ్లలో చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సుమారు 45 వేల మంది రైతులకు కేంద్ర రుణ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని పొగాకు రైతులకు రూ.250కోట్ల కేంద్ర రుణ సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఆఫ్ స్టైల్ రకాల పొగాకుకు కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బ్రైట్ రకానికి రూ.230,మీడియం రకానికి రూ.190, లో రకానికి రూ.110, ఆఫ్ స్టైల్ రకానికి రూ. 130 కనీస కొనుగోలు ధరకు ఎగుమతిదారులు అంగీకారం తెలిపారని వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నేరుగా రాష్ట్ర ప్రోత్సాహక నగదు జమ అవుతుందని తెలిపారు. సోమవారం నుంచే ఈ సహాయ ప్యాకేజీ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.146 కోట్లతో బ్లాక్ బర్లీ రకం పొగాకును కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు కూటమి ప్రభుత్వంలోనే పూర్తి అయ్యాయని పెమ్మసాని చెప్పుకొచ్చారు. ఈ ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన 7రోడ్లలో 5 రోడ్లు పూర్తి అయ్యాయని వివరించారు. అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు కాకుండా ప్రజాప్రయోజనాలపై చర్చ జరగాలని సూచించారు. ఏపీకి మంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కావాలని చంద్రబాబు ఆలోచించారని తెలిపారు. ఈ విమానాశ్రయానికి కావాల్సిన భూమిని సేకరించి నిర్మాణాన్ని పూర్తి చేశారని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ టెండర్లకు పిలిచినప్పుడు జీఎంఆర్ ఏపీ మీద ఉన్న ప్రేమతో హై బిల్డింగ్ వేసి మరి టెండర్ దక్కించుకుందని తెలిపారు. ఈ విమానాశ్రయం నుంచి 20వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేయొచ్చని వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేసే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. ఏడు రెట్ల ప్రయాణికులు పెరిగిన ఇక్కడి నుంచి వెళ్లే విధంగా >>2



## పాక్ శాంతి ర్యాలీలో పేలుడు

### తొమ్మిది మంది మృతి, 18 మందికి తీవ్రగాయాలు

**ఖ్వెట్టా, ఆగస్టు 2:** పాకిస్థాన్ వాయువ్య ప్రాంతంలోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఆదివారం నిర్వహించిన శాంతి ర్యాలీలో జరిగిన భారీ పేలుడులో కనీసం తొమ్మిది మందిమృతి చెందగా, మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్వాత్ జిల్లాలోని కబల్ టౌన్‌లో నిర్వహిస్తున్న స్వాత్ పీస్ ర్యాలీ సందర్భంగా చోటుచేసుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.స్వాత్ పోలీసులు వెల్లడించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, పేలుడులో తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోగా, 18 మంది తీవ్రగాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ పేలుడు ఆత్మాహుతి >>2

## 15 డెడ్‌లైన్

### సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన: ప్రభుత్వ ఉద్యోగుల జెఎసి

**విజయవాడ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఈ నెల15వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన తప్పదని రాష్ట్ర ప్రభుత్వఉద్యోగ సంఘాల అమరావతి జాయింట్ యాక్షన్‌కమిటీ (జె.ఎ.సి) నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎ.పి.జె.ఎ.సి అమరావతి రాష్ట్ర సెక్రటేరియట్ సమావేశం విజయవాడ రెవెన్యూ భవన్‌లో చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపట్ల ప్రభుత్వ వైఖరిపై సమావేశంలో పలువురు నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం రెండు విడతలుగా చర్చలు జరిపినప్పటికీ ఇప్పటివరకు నిర్ణయం ప్రకటించడం పోవడం వలన ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. చర్చలు జరిపి నిర్ణయాలు ప్రకటించకుండా కావాలనే ఉద్యమాన్ని ప్రక్కదారిపట్టిస్తుందనే భావన ఉద్యోగులలో బలపడుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ సంద >>2

## శాంతించని గోదావరి

### ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగింపు

### 14.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం

### కోనసీమలో లంక గ్రామాలకు తెగిన రాకపోకలు



గోదావరి ఉధృతికి లంకగ్రామాల్లోకి ప్రవేశించిన వరద నీరు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ప్రతినిధి, ఆగస్టు2,ప్రభాత వార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం నుంచి ధవళేశ్వరం వరకు వరద ఉధృతి కొనసాగుతుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండగా, ఆదివారం సాయంత్రానికి నీటిమట్టం 14.90 అడుగులకు చేరుకుంది. బ్యారేజీ నుంచి 14.52 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. వరద ఉధృతి >>2

## కర్ణాటక కేబినెట్ విస్తరణపై ఇంకా ఊగిసలాట

### మంత్రుల జాబితాపై హైకమాండ్ సిగ్నల్స్ కోసం వెయిటింగ్

**బెంగళూరు, ఆగస్టు 2:** కర్ణాటక మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన ఉత్కంఠకు సోమవారం తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్య మంత్రి డి.కె. శివకుమార్ సిద్ధం చేసిన కొత్త మంత్రుల జాబితాకు కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేబినెట్ విస్తరణ ప్రక్రియ తుది దశకు చేరుకున్నప్పటికీ, కొత్త మంత్రుల జాబితాకు పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ఆమోదం ఇంకా లభించలేదు. ప్రతిపాదిత జాబితాపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పార్టీ సీనియర్ నేతలు ఇప్పటికే చర్చలు జరిపినట్లు సమాచారం. పార్టీ వర్గాల వివరాల ప్రకారం, ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మంత్రివర్గంలో చేర్చేందుకు సుమారు 20 మంది ఎమ్మెల్యేలతో తాత్కాలిక జాబితాను రూపొందించి కాంగ్రెస్ హైకమాండ్‌కు పంపించారు. మరో విడత చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కె.సి. వేణు గోపాల్, రణదీప్ సింగ్ సుర్జేవాలా సోమవారం మధ్యాహ్నానికి బెంగళూరుకు చేరుకుని, హైకమాండ్ ఆమోదించిన >>2



ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం

# సిఎం చంద్రబాబుతో ఆస్ట్రేలియా బృందం భేటీ

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడును అంతర్జాతీయ విద్యాశాఖ సహాయ మంత్రి, పౌరసత్వం, కస్టమ్స్.బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ఇక్కడ క్యాంప్ కార్యాలయంలో



కలిసింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన ఆర్థిక పరివర్తన, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పెట్టుబడి, ఆవిష్కరణ, అంతర్జాతీయ సహకారానికి రాష్ట్రంలో ఉన్న విస్తారమైన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యమంత్రి సహాయ మంత్రి జూలియన్ హిల్‌ను సాంప్రదాయ శాలువాతో సత్కరించి, ఆయనకు అరకు కాఫీ మరియు జ్ఞాపికను బహూకరించారు.

# విద్య, పరిశోధనలో ఎపికి ఆస్ట్రేలియా సాయం

>> ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటుచేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సోలార్ తయారీ పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ , శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు మరో ఎంవోయూ చేసుకున్నాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం ప్రధాన లక్ష్యం. స్పెషల్ ఎడ్యుకేటర్స్ కు ప్రత్యేక శిక్షణ, సాధారణ ఉపాధ్యాయులకు శాస్త్రీయ ఆధారిత శిక్షణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల అవసరాలకు అనుగుణమైన బోధనా వనరుల రూపకల్పన చేపట్టనున్నారు. మూడో ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా రాష్ట్రంలోని ఎంపిక చేసిన ఉన్నత విద్యాసంస్థల్లో సాంకేతిక ఆధారిత విద్యార్థుల మానసిక ఆరోగ్యం, సమగ్ర శ్రేయస్సుకు తోడ్పాటునందించే పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సమాచార వనరులు, వెల్‌నెస్ అసెస్ మెంట్ టూల్స్, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందగలుగుతారు. పైలట్ కార్యక్రమంలో పాల్గొనే విద్యాసంస్థలకు ఉచితంగా అమలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాల్లో పరస్పర సహకారాన్ని అందించడానికి 4వ ఎంవోయూ జరిగింది. ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం, విద్యా సంస్థలుపరిశ్రమల మధ్య బలమైన అనుసంధానం ఏర్పరచడం ఈ భాగస్వామ్యం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. ఎంవోయూలకు ముందు ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అంతర్జాతీయ అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ సహా ఇతర ఆస్ట్రేలియా ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, ఏపీలో గల విస్తృత అవకాశాలను వివరించారు. అనంతరం జూలియన్ హిల్ ను సీఎం చంద్రబాబునాయుడు శాలువాతో సత్కరించారు. అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఎండీ గణేష్ కుమార్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వి.ఉమా, చెన్నైలో ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ శ్రీమతి సిలై జాకీ, సహాయ కార్యదర్శి డా. డామియన్ ఒలివర్, మంత్రి సలహాదారు జార్జ్ థివియోస్, హోమ్ అఫైర్స్ రీజనల్ డైరెక్టర్ స్టీవెన్ స్టీవెన్ బిడిల్, ప్రథమ కార్యదర్శి అలిసన్ మస్ గ్రోవ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ ప్రో వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ లీసా జాంబర్లాన్, రీబౌండ్ వ్యవస్థాపకులు టాడ్ కింగ్, డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ మేనేజర్ మ్యాక్సిమిలియన్ మెక్ కలఫ్ పాల్గొన్నారు.

# పాక్ శాంతి ర్యాలీలో పేలుడు

>>దాడిగా కనిపిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, దీనిపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.భద్రతా పరిస్థితులు ఇటీవల నెలలుగా దిగజారుతున్న నేపథ్యంలో శాంతి, భద్రత పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ స్థానిక గిరిజన మండలి స్వాత్ అమన్ జిర్గా ఈ శాంతి ర్యాలీని నిర్వహించింది. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు శాంతికి మద్దతుగా నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించారు.పేలుడు అనంతరం సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించాయి. పోలీసులు, ఇతర భద్రతా బలగాలు ఘటనాస్థలాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించాయి. పేలుడుకు బాధ్యులెవరు, దాడి వెనుక ఉన్న కారణాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# కర్ణాటక కేబినెట్ విస్తరణపై ఇంకా ఊగిసలాట


>> జాబితాను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వారి పర్యటన అనంతరం కొత్త మంత్రుల పేర్లతో పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమం తేదీ, సమయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం లోక్ భవన్‌లోని గ్లాస్ హౌస్‌లో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం అధికారికంగా సమయాన్ని ప్రకటించకపోయినా, ముఖ్యమంత్రి మౌఖిక ఆదేశాల మేరకు ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. డి.కె. శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి కచ్చితంగా రెండు నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ కేబినెట్ విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 3న 14 మంది సభ్యులతో తొలి మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయగా, మొత్తం 20 మంత్రి పదవులు ఖాళీగా ఉంచారు. పార్టీ అంతర్గత సంప్రదింపులు, హైకమాండ్ అనుమతి కోసం ఎదురుచూడాల్సి రావడంతో విస్తరణ పలుమార్లు వాయిదా పడింది. ఖాళీగా ఉన్న 20 మంత్రి పదవుల్లో 18 స్థానాలను ఈ విడతలో భర్తీ చేసే అవకాశం ఉందని, భవిష్యత్ రాజకీయ, సంస్థాగత అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు పదవులను ఖాళీగా ఉంచే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# నీట్-పిజిలో సంస్కరణలు

>> నగరాల ఎంపిక విధానంలో మార్పులు చేశారు. ఇకపై అభ్యర్థులు తమ ప్రాధాన్యత క్రమంలో మూడు పరీక్షా నగరాలను, వాటికి సంబంధించిన రాష్ట్రాలతో కలిసి ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు.పరీక్షకు సుమారు మూడు వారాల ముందే అధికారిక వెబ్‌సైట్‌లో టెస్ట్ సిటీ ఇంటిమేషన్ స్లిప్‌ను విడుదల చేయనున్నారు. దీంతో అభ్యర్థులు తమ ప్రయాణం, వసతి ఏర్పాట్లను ముందుగానే ప్రణాళికాబద్ధంగా చేసుకునే వీలుంటుంది.పరీక్ష విధానంలోనూ మార్పులు చేశారు. ఇప్పటి వరకు ఉన్న 200 ప్రశ్నల స్థానంలో ఈసారి 180 ప్రశ్నలు మాత్రమే ఉంటాయి. అయితే పరీక్ష సమయం మాత్రం యథాతథంగా 3 గంటల 30 నిమిషాలు కొనసాగుతుంది. ప్రశ్నల సంఖ్య తగ్గడంతో ఒక్కో ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి అభ్యర్థులకు ఎక్కువ సమయం లభించనుంది.పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు దరఖాస్తు ప్రక్రియతో పాటు పరీక్ష రోజున కూడా ఆధార్ ఆధారిత ధృవీకరణను అమలు చేయనున్నారు. వేలిముద్రల ధృవీకరణ విఫలమైతే ఐరిస్ (కంటి గుడ్డు) బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా అభ్యర్థుల గుర్తింపును నిర్ధారిస్తారు. నీట్ పిజి-2026కు మొత్తం 2,73,183 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గత యేడాదితో పోలిస్తే నమోదు సంఖ్య 12.5 శాతానికి పైగా పెరగడం వైద్య విద్యపై పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అధికారులు చెపుతున్నారు.

# శాంతించని గోదావరి

>> మరింత పెరిగే అవకాశాలు ఉండటంతో తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ముంపు ముప్పు ఉన్న గ్రామాల్లో ప్రత్యేక బృందాలను మోహరించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను దశలవారీగా సురక్షి త ప్రాంతాలకు తరలిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలను అధికారులు కల్పిస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ, గోదావరి గట్టులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ఎవరూ గోదావరిలో స్నానాలు చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, వరద నీటిని చూసేందుకు నది ఒడ్డుకు చేరుకోవద్దని హెచ్చరిస్తున్నారు. చిన్నారులను నీటి సమీపానికి వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి నదీ పాయలైన గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో పలు లంక గ్రామాలు వరద నీటితో చుట్టుముట్టబడ్డాయి. ముక్తేశ్వరం సమీపంలోని తొగరుపాయ-ఎదురుబిడియం కాజ్‌వే పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి.



చాకలిపాలెం సమీపంలోని కనకాయలంక కాజ్‌వే కూడా వరద ప్రవాహంలో మునిగిపోవడంతో రవాణా పూర్తిగా స్తంభించింది. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడి లంక, జి.పెదపూడి లంక, ఆనగాల లంక, పెదమల లంక, అయోధ్య లంక, మర్రిమూల గ్రామాలకు రోడ్డు మార్గం ద్వారా వెళ్లే అవకాశం లేకుండా పోయింది. లంక గ్రామాల ప్రజలు ప్రస్తుతం అత్యవసర అవసరాల కోసం పడవల ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్యంతో ఉన్న వారిని వైద్యశాలలకు తరలించేందుకు కూడా అధికారులు ప్రత్యేక పడవలను వినియోగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. పరిస్థితిని గంట గంటకూ సమీక్షి స్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పని సరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద నీరు పోటెత్తి పాశర్లపూడి కరకట్ట దిగువ భాగంలో ఉన్న అప్పనపల్లి కాజ్వే వద్ద ప్రధాన రహదారి పూర్తిగా జలమయమైంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ దారిలో వాహనాల రాకపోకలపై అధికారులు పూర్తిగా నిషేధం విధించారు. ఈ వరద పరిస్థితుల వల్ల ప్రజలతో పాటు, అప్పనపల్లిలోని శ్రీబాల బాలాజీ స్వామి వారి ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మధ్యలంక పరిసరాల్లో చిక్కుకుపోయిన పశువులను రైతులు ఇంజన్ బోట్ల సాయంతో సురక్షి త ప్రాంతాలకు తరలిం చారు. లంక గ్రామాల్లో సాగు చేసిన పలు కూరగాయల పంటలు నీట మునగడంతో తాము భారీగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షి ంచారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు లేదా విపత్తు నిర్వహణ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గోదావరి వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో పరిస్థి తిని బట్టి మరిన్ని సహాయక చర్యలు

# మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు

>> అడుగులు వేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు , గౌడ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురు మూర్తి, వెలుగు ఫౌండేషన్ ప్రతినిధులు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

**48 మందికి సైకిళ్ల అందజేత:** నడవలేని స్థితిలో ఉన్నవారికి అండగా నిలిచే లక్ష ్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1800 మందికి ట్రైసైకిల్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రై సైకిల్లను లబ్దిదారులకు అందించారు. దివ్యాంగులు కూడా తమ విధులకు హాజరయ్యేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడడం లక్ష ్యంగా ట్రైసైకిల్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. 70 శాతానికి పైగా అంగవైకల్యం కలిగి, పదోతరగతి చదువుకున్న వారికి సుమారు రూ.1.15 లక్షల విలువైన ట్రై సైకిల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల విష యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. కూటమి అధికారం లోకి రాగానే పెన్షన్ రూ.6 వేలకు పెంచాం. పూర్తిగా మంచానికే పరి మితమైన వారికి ఏకంగా రూ.15 వేల చొప్పున అందిస్తున్నాం. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా వారి స్వయం ఉపాధికి తోడుగా నిలుస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమం లో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురు మూర్తి,



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూడి నారాయణస్వామి తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారు, జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి మచిలీపట్నంలోని 46వ డివిజన్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని విచారించారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందుకున్నా,

# రాజకీయాల్లోకి కాక్రోచ్ జనతాపార్టీ

## 5న కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం

**ముంబయి,ఆగస్టు 2:** ఆన్‌లైన్ వేదికగా యువతను సమీకరించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాక్రోచ్ జనతా పార్టీ సీజేపీ ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాజకీయాల్లోకి ప్రవేశించాలా, లేక ఉద్యమ సంస్థగానే కొనసాగాలా అనే అంశంపై ఆగస్టు 5న తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు, జెన్‌జీ ఐకాన్‌గా గుర్తింపు పొందిన అభిజీత్ దీప్కే తన నివాసంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారని విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి. వివిధ రాష్ట్రాల్లోని మద్దతుదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అభిజీత్ దీప్కే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని పార్టీకి చెందిన ఒక ప్రతినిధి తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిర్వహించిన నిరసన విజయవంతం కావడం, దాని ఫలితంగా అప్పటి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో ఈ ఉద్యమ సంస్థపై అంచనాలు భారీగా పెరిగాయి. విద్యార్థులు, యువత సమస్యలపై స్పందించే రెస్పాన్స్ గ్రూప్ గానే సీజేపీని కొనసాగిస్తామని అభిజీత్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతులకే కట్టుబడి ఉంటామని, ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా మారబోమని, ఏ పార్టీలోనూ విలీనం కాబోమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5న జరిగే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను నిలబెట్టుకోవడం, విద్యా రంగంలో మార్పులకు చోదకశక్తిగా కొనసాగడం సీజేపీ ముందున్న అసలైన సవాలు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పొగాకు రైతులకు భారీ ప్యాకేజి

>> భోగాపురం విమానాశ్రయం నిర్మించామని వెల్లడించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందే చంద్రబాబు 2200 ఎకరాల భూసేకరణ చేశారని పెమ్మసాని ప్రస్తావించారు. తెలుగుదేశం పార్టీ గతంలో అధికారం కోల్పోయిన సమయానికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన భూమి కేవలం 500ఎకరాలు మాత్రం పెండింగ్‌లో ఉందని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో కేవలం 300 ఎకరాలు మాత్రమే సేకరించారని వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్ట్ కోసం జీఎంఆర్ వేసిన టెండర్‌ను జగన్ రీ టెండర్ చేశారని ప్రస్తావించారు. జగన్ ఐదేళ్ల పాలనలో భోగాపురం విమానాశ్రయాన్ని ముందుకు పోనివ్వలేదని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పలుమార్లు ఈ ఎయిర్‌పోర్ట్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ఐడియా కూటమి ప్రభుత్వానిదే అని పెమ్మసాని స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయంపై జగన్ డిబేట్‌కు రావాలని సవాల్ చేశారు. అమరావతి రైతులను అడ్డుపెట్టి సీడ్ యాక్సెస్ రోడ్లు రాకుండా జగన్ కుట్ర చేశారని దుయ్యబట్టారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏడు రోడ్లు కావాలని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఐదు రోడ్లను పూర్తి చేశామని అన్నారు. ఐదేళ్లలో ఒక్క రోడ్డు కూడా జగన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రజలు అభివృద్ధిని అర్థం చేసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తనపై చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చాలా అభివృద్ధి కావాలని పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# రూ.52కే సన్న బియ్యం

>> కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్రీవాస్ నూపూర్ అజయ్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో గత నెల రోజులుగా బియ్యం ధరలు కిలోకు సుమారు రూ.10 వరకు పెరిగినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ప్రభుత్వం పరిశీలించిందని మంత్రి తెలిపారు. పౌర సరఫరాల శాఖ, ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తో సమన్వయం చేసుకుని ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గతంలో కిలో రూ.64-65 వరకు ఉన్న బీపీటీ స్టీమ్ రైస్‌ను ప్రస్తుతం కేవలం రూ.52కు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఒక్క కుటుంబానికి గరిష్టంగా 10 కిలోల వరకు ఈ ధరకు బియ్యం కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. గతంలో కిలో రూ.58-60 వరకు ఉన్న బీపీటీ రా (పచ్చి) బియ్యాన్ని రూ.50 కు కిలో చొప్పున విక్రయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రాయితీ ధరల విక్రయాలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ప్రారంభమయ్యాయని వెల్లడించారు. రాష్ట్రంలోని 150 రైతు బజార్లు, 500 రైస్‌మిల్ అవుట్‌లెట్ల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండటంతో పాటు బహిరంగ మార్కెట్‌లో ధరలపై నియంత్రణ ఏర్పడేలా ఈ చర్య దోహదపడుతుందని పేర్కొన్నారు. దేశంలోనే వినియోగదారులకు ఇంత తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం ప్రత్యేకమైన కార్యక్రమమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు రైతు బజార్లు, రైస్‌మిల్ అవుట్‌లెట్ల వద్ద జరిగే ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్ ధరల నియంత్రణపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వినియోగదారులపై నిత్యావసర వస్తువుల ధరల భారం పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# 15 డెడ్‌లైన్

>> ర్భంగా చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గత ప్రభుత్వంలో 28 వేల కోట్లు ఉండగా కూటమి ప్రభుత్వ హయాంలో మరో 25వేల కోట్ల రూపాయలు బకాయిలు పెరిగిపోయాయని వాపోయారు. ఉద్యోగుల బకాయిలు చెల్లించడం ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యత కాదా అని బొప్పరాజు ప్రశ్నించారు. పనిచేసిన కాలానికి ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా రావాల్సిన సొమ్మును మాత్రమే కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి ఆరునెలలకు ఒకసారి చెల్లించాల్సిన డి.ఎ.లను రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోవడం ఉద్యోగులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఒకవైపు పెరుగుతున్న పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల 27 డిమాండ్లపై గత నెల 22వ తేదీన జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి జె.ఎ.సి. తీసుకుని వెళ్లినప్పటికీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదన్నారు. ఆగస్టు 15లోపు ఉద్యోగుల ఆర్థిక, సేవా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయాలు వెలువడకపోతే, అదే వారంలో ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణను ప్రకటించాలని రాష్ట్ర సెక్రటేరియట్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. ఈసమావేశంలో అమరావతి జె.ఎ.సిసెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, ఉద్యమకమిటీ చైర్మన్ టి.వి. ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు జె.ఎ.సి.లోని ప్రధాన భాగస్వామ్య సంఘాల రాష్ట్ర నాయకులు, సెక్రటేరియట్ మెంబర్లు పాల్గొన్నారు.

# విరుపాక్షి అరెస్ట్

>>మధ్య ఫోన్ సంభాషణలో వివాదం చోటు చేసుకుంది. అనంతరం ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్న గ్రామస్తులు సర్ది చెప్పి పంపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి, సోదరుడు శ్రీరాములు, తనయుడు చంద్రతో కలిసి దాదాపు ఐదు వాహనాలలో కార్యకర్తలతో కలిసి సంఘాల గ్రామానికి వెళ్లారు. అక్కడ నుండి టిడిపి కార్యకర్తలు అయిన శేఖర్ ఇంటికి,మరియు దళిత నాగరాజు ఇంటికివెళ్లి ఎమ్మెల్యే విరుపాక్షి, సోదరుడు శ్రీరాములు తనయుడు చంద్రతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు.ఘటనలో శేఖర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దళిత నాగరాజు భార్య సుచిత్రపై దాడికి ప్రయత్నించడమే కాకుండా కులం పేరుతో దూషించారని, తన నైటీ చించారని,తన భర్తను చంపుతామంటూ బెదిరించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితులు పల్లవి,సుచిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎమ్మెల్యే విరుపాక్షి, సోదరుడు శ్రీరాములు, తనయుడు చంద్రతో సహా మరో 27 మందిపైదాడి హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసు వేరువేరుగా కేసులు నమోదు చేసినట్లు తెలిసింది.

## ప్రధానికి మోడీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మత్తు రహిత సమాజమే లక్ష్యంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలంటూ “ఎక్స్” సామాజిక మాధ్యమం వేదికలో మంత్రి నారాలోకేష్ పోస్టు చేసారు.డ్రగ్స్ నిర్మూలనపై దేశవ్యాప్తంగా 100 వారాలు కార్యక్రమంని జాతీయ ఉద్యమంగా నిర్వహించాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో ఈ జాతీయ ఉద్యమంలో అందరం భాగం అవుదాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాం. ఈగల్ అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి సమాజభాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అలుపెరుగని కృషి చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

03-08-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేష కార్తె,
తి.పంచమి రా.10.51
న.ఉత్తరాభాద్ర రా.9.57
వ.ఉ.7.19-ఉ.9.57
దు.1. మ.12.39-మ.1.30
దు.2. మ.3.13-సా.4.04
రాహు. ఉ.7.30-ఉ.9.00
శుభ ఉ.10.00-ఉ.11.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారాలలో మంచి మార్పులు ఉంటాయి.

**వృషభం :** జీవితాశయాన్ని ఏ విధంగానైనా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. సోదరుల కలయిక.

**మిథునం :** చర్మ సంబంధిత బాధలు కలుగకుండా జాగ్రత్తలు పాటించండి. మొండి వ్యవహారాలను కాలానికి వదిలి వేస్తారు.

**కర్కాటకం :** మీ పరోక్షంలో జరుగుతున్న అన్ని పనులను కూడా గమనిస్తూ కఠినంగా ప్రవర్తిస్తారు. ప్రయాణాలు.

**సింహం :** సంతానాన్ని సక్రమమైన పంథాలో నడిపించడానికి విశేషంగా కృషి చేస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కన్య :** చికాకు కలిగించే కుటుంబ పరిస్థితులకు దూరంగా పారిపోకుండా సమర్థవంతంగా బాధ్యతలు నెరవేరుస్తారు.

**తుల :** అప్పు చేయక పోవటమే నిజమైన పొదుపు అని గుర్తిస్తారు. ప్రతికూల వాతావరణాన్ని కూడా కృషితో అనుకూలంగా మలచుకుంటారు.

**వృశ్చికం :** ఎదుటివారి సంభాషణలలోని నిజనిజాలను గుర్తెరిగి తదనుకూలంగా నడుచుకుంటారు. వాహన యోగం.

**ధనుస్సు :** ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**మకరం :** సంతానరీత్యా సంఘంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కుంభం :** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్తబ్దతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు.

**మీనం :** జీవిత భాగస్వామితో సంయమనం పాటించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పులుల సంరక్షణ, నిర్వహణ చర్యలపై అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీ

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:**పులుల సంరక్షణ, నిర్వహణ చర్యలపై అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీని నియమించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో ఐదుగురు సభ్యులతో కమిటీ నియామకం చేశారు. నల్లమలలో అనుమానాస్పద స్థితిలో పులి మరణించిన ఘటనపై పవన్ చర్యలు చేపట్టారు. పులులు, వన్యప్రాణుల సంరక్షణ చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

3-8Pg3exHMNWJQE:3-8Pg3exHMNWJQE.qxd 8/2/2026 10:51 PM Page 1



# శ్రీవారి 'లడ్డూ'కు 310 యేళ్లు!

### ప్రసాదం విశిష్టతపై త్వరలో బంగారు నాణెం

### బ్రహ్మోత్సవాల వేళ సిఎం చేతులమీదుగా ఆవిష్కరణ

### టిటిడి కీలక నిర్ణయం

**తిరుమల, ఆగస్టు 2 (ప్రభాతవార్తప్రతినిధి):** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూ ప్రసాదం వైశిష్ట్యంపై తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. లడ్డూ ప్రసాదం తరహాలో బంగారునాణెం తయారు చేయాలని ఆలోచన చేశారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశా రు. రానున్న బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు తీసుకు రాను న్న సిఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా బంగా రునాణెం ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే తిరుమల లడ్డూ నాణ్యత, రుచిలో ప్రపంచ



వ్యాప్తంగా ఉన్న భక్తుల నుండి విశేష ఆదరణ లభించింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం 310 సంవత్సాల క్రితం ప్రారంభించినట్లు నిర్ధారణకు వచ్చిన టిటిడి ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతిపాదనలు చేసింది.

కోట్లాది మంది హిందూ భక్తులు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. శ్రీవారి లడ్డూ ప్రసాదానికి గల చరిత్ర, ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఓ బంగారు నాణెం విడుదల చేయాలన్న ప్రతిపాదనను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే సెప్టెంబర్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో సీఎం చంద్ర బాబు చేతుల మీదుగా నాణెం విడుదల చేసేందుకు టిటిడి ఉన్నతాధికారులు కార్యాచరణ సిద్ధంచేస్తున్నారు.

15వ శతాబ్దంలో శ్రీవారి ప్రసాదంగా మొదట వడ ఇచ్చే వారని అనంతరం బూంది ప్రవేశపెట్టగా కాలక్రమేణా లడ్డూకు ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లు చెబుతున్నారు. 1803 లో బ్రిటీష్‌వారు శ్రీవారి ఆలయంలో ప్రసాదాల విక్రయాలు ప్రారంభించారు. విశిష్ట కలిగిన తిరుపతి లడ్డూకు 2009లో జిఐ (భౌగోళిక గుర్తింపు) లభించింది. పేటెంట్ హక్కులు ఉన్నాయి ఈ కారణంగానే టిటిడి అనుమతి లేకుండా ఈ లడ్డూను మరెవరూ తయారు చేయకూడదనే నిబంధనలు అమలవుతున్నాయి. ఇప్పటికే రోజుకు 4.50 లక్షల వరకు లడ్డూలు భక్తులు కొనుగోలుచేస్తున్నారు. నెలవారీగా 1.50కోట్ల లడ్డూలు విక్రయాలు జరుగు తుం డటం విశేషం. 50రూపాయలు లడ్డూలతోబాటు కల్యా ణోత్సవం లడ్డూ 200 రూపాయలుగా నిర్ణయించి విక్రయాలు చేస్తున్నారు.

## తిరుమల సమాచారం



**తిరుమల, ఆగస్టు 2 (ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగవైకుంఠం తిరుమలగిరులు శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్ 15నుండి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

### -తొలిరోజే పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం

నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 15నుండి 23వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 11నుండి 20వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహన సేవల వీక్షణకు సౌకర్యాల కల్పనపై ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ. సిరియామిళ్ళ వెంకయ్యచౌదరి అధ్యక్షతన ప్రాథమికసమీక్ష నిర్వహించారు. తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 15వతేదీ నుండి 23వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేశారు. రోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 14వ తేదీ అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కు భక్తులు అశేషంగా విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరు చేస్తారు. ఇప్పటికే స్వామివారి ఆలయానికి ఉత్తరంవైపు ఉన్న పవిత్ర పుష్కరిణి మరమ్మతులకు పుష్కరిణిని మూసివేశారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 15వతేదీన ధ్వజారోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 15వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 19న గరుడసేవ, 20న స్వర్ణరథం, 23న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి, భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.



## 2,079 కోట్లతో సచివాలయ కాంప్లెక్స్

# పనులకు టెండర్లు

**రాజంపేట, ఆగస్టు2, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని సచివాలయ కాంప్లెక్స్‌తో పాటు జీఎడి టవర్ల నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు 2079.39 కోట్ల రూపాయలతో అమరావతి గ్రోత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సంస్థ ఆదివారం కీలక పనులకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2028 నాటికి సచివాలయం కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసిన నేపథ్యంలో తాజా నిర్మాణం పనుల టెండర్లు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 442.06 కోట్ల అంచనాతో అమరావతి సచివాలయం హెచ్ ఓ డి కాంప్లెక్స్ నిర్మాణానికి,727.45 కోట్లతో 3,4 టవర్లతో పాటు ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణం కీలక పనులకు, 909.88 కోట్లతో 1,2 టవర్ల నిర్మాణం పనుల్లో గ్లాస్ తో పాటు వివిధ ఫ్యాబ్రికేషన్ ఇతర ఎలివేషన్ పనులకు టెండర్ పిలిచారు. ఈ మేరకు అమరావతి గ్రోత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సంస్థ ఎండి టెండర్ నోటిఫికేషన్ ప్రకటించారు. టెండర్ బిడ్ ఈనెల 4న ప్రారంభమై చివరి గడువు ఈనెల 26గా నిర్ణయించారు. ఇదే రోజున బిడ్ కూడా ఓపెన్ చేస్తారు.

## కేంద్రం నుంచి అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా

### రాష్ట్రాభివృద్ధికి మరింత బలం చేకూరింది

### సిఎం చంద్రబాబు హర్షం



**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్తప్రతినిధి:** అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన పన్నుల వాటా కేటాయింపుతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్ర మాలకు మరింత బలం చేకూరుస్తుందన్నారు.

రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అదనపు పన్నుల వాటా విడుదలతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పార్టీలకు న్యాయవాదుల సేవలు కీలకం

### డిసిఎం పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు వస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలి

### కౌన్సిల్ విప్ పి.హరిప్రసాద్




కృష్ణా, గుంటూరు జిల్లాల హైకోర్టు న్యాయవాదుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిల్ విప్ హరిప్రసాద్

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవాదుల సేవలు లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా సమర్థంగా ముందుకు సాగలేదని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి, శాసన మండలి విప్ పిడుగు హరి ప్రసాద్ పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాల నిర్వహణ లోనైనా, ప్రజా సమస్యల పరిష్కారంలోనైనా, ఎన్నికల ప్రక్రియలోనైనా లేదా చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే సందర్భంలోనైనా న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఏ సమస్య ఎదురైనా, చట్టపరమైన సలహా, సరైన మార్గదర్శకత్వం అవసరమైనప్పుడు ముందుగా గుర్తుకు వచ్చేది న్యాయవాదులేనని అన్నారు. జనసేన పార్టీ కృష్ణా, గుంటూరు జిల్లాల హైకోర్టు న్యాయవాదుల సమీక్ష సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయవాదుల పాత్ర, కొత్త న్యాయవాదులను లీగల్ సెల్‌లోకి ఆహ్వానించడం, కార్యకర్తలపై గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకునేలా చొరవ తీసుకోవడం, జనవాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం సేవలందిస్తూ, పార్టీ పిలుపు మేరకు గత ప్రభుత్వ హయాంలో రోడ్లపైకి వచ్చి ఆందోళనలు, ధర్నాలు నిర్వహించిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు పోలీసు కేసుల కారణంగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంపై డిసిఎం పవన్ కల్యాణ్ కూడా రెండుసార్లు ప్రత్యేకంగా సమావేశమై, ఏ కోర్టులో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, వాటి పరిష్కారం ఎలా సాధ్యమవుతుందనే విషయంపై చర్చించారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నా కేసుల విషయమై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారని, అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా జనసేన నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపుతో నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం వాటి స్టేటస్, ఏ కోర్టులో విచారణ జరుగుతోంది, ఏ సహాయం అవసరమనే అంశాలపై పూర్తి నివేదికను సిద్ధం చేసి కేంద్ర కార్యాలయానికి అందించగలిగితే కార్యకర్తలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీని ద్వారా కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయడమే కాకుండా, పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలకు అండగా నిలిచినవారమవుతామన్నారు. కాకినాడలో పవన్‌ను దూషించిన ఘటనకు నిరసిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేసిన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలపై కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. అలాగే విశాఖ నోవాటెల్ సంఘటన స్థలంలో లేకపోయినా అనుమానాల ఆధారంగా పలువురిపై కేసులు నమోదు చేసి 18 మందిని సెంట్రల్ జైలులో పెట్టారని వివరించారు. ఈ విధంగా అనేక మంది కార్యకర్తలు న్యాయపోరాటం చేస్తూ సమయం, మానసిక ప్రశాంతత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ఎవరైనా పార్టీ అధినాయకుడిని లేదా ముఖ్య నాయకులను చట్టవిరుద్ధంగా దూషిస్తూ, పరువు నష్టం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేసినప్పుడు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా ముందుకు వెళ్లాలని హరిప్రసాద్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పెర కోటేశ్వరరావు, గుంటూరు లీగల్ సెల్ అధ్యక్షులు అమ్మినాయుడు, కృష్ణా జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు క్రిరణ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది సింగలూరి శాంతిప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

## సాయికృష్ణ మృతికేసులో నిందితుడు

# సురేశ్ ఆచూకీ కోసం సిట్ వేట

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్తప్రతినిధి:** గాదె సాయికృష్ణ మృతికేసులో నిందితుడు సురేశ్ ఆచూకీ కోసం సిట్ గాలింపు చర్యలు చేపట్టింది. సాయికృష్ణను చిత్రహింసలు గురిచేసి చంపేశారని మృతుడి తల్లి విజయలక్ష్మి ఆరోపించింది. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ నాగరాజును సస్పెండ్



చేసింది. ఆ తర్వాత ఈ కేసు త్వరితగతిన పూర్తి చేసేందుకు సిట్‌ను ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన సిట్ సీఐ నాగరాజును అరెస్ట్ చేసింది. దీంతో పాటు అతడికి సహకరించిన కానిస్టేబుల్స్ అశోక్, నానితో పాటు కృష్ణలంక క్రైమ్ కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. ప్రస్తుతం నిందితుడు సురేశ్ ఆచూకీ కోసం సిట్ గాలిస్తోంది. అతడి ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని పత్రికా ప్రకటన విడుదల చేసింది. కేసు నమోదైన తర్వాత సురేశ్ పరారీలో ఉన్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. సురేశ్ గురించి ఆచూకీ తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిట్ తెలిపింది. నిందితుడి వివరాలు తెలిసిన వాళ్లు 100/112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కృష్ణలంక మాజీ సీఐ నాగరాజుకు సురేశ్ అత్యంత సన్నిహితుడు. ప్రైవేట్ వ్యక్తి అయినప్పటికీ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అతను పెత్తనం సాగించేవాడని సిట్ దర్యాప్తులో తేలింది. సాయికృష్ణను అదుపులోకి తీసుకోవడం నుంచి అతడు మృతి చెందడం, అనంతరం శవాన్ని మాయం చేయడం వరకు అన్ని వ్యవహారాల్లో సీఐ నాగరాజుకు సురేశ్ సహకరించినట్లు తేలింది. సురేశ్‌పై కేసు నమోదు చేయకముందే పలుమార్లు అతడిని పిలిపించి సిట్ కొంత సమాచారం సేకరించినట్లు విస్తృత ప్రచారం జరిగింది. ఈ సందర్భంలో పోలీస్ స్టేషన్ నుంచి సాయికృష్ణను ఎందుకు బయటకు తీసుకెళ్లారు? ఎవరు తీసుకెళ్లారు? ఎక్కడెక్కడ తిప్పారు? ఆతర్వాత ఎప్పుడు స్టేషన్‌కు తీసుకొచ్చారు? అనే వివరాలను అతని నుంచి రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే సురేశ్‌పై కేసు నమోదు చేసి ఏ4గా పేర్కొన్న తర్వాత నుంచి కనిపించడం లేదు.

## శిశువు అక్రమ కొనుగోలు కేసులో ముగ్గురు అరెస్టు

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో శిశువు అక్రమ కొనుగోలు కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణలంక రాజీవ్‌గాంధీ పార్క్ వద్ద పోలీసుల తనిఖీల్లో భాగంగా నిందితులను అరెస్టు చేశారు. దంపతులు కృష్ణారెడ్డి, శివపార్వతి, బిహార్‌కు చెందిన సయ్యద్ ఆలంలు అరెస్టు అయ్యారు. నిందితుల నుంచి 3రోజుల వయస్సు ఉన్న శిశువును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు కలగరని తెలిసి రూ.6.59 లక్షలు చెల్లించి ఢిల్లీకి చెందిన మహిళ ద్వారా దంపతులు ఆడ శిశువును కొన్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## దగదర్తిలో 313 కిలోల గంజాయి పట్టివేత

**దగదర్తి (నెల్లూరు), ఆగస్టు 2, ప్రభాతవార్త :** మండలంలోని సున్నపుబట్టి జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. సుమారు 313 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో జిల్లాలో ఈ ఘటన సంచలనంగా మారింది. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం నెల్లూరు వైపు వెళ్తున్న ఓ బొలెరో వ్యాన్ అదుపు తప్పి సున్నపుబట్టి సమీపంలోని కల్వర్టులోకి దూసుకెళ్లింది. దీనిని గమనించిన వాహనదారులు దామవరం రోడ్డు వద్ద గస్తీ నిర్వహిస్తున్న మొబైల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే దగదర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని పరిశీలించారు. ఘటనా స్థలంలో ఎవరు లేకపోవడం డ్రైవర్ కనిపించక పోవడంతో అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు వాహనాన్ని తనిఖీ చేశారు. ప్రమాదంతో వాహనం వెనుక భాగం దెబ్బ తినడంతో అందులో దాచిన గంజాయి బండిళ్లు బయట పడ్డాయి. కావలి రూరల్ సీఐ శివశంకర్, బిట్రగుంట ఎస్సై రామకృష్ణ, తహసీల్దార్ లాజరస్ ఆధ్వర్యంలో అధికారులు వాహనంలో నుంచి గంజాయిని పంచనామా నిర్వహించారు. తనిఖీలో 9 బండిళ్ల 313 1/2 కేజీలు ఉన్నట్లు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహన యజమాని, డ్రైవర్ వివరాలు సేకరిస్తున్నామని, నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.



## మళ్లీ కొండ కిటకిట

### -వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమ ల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు)భక్తులు వేలాదిగా దేశం నలుమూలల నుండి తరలివస్తున్నారు.ఆదివారం సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి మధ్యాహ్ననికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. తిరుమలకు చేరుకునే సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో గదుల కోసం నిరీక్షణ తప్పడంలేదు.

## నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

**తిరుపతి, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం)ఉదయం 10 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. కాగా డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో బాటుసర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుండి నుంచి 9:30 గంటల వరకు 'డయల్ యువర్ ఎస్ఇ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను ఎస్ఇల దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 9440817449, కడప: 08562242457, కర్నూలు: 7382614308, నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350, శ్రీసత్యసాయి: 9963707847 నంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయాలి.



## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.25 లక్షల విరాళం

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన దాత చెవూరి ఉషశ్రీ 25 లక్షల విరాళాన్ని అందజేశారు. తిరుమలలో టిటిడి ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడును కలిసి ఆమె విరాళం చెక్కును అందించారు. దాతృత్వం చాటిన ఉషశ్రీని ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అభినందించి, ఆమెకు వేంకటేశ్వర స్వామి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎపిలో 'ఇంటింటికి టిడిపి' కి అనూహ్య స్పందన

### 7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు

### ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు

### టెక్నాలజీతో పర్యవేక్షిస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి లోకేశ్

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇంటింటికీ టీడీపీ - 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు.



ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

వార్త

ఎప్పుడూ ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు. అలాగే ఒకరికి సేవ చేయడం నేర్చుకో. అంతేకాని ఒకరిపైన పెత్తనం చేయడం కాదు.

న- రామకృష్ణ పరమహంస


# పటిష్టమైన చట్టమే పరిష్కారం!

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకెంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి, మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, వ్యవసాయానికి మూలమైన విత్తనాల్లో నకిలీ, నాసిరకంతో మోసపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌన రోదనతో ఇంటిముఖం పట్టేవారు. ఇటీవల కాలంలో అక్కడక్కడ రైతులు రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా కదలి వస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం. ధరలను నిర్ణయించడంలో దగా. ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో ఈదగా జరుగుతూనే ఉన్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నా ఆశించినఫలితాలు కన్పించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ఆరంభమైంది. కానీ ఎల్‌నినో ప్రభావంతోఆశించిన మేరకు వర్షాలు పడడం లేదు. అయితే ఇటీవల నాలుగైదు రోజులుగా కృష్ణా, గోదావరి నదులకు ఎగువభాగాన భారీ వర్షాలు కురియడంతో ఆ నదులు పొంగి పొర్లుతున్నాయి. రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. పంటలకు విత్తనాలు మూలం. ఈ యేడాది కూడా నకిలీ విత్తనాలు తెలుగు రాష్ట్రాల్లో భారీఎత్తునే సరఫరా అవుతున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు చెబుతున్నాయి. ఈ సీజన్‌కు సంబంధించి హైదరాబాద్ శివారుల్లో ఆ మధ్య ముప్పై లక్షల విలువైన మూడువేల కిలోల నాసిరకం పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. ఆ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాతోపాటు పొరుగునున్న అనేక జిల్లాల్లో నాసిరకం విత్తనాలతో రైతులను మోసం చేశారు. ఇక ఎరువుల గురించి చెప్పక్కర్లేదు. గత నెలలో నల్గొండ జిల్లాలో సరఫరా చేసిన డిఎపి ఎరువుపై ఒక రైతుకు అనుమానం రావడంతో ఫిర్యాదు చేశాడు. పోలీసులు రంగప్రవేశం చేసి ఎరువులను పరిశీలించి, దర్యాప్తు ప్రారంభించడంతో మొత్తం డొంకంతా కదిలింది. ఇక హైదరాబాద్ నడిబొడ్డులో ఏకంగా ఉప్పు, రంగు కలిపి నకిలీ డిఎపిని తయారు చేస్తున్న ముఠాను పట్టుకోవడమే కాదు ఏకంగా వెయ్యి బస్తాలకుపైగా ఈ నకిలీ ఎరువులను పట్టుకున్నారు.అయితే ఈ నకిలీ ఎరువుల తయారీ ఎంతోకాలంగా జరుగుతున్నట్లుచెప్తున్నారు. కేవలం వంద, యాభై రూపాయలతో తయారు చేసిన ఈనకిలీ ఎరువులు బస్తా పదిహేనువందల రూపాయలకు పైగా అమ్ముతున్నారు.నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని పిడిచట్టాన్ని కూడా ప్రయోగించి కటకటలావెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు యేటా చేస్తూనే ఉన్నారు. కానీ ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవి పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాది యేడాదికి ఈవ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరుగుతున్నది. నాణ్యమైన విత్తనాలు అవసరం మేరకు పాలకులు సరఫరా చేయకపోవడం వల్లనే ఈ రైతులు నకిలీవ్యాపారుల వలలో చిక్కుకుంటున్నారు. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొనిఈవ్యాపారులు పావులు కదుపుతున్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైనది కాదు. ప్రతియేడాది అధికారులు చేస్తున్న దాడుల్లో లక్షలాది కోట్ల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. దాడులు జరుగుతూనే ఉన్నాయి. అయినా ఇది ఆగడం లేదు. ప్రభుత్వపరంగా ఎన్నిచర్యలు తీసుకుంటున్నా చట్టంలో ఉన్న లోపాలను ఆసరాగాతీసుకొని కేసుల నుంచి సులభంగా బయటపడగలుగుతున్నారు. అలా జైలుకు వెళ్లి వచ్చిన వారు కూడా మరొకపేరుతోనో, పాత పేరును స్వల్పంగా మార్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. గత మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఈ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి.ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. అందులో ముఖ్యమైంది, లోపభూయిష్టమైంది విత్తన చట్టమే. ఆచట్టం రైతుల కంటే దళారులకే ప్రయో జనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానం లో పటిష్టమైన కొత్త చట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో అన్నదాతలను మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నాయి. అలాంటి చర్యలు కారణంగా పొరుగునున్న చైనా లాంటి దేశంలో ఎక్కడా నకిలీ విత్తనాలు కన్పించవు. భారత్‌లో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో విత్తనాల్లోనే మోసపోయేవారి సంఖ్యతక్కువేమీ కాదు. ఇప్పటికైనాపాలకులు ఆలోచించాలి. పటిష్టమైన విత్తన చట్టానికి రూపకల్పన చేయాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.



స్నేహం కోసం ప్రాణం ఇవ్వడం కష్టమేమీ కాదు. అంతటి త్యాగం చేసే స్నేహితుణ్ని పొందటమే కష్టం.

అరిస్టాటిల్



ఇతరుల నుంచి నీవు ఏమి ఆశిస్తావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం.

సోక్రటీస్

## ప్రజావాక్కు



### అవినీతి రహిత దేశం అవసరం

అవినీతి సమాజానికి కలిగించే అతిపెద్ద నష్టం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడం.ప్రభుత్వవ్యవస్థల్లో అన్యాయాలు జరుగుతున్నా, బాధ్యులపై సరైనచర్యలు తీసుకోకపోతేప్రజల్లో నిరాశపెరుగుతుంది.న్యాయవ్యవస్థ, పాలనా వ్యవస్థలపై నమ్మకం తగ్గిపోతుంది.ఇదిప్రజల, ప్రభుత్వ సంస్థల మధ్య ఉన్న సంబంధాలను బలహీనపరుస్తుంది. పారదర్శకత,జవాబుదారీతనం లేకపోవడంవల్ల వ్యవస్థపై అనుమానాలు పెరిగి,ప్రజాస్వామ్యవిలువలు దెబ్బతింటాయి.అవినీతి దేశఅభివృద్ధికి కూడా పెద్ద అడ్డంకిగా మారుతుంది.ప్రజలసంక్షేమం కోసంకేటాయించిన నిధులు అవినీతికారణంగా దుర్వినియోగంఅవుతాయి.ఫలితంగావిద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు వంటి ముఖ్యమైన రంగాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందవు. అవినీతి ఆర్థిక వృద్ధిని మందగింపజేసి, సామాజిక అసమానతలను పెంచుతుంది. సాధారణ ప్రజల జీవన ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

- హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విదేశీ టూర్లతో బిజీబిజీ

ఒక పెద్దాయన సమాజంలో అత్యంత ఉన్నత పదవిలో ఉండి విధులు నిర్వర్తిస్తూ ఉంటాడు. అతడి కింద నోరెత్తకుండా గులాముల్లాగ పడిఉండే నౌకర్లు చాలా మంది పని చేస్తుంటారు. తనలానే మంచి పొజిషన్‌లో ఉన్నవారెందరితోనో ఆయనకిపరిచయాలు స్నేహాలు ఉంటాయి. వారిని కలవటానికి ఆయన తరచు విమానాలెక్కి ప్రయాణాలు చేస్తుంటారు. వారితో ఏవో సంగతులు, ముచ్చట్లు జరిపి తిరిగొస్తుంటారు. ఈ పర్యటనలు ఎవరి కోసమో, ఎందుకోసమో అలా డబ్బులు ఖర్చు చేసి తిరగడం వల్ల ఆ కుటుంబ సభ్యులకు ఒకగూరే ప్రయోజనం ఏంటో అర్థంకావటం లేదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలి

తెలంగాణా రాష్ట్రంలోఎంపిటిసి,ఎంపిపి, జెడ్‌పిటిసి ఎన్నికలు నిర్వహించడం అవసరం. ఈఎన్నికలు నిర్వహించడంలో చాలా జాప్యం జరుగుతుంది. పదవీ కాలం పూర్తి అయి చాలాసమయంఅవుతుంది.పరిపాలన కుంటూపడుతుంది. ప్రభుత్వానికి, ప్రజలకు సమస్యల పరంగా సమన్వయం లోపిస్తుంది.ప్రజల సమస్యలుపరిష్కారం కోసం ప్రదేశిక ఎన్నికలు నిర్వహించడం అవసరం. ఈ ఎన్నికల కోసం ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండడం అవసరం.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### మసకబారిన అయోధ్య ప్రతిష్ట

అప్పుడెప్పుడో యుపిఎ హయాంలో 2జి స్పెక్ట్రమ్, 3జి స్పెక్ట్రటమ్,బొగ్గు కుంభకోణం ఇలా ఎన్నో కుంభకోణాలు చేసి అప్పటిమంత్రులు,ఎమ్.పిలుగా పనిచేసిన వారు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కోట్లరూపాయలు కాజేసారని చాలా హడావిడిచేశారు. బిజెపివాళ్లు వాటి గురించి దేశ మంతా చెప్పుకునేలా అరెస్టులు విచారణలతో హోరెత్తించారు. ఈ కారణంతోనే యుపిఎ ప్రభుత్వం ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. ఎపిమాజీ ముఖ్యమంత్రి జగన్ విషయంలోనూ ఇలానే జరిగింది. ఆయనని కొంతకాలం జైల్లో ఉంచి వదిలే శారు. తరువాత ఆయనపై ఎటుంటి చర్యలు లేవు. దశాబ్దకా లం దాటిపోయినా జగన్‌పై మోపబడ్డ కేసు ఇప్పటికీ కొన సాగుతూనే ఉంది.బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా ఎన్నో స్కామ్‌లు జరుగుతున్నాయి. కానీ కొన్ని మాత్రమే బహిర్గతమవుతున్నాయి.

- రాశి, హైదరాబాద్

### ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు నవ్యాంధ్ర రాజధాని అమరావతి శంకుస్థాపన కోసం ప్రధానమంత్రి మోడీజీని ఆహ్వానిస్తే మట్టి నీళ్ల తెచ్చారు. అమరావతి నిర్మాణం నత్త నడక నడుస్తూఉన్నది. ఇప్పుడు కూడా అంతర్జాతీయ విమానా శ్రయం భోగాపురంలో శంకుస్థాపన కోసం మోడీజీ గారిని ఆహ్వానించి అమాయకులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులతో పాటు గిరిజన స్త్రీలను కూడా ఆహ్వా నించి వారిచే దింసా నృత్యం చేయించారు. ఇలాంటి వాటి వల్ల దేశానికి కలిగే ప్రయోజనం ఏమిటో అర్థం కాలేదు. భోగాపురం విమానాశ్రయంకూడా మూడు జిల్లాల్లో ఎక్కడ అందుబాటులోకి రాదు. విశాఖపట్నం వెళ్లడం సులువు కానీ భోగాపురం చేరుకోవడం మూడు జిల్లాల ప్రజలకు కష్టం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### చడీ చప్పుడు లేకుండా హాజరు కావాలి

అవినీతి, నేరారోపణలు ఎదుర్కొంటున్న కొందరు రాజకీయ నాయకులు ఇటీవల కాలంలో కోర్టుకు హాజరు అయ్యే రోజున చేస్తున్న హంగామా ఇంతా అంతా కాదు. వారి పార్టీ నాయకులు, అభిమానులు వందల సంఖ్యలో కోర్టు ప్రాంగణంలో గుంపులు గుంపులుగా చేరటం ఇంకా భారీ కాన్వాయ్‌తో రచ్చ రచ్చ చేస్తున్నారు. వీరి వ్యవహారం చూస్తుంటే కోర్టుకు హాజరవుతున్నారా లేక రాజకీయ సభ నిర్వహిస్తున్నారా అన్నట్లు ఉంటోంది. నిరాడంబరంగా, చడీ చప్పుడు లేకుండా కోర్టుకు వచ్చి హాజరు ముగించుకోవాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి,, సికింద్రాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్


మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగాలు భర్తీ చేస్తేనే యువత సంక్షేమం

**ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు ప్రజల యజమానులు కాదు. వారు ప్రజలచే ఎన్నుకోబడిన సేవకులు. అధికారం ప్రజల నుంచి వస్తుంది. అందువల్ల ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవడం పాలకుల బాధ్యత. యువతకు ఉద్యోగాలు కల్పించడం కూడా ప్రజా సంక్షేమంలో భాగమే. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడం కూడా ప్రజా సంక్షేమంలో భాగమే. ప్రజా సేవలను వేగవంతం చేయడం కూడా ప్రజా సంక్షేమంలో భాగమే. ఒక యువకుడికి ఉద్యోగం లభిస్తే ఒక కుటుంబంనిలబడుతుంది. ఒక కుటుంబం నిలబడితే ఒక సమాజం బలపడుతుంది. ఒక సమాజం బలపడితే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను ఖర్చుగాకాకుండా దేశ భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలి.**

తరిగోపుల నారాయణస్వామి

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించి ప్రజల చేత ప్రతినిధులను ఎన్నుకోవడం మాత్రమే కాదు, ప్రజల అవసరాలను గుర్తించడం, వారి ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, వారికి మెరుగైన జీవనాన్ని అందించడం కూడా ప్రజాస్వామ్య పాలనలో అత్యంత ముఖ్యమైన బాధ్యత. భారతదేశంలో గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. వార్డు సభ్యుడు, సర్పంచ్, శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యుడు, లోక్‌సభ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఒక నిర్దిష్ట పదవీకాలం ఉంటుంది. ఆ కాలం ముగిసిన తరువాత ప్రజల తీర్పును మళ్లీ కోరుతారు. ప్రజల విశ్వాసాన్ని పొందినవారు అధికారంలో కొనసాగుతారు. విశ్వాసాన్ని కోల్పోయినవారు అధికారానికి దూరమవుతారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమైన ప్రక్రియ. అయితే ఇదే సందర్భంలో మనం ఒక ముఖ్యమైన ప్రశ్నను మనసాక్షి గా మనల్ని మనం అడగాలి. ప్రజా ప్రతి నిధుల పదవులకు నిర్దిష్ట కాలపరిమితి ఉన్నప్పుడు, ప్రజ లకు సేవ చేయాల్సి న ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను ఎందు కు సంవత్సరాల తరబడి భర్తీ చేయకుండా ఉంచాలి?ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అవస రమైన వ్యక్తులైతే, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలకు సేవలు అందించడానికి అంతే అవసరమైనవారు. ఒకరు ప్రజల తరపున విధాన నిర్ణయాలు తీసుకుంటారు. మరొ కరు ఆ విధానాలను అమలు చేస్తారు. ఒకరు ప్రజల సమ స్యలను సభల్లో ప్రస్తావిస్తారు, మరొకరు ఆ సమస్యలకు సంబంధించిన సేవలను ప్రజలకు అందిస్తారు. అందువల్ల ప్రజా ప్రతినిధులు ఎంత ముఖ్యమో, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైనది. ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగ ఖాళీలు ఏర్పడినా వాటిని సంవత్సరాల తరబడి భర్తీ చేయకుండా ఉంచడం వల్ల నష్టం కేవలం ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకే కాదు,ప్రభుత్వ సేవల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కూడా జరుగుతుంది. ఉద్యోగం కోసం సిద్ధమయ్యే యువత సంవత్సరాల తరబడి చదువుకుంటారు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు, ఆర్థిక భారాన్ని భరిస్తారు, ఒక నోటిఫికేషన్ కోసం నెలల తరబడి ఎదురుచూస్తారు. ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలు ఆలస్యమైతే వారి విలువైన సమయం వృథా అవుతుంది, వయోపరిమితి సమస్యలు ఎదురవుతాయి, కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుంది, చివరికి యువతలో నిరాశ పెరుగుతుంది. ఇది కేవలం ఒక వ్యక్తి సమస్యకాదు. ఒక కుటుంబ సమస్య, ఒక తరం సమస్య, ఒక సామాజిక సమస్య. అదే సమయంలో ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కొరత వల్ల ప్రజా సేవల నాణ్యత కూడా దెబ్బతింటుంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు,ఆసుపత్రుల్లో వైద్యులు సిబ్బంది, పోలీస్ శాఖలో సిబ్బంది, రెవెన్యూ శాఖలో ఉద్యోగులు, స్థానిక సంస్థల్లో సిబ్బంది అవసరం. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఖాళీగా ఉండటం అంటే కేవలం ఒక కుర్చీ ఖాళీగా ఉండటం కాదు, ఆ కుర్చీ ద్వారా ప్రజలకు అందాల్సి న ఒక సేవ కూడా ఆలస్యం కావడం. ఒక పాఠశాలలోఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉంటే విద్యార్థుల విద్యప్రభావితమవుతుంది. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉంటే రోగుల సేవలు ప్రభావితమవుతాయి. రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు తక్కువగా ఉంటే ప్రజల పనులు ఆలస్యం అవుతాయి. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని కేవలం నియామక ప్రక్రియగా



కాకుండా యువతకు భవిష్యత్తు కల్పించే చర్యగా, ప్రభుత్వ సేవలను బలోపేతం చేసే చర్యగా చూడాలి. ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను పెంచడం గురించి పదేపదే మాట్లాడటం అవసరమే. ప్రైవేట్ రంగం అభివృద్ధి చెందాలి, పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు పెరగాలి, కొత్త సంస్థలు స్థాపించాలి, ఉపాధి అవకాశాలు పెరగాలి. ఇవన్నీ దేశ అభివృద్ధికి అవసరమైనవే. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగంలోని ఖాళీలను కూడా నిర్లక్ష్యం చేయకూడ దు. ప్రైవేట్ రంగం ఉద్యోగాలను సృష్టించాలి. ప్రభుత్వ రంగం ప్రజా సేవలను బలోపేతం చేయాలి. ఈ రెండూ పరస్పర విరుద్ధమైనవి కావు. ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం ఉద్యోగాలు కావు. అవి ప్రజా సేవా వ్యవస్థకు వెన్నెముక. ప్రజల నుంచి పన్నులు వసూలు చేసే ప్రభుత్వం, అదే ప్రజలకు సేవలు అందించడానికి అవసరమైన సిబ్బందిని నియమించాల్సి న బాధ్యత కూడా కలిగి ఉంటుంది.అందుకే ప్రతి ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులను క్రమం తప్పకుండా గుర్తించి, అవసరమైన పోస్టులను శాస్త్రీయంగా అంచనా వేసి, నియామక క్యాలెండర్ రూపొందించి, నిర్దిష్ట గడువు లో నియామక ప్రక్రియను పూర్తి చేయాలి. యువతకు నోటి ఫికేషన్ ఎప్పుడు వస్తుంది, పరీక్ష ఎప్పుడు జరుగుతుంది, ఫలితాలు ఎప్పుడు ప్రకటిస్తారు, నియామకాలు ఎప్పుడు పూర్తవుతాయనే విషయాల్లో స్పష్టత ఉండాలి. అవసరం లేని పోస్టులను సమీక్షి ంచడం పరిపాలనా బాధ్యతే అయి నప్పటికీ, ప్రజలకు అవసరమైన సేవలను అందించే పోస్టు లను కేవలం ఖర్చు తగ్గింపు పేరుతో రద్దు చేయకుండా జాగ్రత్త వహించాలి. ఒక పోస్టును రద్దు చేసే ముందు ఆ పోస్టు ద్వారా ప్రజలకు అందుతున్న సేవ ఏమిటి, అది లేక పోతే ప్రజలపై ప్రభావం ఏమిటి అనే విషయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇది ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకమైన ఆలోచన కాదు. ఏ ప్రభుత్వాన్ని విమ ర్శించడానికి ఉద్దేశించిన అంశం కూడా కాదు. ఏ పార్టీ అధి కారంలో ఉన్నా, ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజల అవసరాలు ప్రజా సేవల బాధ్యత కొనసాగుతూనే ఉంటాయి. ప్రజాస్వా మ్యంలో ప్రజా ప్రతినిధులు ప్రజల యజమానులు కాదు. వారు ప్రజలచే ఎన్నుకోబడిన సేవకులు. అధికారం ప్రజల నుంచి వస్తుంది. అందువల్ల ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవడం పాలకుల బాధ్యత. యువతకు ఉద్యోగాలు కల్పించడం కూడా ప్రజా సంక్షేమం లో భాగమే. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడం కూడా ప్రజా సంక్షేమంలో భాగమే. ప్రజా సేవలను వేగవం తం చేయడం కూడా ప్రజా సంక్షేమంలో భాగమే. ఒక యువకుడికి ఉద్యోగం లభిస్తే ఒక కుటుంబంనిలబడుతుంది. ఒక కుటుంబం నిలబడితే ఒక సమాజం బలపడుతుంది. ఒక సమాజం బలపడితే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను ఖర్చుగాకాకుండా దేశ భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలి. ప్రజలు ఎన్నుకున్న పాలకులు ప్రజల కోసం పనిచేయాలి, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేలా ఉండాలి, యువత భవిష్యత్తుపై నమ్మకం కోల్పోకుండా ఉండేలా ప్రభుత్వాలు స్పష్టమైన నియామక విధానాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి, అవసరమైన పోస్టులను నిర్ధారించి, పారదర్శకమైన నియామక క్యాలెండర్ ప్రకటించి, నిర్దిష్ట గడువులో నియామకాలు పూర్తి చేసి, ప్రజా సేవలను బలోపేతం చేయడం కాలానుగుణ అవసరం. ఇది ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్ కాదు. యువత భవిష్యత్తు కోసం, ప్రజా సేవల నాణ్యత కోసం, సుపరిపాలన కోసం సమాజం ముందుకు తీసుకురావాల్సి న న్యాయమైన విజ్ఞప్తి. ప్రజల కోసం పాలకులు ఉండాలి. ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ బలంగా ఉండా

# పెరుగుతున్న పేదరికానికి కారణమెవరు?

డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ

నూటనలభై కోట్ల బిడ్డలకు జన్మనిచ్చిన భారతమాత నేడు అనేక రకాల మాఫియాల చేతిలో బంధీగా ఉంది. ఈదేశంలో వెయ్యి మంది కుటుంబాలు సగటున 50వేయిల కోట్ల ఆదాయంతో అత్యంత ధనవంతులు అని. ఇదెట్ల సాధ్యం అంటే చంద్రమండలం సహా ఈదేశంలోని నీటిని, నీటిలోని పెట్రోల్, డీజిల్, గ్యాస్,పంటలు, మనిషి తినే ఆహారాన్ని కల్తీ చేసి, భూమిని కల్తీ చేసి అడవులు లేకుండా చేసి అక్కడ జీవించే ఈ దేశవాసులను ఏమాత్రం కనికరం లేకుండా చంపేసి రాజకీయ పార్టీలకు వేలకోట్లు డబ్బులు ఇచ్చి భారతమాత బిడ్డలను చంపేస్తున్నారు. మెడికల్మాఫియా, ఎడ్యుకేషన్మాఫియా,పొలిటికల్మాఫియా, మైనింగ్మాఫియా ఇట్లా చెబుతా ఉంటే భారతమాత తనను తాను కోల్పోయి జీవచ్ఛావంగా మారింది. ఇదేంటి అని అడిగిన వాళ్లను దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారు. కొద్ది రోజుల్లోనే ఈ దేశం మరో సుడాన్ కాబోతుంది.ఎందుకంటే ఏ ప్రాంత ప్రజలు అక్కడ బతికే అవకాశం లేకుండా ఈ మాఫియాలు మనుషుల మెదళ్ళలో సామ్రాజ్య విషాన్ని నింపి ఒకన్ని ఒకడు, వాళ్లకు వాళ్ల నరుక్కునేలా తయారు చేశారు. దేశంలో నీళ్ల లేని గ్రామాలు ఉన్నాయి కానీ మద్యం, మతం, కులంలేని గ్రామం లేదు. మొన్న ఒక్క గ్రామం మహారాష్ట్రలో మాకు కులం, మతం, ఒద్దు అని ఆ గ్రామసర్పంచ్తో తీర్మానం చేసుకోవడం. ఓ మంచి పరిణామం. కానీ అది ఎంతకాలం ఉంటుందో చూడాలి. ప్రపంచంలోఒకప్పుడు సుఖసంతోషాలతో ఇతర దేశాలకు కూడా అన్నంపెట్టిన దేశం నేడు ఆకలిసూచికలో పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంకల కన్నా దిగజారిపోయింది. దీనికి కారణం మాఫియా అదే కార్పొరేట్ దోపిడీలు. ఈ కార్పొరేట్ దోపిడీదారులకు, పాలకులు, ప్రభుత్వ బ్యాంకుల్లో లక్షలకోట్ల ప్రజలు దాచుకున్న సొమ్మును ఇచ్చి ఆయా దోపిడీ కంపెనీలకు ఋణం మాఫీ చెస్తున్నాయి. ఇందులో



కేవలం రాజకీయ పార్టీ నేతలు మాత్రమే కాదు, వైట్కాలర్ అధికారులు కూడా నిజమైన దేశద్రోహులు. వీళ్ల చేస్తున్న తప్పుల వల్ల ఉత్తరభారతం నుండి దక్షిణ భారతంలోని మారుమూల పల్లెల్లో కూడా అతితక్కువ కూలి తీసుకొని బతుకుతున్నారు. ఇక్కడ బతికేవాళ్ల మరింత పేదరికం లోకి బలవంతంగా నెట్టివేయబడుతున్నారు. అందుకే త్వరలో ఈ దేశం మరో సుడాన్‌గా మారే ప్రమాదంఉంది. ఈదేశ ప్రజలు ఏప్రాంతంవాళ్లు అక్కడే బతుకే అవకాశాలు కావాలి. పరిశ్రమలు కంపెనీలు తెస్తాం అంటున్నారు. అం దులో ఒక్కశాతం కూడా ఆ పరిశ్రమలు పెట్టే స్థానికులకు ఉద్యోగం ఇవ్వడం లేదు. ఈ దోపిడీ రాజకీయ పార్టీలు మాఫియాతో కలిసి ప్రజలను వారి పేదరికాన్ని ఆధారం చేసుకొని ఓట్లు యంత్రాల రూపంలో మార్చుకుని, బహిరంగసభల్లో కత్తులు తిప్పుకుంటూ సవాల్ చేస్తున్నారు. ప్రజలను భయపెడుతున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, మద్రాస్, కోల్‌కత్తా లాంటి నగరాల్లో డబ్బులు ఉన్న ప్రజలు ఓట్లవైపు ఆసక్తి చూపడం లేదు కారణం. డబ్బులు ఇచ్చి వారిపనులు చేయించుకోవచ్చు అనే ధైర్యం. కానీ ఓటు వేయకపోతే మీకు రేషన్ బియ్యం రావు, పెన్షన్ రాదు, ఇలా పేదప్రజలను భయానికి గురిచేసి దేశ సంపద దోచుకొని దాచుకుంటున్న రాజకీయ పార్టీల నేతలు పెరుగుతున్నారు. పేదరికంలోఉన్న ప్రజలు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. అందరూ పేదప్రజల నాయకులు కానీ మరెందుకు ఇంకా ఈ దేశం వంద ఏండ్లు గడిచినా పేదరికం తగ్గడంలేదు. అంటే ఈదేశ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా విద్య, వైద్యపరంగా ఎదగడం దోపిడీ రాజకీయ పార్టీలకు అసలు ఇష్టంలేదు. ఎందులో ఈ దేశం వెలిగిపోతుందో చెప్పండి అంటే దేవుని పేరుచూపిస్తారు. మానబంగాలు చేసినవారు, మనుషులను చంపినవారు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చినవారు మాత్రం పార్లమెంట్, అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. పాలకపార్టీని ప్రశ్నించే వారు దేశద్రోహులు అవుతున్నారు. జైల్లో ఉంటున్నారు. కాబట్టి బుద్ధిజీవులు ప్రజలను చైతన్యపరచి అన్యాయంపైన పోరాటం చేయాలి అని చెప్పాలి. లేకపోతే కచ్చితంగా

# ఆర్థిక వ్యవస్థ కొలమానాలను మార్చాలి

డి జయరాం

కేంద్ర ప్రభుత్వం తాజాగా 2026 జూలై 20న ఇండెక్స్ ఆఫ్ కోర్ ఇండస్ట్రీస్ (ఐసిఐ)లో కీలక మార్పులుచేసింది. ప్రాతిపదిక సంవత్సరాన్ని 2011-12 నుంచి 2022-23కు మార్చడంతో పాటు, ఇనుప ఖనిజాన్ని తొమ్మిదో కోర్ పరి శ్రమగా చేర్చింది. ఉక్కు ఉత్పత్తి లెక్కింపు విధానాన్ని సవ రించింది. ద్వంద్వ గణనకు అవకాశం ఉన్న కొన్ని బొగ్గు ఉత్పత్తులను తొలగించింది. తాజా పారిశ్రామిక నిర్మాణానికి అనుగుణంగా రంగాల వెయిటేజీలను కూడా పునర్నిర్ణయిం చింది. ఇదే కొత్త శ్రేణి ఆధారంగా విడుదలైన 2026 జూన్ కోర్ ఇండస్ట్రీస్ సూచీ 5 శాతం వృద్ధిని నమోదు చేసింది. పైకి చూస్తే ఇవన్నీ గణాంక మార్పులుగానే కనిపించవచ్చు. కానీ వాస్తవానికి ఇది భారత పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను కొలిచే విధానంలో వచ్చిన కీలక సంస్కరణ. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్నప్పుడు దానిని కొలిచే ప్రమాణా లు కూడా మారాలి. లేకపోతే విధాన నిర్ణయాలు, పెట్టుబడి అంచనాలు, ఆర్థిక విశ్లేషణలు అన్నీ పాత వాస్తవాల ఆధా రంగానే సాగుతాయి. అందుకే కోర్ ఇండస్ట్రీస్ సూచీలో చేసిన ఈ మార్పు కేవలం గణాంక సవరణ కాదు. మారిన భారత పారిశ్రామిక వాస్తవాన్ని గుర్తించిన చర్య. గత పదేళ్లలో భారత పారిశ్రామిక రంగం గణనీయంగా రూపాంతరం చెందింది. జాతీయ రహదారులు, రైల్వేలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, రక్షణ తయారీ వంటి రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చాయి. ఉత్పత్తి నిర్మాణం, పరిశ్రమల వాటా, వినియోగ విధానాలు కూడా మారాయి. అలాంటి పరిస్థితిలో 2011-12 నాటి పారిశ్రామిక నిర్మాణాన్ని ప్రాతిపదికగా తీసుకుని నేటి ఆర్థిక వ్యవస్థను కొలవడం వాస్తవ చిత్రాన్ని ప్రతిబింబించదు. అందుకే 2022-23ను కొత్త బేస్ ఇయర్‌గా ఎంచుకుని, వార్షిక పారిశ్రామిక సర్వే (ఎఎస్ఐ) 2022-23 సహా తాజా అధికారిక గణాంకాల ఆధారంగా కొత్త శ్రేణిని రూపొందించారు. ఈ సంస్కరణలో ఇనుప ఖనిజాన్ని కోర్ పరిశ్రమగా చేర్చడం మరో కీలక నిర్ణయం. ఉక్కు తయారీకి ఇనుప ఖనిజమే తొలి ముడి సరుకు. ఉక్కు మౌలిక సదుపాయాల నిర్మాణానికి వెన్నెముక. కాబట్టి ఇనుప ఖనిజ ఉత్పత్తిలో మార్పులు కనిపిస్తే, భవిష్యత్తులో నిర్మాణ రంగం, పారిశ్రామిక పెట్టుబడుల దిశ ఎలా ఉండబోతుందో ముందుగానే అంచనా వేసే అవకాశం లభిస్తుంది. అంటే సూచీఇప్పుడు ఉత్పత్తిని మాత్రమే కాకుండా పెట్టుబడి చక్రంలోని ప్రారంభ సంకేతాలను కూడాపట్టుకోగలుగుతోంది. ప్రభుత్వం బేస్ ఇయర్‌ను మాత్రమే మార్చలేదు. ఉక్కు ఉత్పత్తిని స్థూల ఉత్పత్తి ఆధారంగా లెక్కించే



విధానాన్ని అమలు చేసింది. ద్వంద్వ గణనకు అవకాశం ఉన్న వాష్డ్‌కోల్, కోల్ మిడ్లింగ్స్ వంటి ఉత్పత్తులను తొలగించింది. అలాగే రంగాల వెయిటేజీలను ప్రస్తుత పారిశ్రామిక నిర్మాణానికి అనుగుణంగా సవరించింది. ఈ మార్పులన్నీ సూచీ విశ్వసనీయతను పెంచడంతో పాటు ఇతర అధికారిక గణాంకాలతో సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి. కోర్ ఇండస్ట్రీస్ సూచీ పరిధిలోని తొమ్మిది రంగాలకే పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో దాదాపు 40శాతం బరువు ఉంది. అందువల్ల ఈ సూచీలో కనిపించే మార్పులు మొత్తం పారిశ్రామిక రంగానికి ముందస్తు సంకేతాలుగా పరిగణిస్తారు. తాజా గణాంకాలు కూడా అదే సూచిస్తున్నాయి. 2026 జూన్‌లో కోర్ ఇండస్ట్రీస్ వృద్ధి 5 శాతానికి చేరుకుంది, ఇది గత ఐదు నెలల్లో అత్యధికం. అయితే అసలు కథ ఈ ఒక్క సంఖ్యలో లేదు.ఇనుప ఖనిజ ఉత్పత్తి 43.9శాతం, సిమెంట్, విద్యుత్ రంగాలు చెరో 9.8 శాతం, ఉక్కు 4.6 శాతం వృద్ధి నమోదు చేశాయి. మరోవైపు ముడి చమురు, సహజ వాయువు, చమురు శుద్ధి ఉత్పత్తులు, ఎరువుల రంగాలు క్షీణించాయి. అంటే మౌలిక సదుపాయాల నిర్మాణం ఊపం దుకుంటుండగా, ఇంధన రంగంలో బల హీనతలు కొనసాగు తున్నాయి. ఈ గణాంకాలను కేవలం నెలవారీ ఉత్పత్తి వివరాలుగా చూడడం సరిపోదు. ఇవి భారత పెట్టుబడి చక్రం ఏ దిశగా కదులుతోందో చెప్పే సూచనలు. ఇనుప ఖనిజం, సిమెంట్, ఉక్కు, విద్యుత్ రంగాల్లో ఒకేసారి వృద్ధి కనిపించడం సాధారణంగా నిర్మాణ కార్యకలాపాలు, ప్రజా మూలధన వ్యయం కొనసాగుతున్నా యనే సంకేతం.అందుకే కోర్ ఇండస్ట్రీస్ సూచీ ఇప్పుడు కేవలం ఉత్పత్తి సూచిక మాత్రమే కాదు, ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి వేగాన్నిఅంచనా వేసే ముందస్తు సూచికగా కూడా మారుతోంది. సామాన్యు డికి కోర్ ఇండస్ట్రీస్ సూచీ నేరుగా కనిపించే గణాంకం కాకపోయినా, దాని ప్రభావం అతని జీవితంపై ఉంటుంది. ఈ సూచీలో వృద్ధినమోదైతే నిర్మాణ రంగం,పరిశ్రమలు చురు కుగా ఉన్నాయని, ఉపాధి అవకా శాలు పెరిగే అవకాశం ఉందని, ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నా యని అర్థం. అదే వరుసగా మందగ మనం నమోదైతే ప్రభు త్వం, భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ)ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని విధానాల్లో మార్పులు తీసుకురావచ్చు. కాబట్టి ఇది ఉద్యోగాలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, చివరికి ప్రజల ఆదాయంపై కూడా పరోక్ష ప్రభావం చూపే సూచిక. అయితే ఈ సంస్కరణతో పని పూర్తయిందని చెప్పలేం. నేడు భారత ఆర్థిక వ్యవస్థను ఎలక్ట్రానిక్స్ తయారీ,సెమీకండక్టర్లు, బ్యాటరీలు,గ్రీన్ హైడ్రోజన్, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి కొత్త రంగాలు వేగంగా ప్రభావితం చేస్తున్నాయి. సేవల రంగం జీడీపీలో సగానికి పైగావాటా కలిగిఉంది. కాబట్టి భవిష్యత్తులోభారత గణాంక వ్యవస్థ కూడా ఈ కొత్త వాస్తవాలకు అనుగుణంగా మరింత అభి వృద్ధి చెందాల్సి ఉంటుంది. కోర్ ఇండస్ట్రీస్ సూచీలో జరిగిన తాజామార్పు ఒకస్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ఆర్థిక వ్యవస్థను మార్చడం ఎంత ముఖ్యమో, దానిని సరైనప్రమాణాలతో కొలవడం కూడా అంతేముఖ్యం. ఎందుకంటే మెరుగైన విధానాలకు, ఖచ్చితమైన నిర్ణయా

3-8Pg5:3-8Pg5.qxd 8/2/2026 10:34 PM Page 1



# డ్రగ్స్‌రహిత భారత్ యువత లక్ష్యం

## నశాముక్త్, వికసిత్ భారత్ సంకల్పం నెరవేరుతోంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే వికసిత భారత్ సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. నేడు నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మై భారత్ వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం




కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో కాశీ డిక్లరేషన్‌ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోడీ వివరించారు. యువతను దేశానికి అమృత తరంగా అభివర్ణించిన ప్రధాని రాబోయే 2025 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# భారీ ఉగ్ర కుట్ర భగ్నం

## సిఎం సువేందు లక్ష్యంగా స్కెచ్..

**కోల్‌కత్తా,ఆగస్టు 2:** పశ్చిమ బెంగాల్‌లో సంచలనం సృష్టించిన భారీ ఉగ్రవాద కుట్రను స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు భగ్నం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారిని లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో అలజడి సృష్టించేందుకు పథకం పన్నిన ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమీమ్ మండల్‌ను రెండు రోజుల క్రితం పూర్వ బర్ధమాన్ జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌టీఎఫ్ వెల్లడించింది. ఈ కేసు విచారణలో భాగంగా హమీమ్ ప్రియురాలు అర్పితా సర్కార్‌ను కూడా జార్ఖండ్‌లో అరెస్ట్ చేశారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలోకి పోలీసు యూనిఫాంలో చొరబడి, గందరగోళం సృష్టించాలని హమీమ్ మండల్‌కు పాకిస్థాన్‌లోని అతని హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు అందాయని ఎస్‌టీఎఫ్ ఐజీ గౌరవ్ శర్మ మీడియా సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి సువేందు అధికారి కదలికలపై నిఘా పెట్టాలని, ఆయనకు భద్రత తక్కువగా ఉండే ప్రదేశాల సమాచారాన్ని సేకరించాలని కూడా అతనికి సూచించినట్లు ఐజీ వివరించారు. ముఖ్యమంత్రి వారి లక్ష్యాల్లో ఒకరు. ఆయనపై దాడి చేసేందుకు అనువైన సమయం కోసం చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కుట్రలో హమీమ్ ప్రియురాలు అర్పితా సర్కార్ పాత్ర కూడా కీలకమని అధికారులు గుర్తించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులను అర్పిత హనీట్రాప్ చేసి, వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టి హమీమ్‌కు చేరవేసేదని తేలింది. వీరిద్దరూ కలిసి రాష్ట్ర మంత్రి ఉమేష్ రే కుమారుడిని కిడ్నాప్ చేసి, డబ్బు డిమాండ్ చేయాలని కూడా పథకం పన్నినట్లు విచారణలో బయటపడింది. పాకిస్థాన్‌కు చెందిన షాజాద్ భట్టి గ్యాంగ్‌తో సంబంధమున్న హ్యాండ్లర్ల ఆదేశాల మేరకే వీరు పనిచేస్తున్నారని అధికారులు నిర్ధారించారు.

అర్పిత వాట్సాప్ చాట్‌లలో పాకిస్థాన్‌తో ఉన్న సంబంధాలు బయటపడ్డాయి. హమీమ్, అర్పిత నుంచి యూకే, మెక్సికో దేశాలకు చెందిన అంతర్జాతీయ సిమ్ కార్డులను ఎస్‌టీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఈ సిమ్‌లను ఉపయోగించి తమ పాకిస్థానీ హ్యాండ్లర్లు, స్లీపర్ సెల్స్‌తో ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో సంభాషణలు జరిపినట్లు అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారానే హమీమ్ ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై, పాక్ ఆపరేటివ్‌ల కోసం పనిచేయడం ప్రారంభించాడని దర్యాప్తులో తేలింది.

# నా కుమార్తెను క్షమించి మోడీ జీవన్‌దాన్ చేశారు

## కృతజ్ఞతలు చెప్పిన తల్లి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** జంతర్‌మంతర్ నిరసనల్లో తనపై అనుచిత వ్యాఖ్యలు చేసి వైరల్ అయిన బాలికను మోడీ క్షమించడంపై ఆమె తల్లి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీతన కుమార్తెకు ఒక కొత్త జీవితాన్ని ప్రసాదించారని పేర్కొన్నారు. ప్రతీకార చర్యకు బదులుగా క్షమాగుణాన్ని ప్రదర్శించినందుకు చేతులు జోడించి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె పేర్కొన్నారు. తీవ్ర అస భ్యకరమైన పదాలు వాడిన నా బిడ్డను క్షమించి మోడీ తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ రోజు తన పుట్టినరోజు. ఈ సందర్భంగా నా బిడ్డకు మోడీ జీవనదానం అనే గొప్ప బహుమతి ఇచ్చారు. ఈ రోజు నుంచి ఈ అమ్మాయికి ఇది పునర్జన్మని ఆమె తెలిపారు. నీట్ యూజీ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో ఓ బాలిక ప్రధానిపై తీవ్రమైన వ్యాఖ్య లు చేస్తున్న వీడియో వైరల్ అయింది. దీనిపై ప్రధాని మోడీ శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. తనపై దూషణలకు పాల్పడిన వారిని మార్గం తప్పిన వారుగా అభివర్ణించారు. ఆగ్రహం లేదా ప్రతీకారంతో దీనికి సమాధానం ఇవ్వలేమని స్పష్టం చేశారు. ప్రధాని స్పందన తర్వాత, ఆ బాలిక క్షమాపణ చెబుతున్న వీడియో కూడా ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది.

తన వయసు 15 ఏళ్లని, తాను చేసిన తప్పు తీవ్రతను గ్రహిం చానని అందులో పేర్కొంది. 'నేను చేసిన పని క్షమించరానిది. చాలా తప్పుడు మాటలు మాట్లా డాను. నన్ను నేను చూసుకోవడానికే సిగ్గుగా ఉంది' అని పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. స్నేహితులతో కలిసి నిరసన వద్దకు వెళ్లినప్పుడు, అక్కడి వారిని చూసి ప్రభావితమై అలా మాట్లా డానని, ఇదే తన మొదటి, చివరి తప్పిదమని, దేశం మొత్తం నన్ను క్షమించాలని వేడుకుంది. ఈ ఘటనపై ఫిర్యాదు ఆధారంగా నోయిడా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దానిని న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బాలిక వ్యాఖ్యలు ప్రధాని పదవి గౌరవానికి భంగం కలిగించాయని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చని ఫిర్యా దులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లో తన కుమార్తె వయసును 15 ఏళ్లకు బదులుగా 25 ఏళ్లుగా తప్పుగా నమోదు చేశారని ఆమె తల్లి ఆరో పించారు. ఈ సంద ర్భంగా, 20 ఏళ్ల లోపు పిల్లలకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లను నిషేధించాలని, మైనర్లను నిరసనలకు దూరంగా ఉంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.



## భారత్ సైనిక అధికారులకు పాక్ రేంజర్ సెల్యూట్

**జలంధర్,ఆగస్టు 2:** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రతరం అయ్యాయి. ఈ నేపథ్యంలో అట్టారీ వాఘా సరిహద్దు వద్ద ఇండియన్ ఆర్మీ అధికారికి పాకిస్థాన్ జవాన్ సెల్యూట్ కొట్టిన దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పరేడ్ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో మాత్రం తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఓ వైపు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు, జవాన్లు ఉన్నారు. మరోవైపు భారత ఆర్మీ అధికారులు, జవాన్లు ఉన్నారు. అయితే ఇదే సమయంలో పాకిస్థానీ రేంజర్స్ భారత ఆర్మీ అధికారులకు సెల్యూట్ చేస్తూ కనిపించారు.ఇరు దేశాల ఆర్మీ అధికారుల మధ్య ఉన్న గౌరవం, మర్యాద, ప్రొఫెషనలిజం తదితర అంశాల ఆధారంగా ఇలా ఇరు దేశాల సైన్యం గౌరవించుకుందని నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయ పడుతున్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ లోని అట్టారీ వాఘా సరిహద్దు వద్ద భారత్ పాకిస్థానీ అధికారులు ఒకర్నొకరు చేతులను కలుపుతూ అఫీషియల్ ఫ్లాగ్ హోస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే మిలిటరీ ప్రొటోకాల్ లో హై ర్యాంకింగ్ అధికారులకు దేశాలతో సంబంధం లేకుండా సెల్యూట్ చేయాలని ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. చాలామంది పాకిస్థాన్ జవాన్ సెల్యూట్‌ను ప్రశంసిస్తున్నారు. మిలిటరీ ప్రొటోకాల్‌లో భాగం అని మాట్లాడుకుంటున్నారు.ఇది క్రమశిక్షణ యూనిఫామ్ అండ్ ర్యాంక్ ఉన్న అధికారులకు సెల్యూట్ ఉంటుందనినెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# అభిజిత్ దీప్కే ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేయాలి

## ఆర్టీఐ కార్యకర్త ఫిర్యాదు

**ముంబయి,ఆగస్టు 2:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే, ఆయన కుటుంబ ఆర్థిక వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సూరత్‌కు చెందిన ఓ ఆర్టీఐ కార్యకర్త ఫిర్యాదు చేశారు. ఆ పార్టీకి సీనియర్ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రకటించిన రూ.కోటి విరాళం చట్టబద్ధతపైనా ఆయన పలు అనుమానాలు లేవనెత్తారు. అభిజీత్ దీప్కే తండ్రి భగవాన్‌రావు దీప్కే ఆర్థిక స్థితిపై దర్యాప్తు చేయాలని ఆర్టీఐ కార్యకర్త అమిత్ తివారీ కోరారు. మహారాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసి రిటైర్ అయిన భగవాన్‌రావు, తన కుమారుడిని విదేశాల్లో ఎలా చదివించగలిగారని ఆయన ప్రశ్నించారు. ఒక మాజీ ప్రభుత్వ ఉద్యోగికి అంత ఆర్థిక స్థోమత ఎలా వచ్చిందో పరిశీలించాలని తివారీ డిమాండ్ చేశారు.

మరోవైపు, నీట్ పేపర్ లీక్ వివాదంపై ఆందోళనలు చేసి అరెస్టయిన సీజేపీ కార్యకర్తలకు న్యాయ సహాయం అం దించేందుకు కపిల్ సిబల్ రూ. కోటి లీగల్ డిఫెన్స్ ఫండ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిధుల సేకరణపై తివారీ ఎన్నికల సంఘా నికి, పన్నుల శాఖకు ఫిర్యాదు చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ అనేది రిజిస్టర్ కాని సంస్థ అని, అయినప్పటికీ రాజకీయ పార్టీ పేరుతో కార్యకలా పాలు ఎలా నిర్వహిస్తుందని ప్రశ్నించారు.

# కర్ణాటకకు ఇప్పుడే రాకండి

## తమిళ సిఎం విజయ్‌ని కోరిన కన్నడ సిఎం శివకుమార్

### ముదిరిన కావేరీ జలాల వివాదం

**బెంగళూరు,ఆగస్టు 2:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ త్వరలో చేపట్టబోయే బెంగళూరు పర్యటన నేపథ్యంలో కర్ణాటక రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కావేరి నదీ జలాల పంపకాల వివాదంపై చర్చించేందుకు ఆయన బెంగళూరు రానున్నారు. దీన్ని వాయిదా వేసుకోవాలంటూ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బహిరంగంగానే విజ్ఞప్తి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇక్కడికి రావడం వల్ల చిక్కుముళ్లు మరింత బిగుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాల మధ్య బీజేపీ కర్ణాటక రాష్ట్రశాఖ అధ్యక్షుడు బీవై విజయేంద్ర తెరమీదికి వచ్చారు. విజయ్‌కు ఓ లేఖ రాశారు. కావేరీ వివాదంపై ప్రతిపాదించిన చర్చల్లో తమ రాష్ట్ర రైతులు, ప్రజల ఇబ్బందుల పట్ల సానుభూతితో,



స్నేహపూర్వక వైఖరితో వ్యవహరించాలని కోరారు. రెండు రాష్ట్రాల మధ్య చారిత్రక, సాంస్కృతిక బంధాలను గౌరవిస్తూ, సుహృద్భావ వాతావరణంలో ఈ చర్చలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. కావేరి బేసిన్ పరిధిలోని కోట్లాది మంది ప్రజలు, ముఖ్యంగా బెంగళూరు నగర తాగునీటి అవసరాలకు ఈ నది ఎంత కీలకమో విజయేంద్ర తన లేఖలో ప్రస్తావించారు. రుతుపవనాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల ఇప్పటికే రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ తాజా పరిస్థితులను తమిళనాడు ప్రభుత్వం సానుకూల దృక్పథంతో, మానవీయ కోణంలో అర్థం చేసుకోవాలని విజయేంద్ర కోరారు.రెండు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మేకేదాటు ప్రాజెక్టు అంశాన్ని విజయేంద్ర తన లేఖలో ప్రధానంగా లేవనెత్తారు.

బెంగళూరు తాగునీటి అవసరాలను శాశ్వతంగా తీర్చడం కోసం ఉద్దేశించిన మేకేదాటు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తమిళనాడుకు దక్కాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాకు ఎలాంటి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన సంక్లిష్ట సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకున్న తీరును విజయేంద్ర గుర్తు చేశారు. బెంగళూరులో తిరువళ్లువర్ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన సమస్యను అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం కరుణానిధి ఎంతో పరిణతితో, పరస్పర గౌరవంతో పరిష్కరించారని గుర్తుచేశారు.

# సంక్షిప్త వార్తలు

## పడవలో మంటలు..ఐదుగురు మృత్యువాత



**జకార్తా, ఆగస్టు 2:** ఇండోనేసియాని మదురా ద్వీపంలో ఆదివారం తీవ్ర విషాం నెలకొంది. 271 మందితో వెళ్తున్న పడవలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దాంతో ఈప్రమాదంలో ఐదుగురు ప్రాణాలుకోల్పోయారు. మరో 41మంది గల్లంతయ్యారు. ఈనేపథ్యంలో మృతుల సంఖ్యమరింతగా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తు న్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారు.

## ఎడారిలో ఘోర విమాన ప్రమాదం: 13 మంది దుర్మరణం



**లిమా, ఆగస్టు 2:** దక్షిణ అమెరికా ఖండంలోని ప్రముఖ పర్యాటక దేశం పెరూలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుగాంచిన చారిత్రక నజ్కా లైన్స్ సైట్ సీయింగ్ కోసం పర్యాటకులను తీసుకెళ్తున్న ఒక చిన్నవిమానం ఉన్నట్టుండి నేలకూలింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న 13మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది విదేశీ పర్యాటకులే ఉన్నట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. దక్షిణ పెరూలోని ఇకా ప్రాంతానికి చెందిన పిస్కో విమానాశ్రయం నుంచి ఈ పర్యాటక విమానం గాల్లోకి లేచింది.అయితే ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా ఇతర కారణాల వల్లలో కిందపడిపోయింది.

## వాషింగ్టన్‌ను చుట్టుముట్టిన కార్చిచ్చు



**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా పశ్చిమ తీరంలోని వాషింగ్టన్ ప్రకృతి ప్రకోపానికి గురైంది. శివార్లలోని స్పోకేన్ సిటీ, దాని పరిసర ప్రాంతాలను దావానలం వణికించి వేస్తోంది, ఈ నగర చరిత్ర లోనే ఊహించని రీతిలో సంభవించిన ఈ కార్చిచ్చు ప్రకోపానికి అనేక గృహాలు కాలి బూడిద అయ్యాయి. అగ్నికీలలు నివాసప్రాంతాలను వేగంగా చుట్టుముట్టడంతో వందలాది కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశాయి. దట్టమైన నల్లటి పొగ కొన్ని కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించడంతో ఈ ప్రాంతం నరకప్రాయంగా మారింది.

## రెస్టారెంట్‌లో బాంబు పేలుడు: ముగ్గురు మృతి

**మాస్కో,ఆగస్టు 2:** రష్యా రాజధాని మాస్కోలో శనివారం సాయంత్రం జరిగిన బాంబు పేలుడులో ముగ్గురు మరణించగా, కనీసం 21మంది గాయపడ్డారు. స్వయంగా తయారు చేసిన బాంబును తీసుకువచ్చిన గుర్తుతెలియని మహిళతో పాటు మరో ఇద్దరు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. మాస్కో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన కుద్రిన్‌స్కయా స్క్వేర్‌లోని ఓ చారిత్రక భవనంలో ఉన్న బాల్జి రోస్సీ అనే ఇటాలియన్ రెస్టారెంట్ వెలుపల స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల సమయంలో ఈ పేలుడు సంభవించింది.

## ఇదాహోలో కాల్పులు..ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు



**వాషింగ్టన్,ఆగస్టు 2:** అమెరికా వాయవ్య రాష్ట్రమైన ఇదాహోలో జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ట్విన్ ఫాల్స్ నగరంలోని ప్రముఖ ఇన్‌ఎన్ అవుట్ రెస్టారెంట్ ప్రాంతంలో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం, మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రెస్టారెంట్ లోపల కాల్పులు ప్రారంభమైనట్లు అధికారు లు తెలిపారు. ఈ ఘటనపై ట్విన్ ఫాల్స్ పోలీస్ చీఫ్ మాథ్యూ హిక్స్ రాత్రి మీడియా సమావే శంలో వివరాలు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరణాలు సంభవించాయని ధ్రువీకరించిన ఆయన, గాయపడిన పలువురిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాల్పులకు తెగబడిన అనుమానిత దుండగుడు కూడా మరణించినట్లు హిక్స్ ప్రకటించారు.

## ఉత్తర ఐలాండ్ తూర్పుతీరంలో భూకంపం

**వెల్లింగ్టన్,ఆగస్టు 2:** ప్రకృతి వైపరీత్యాలకు, భూకంపాలకు నెలవుగా మారిన పసిఫిక్ మహాసముద్ర పరివాహక ప్రాంతంలో మరోసారి భూమి విపరీతంగా కంపించింది. ఆదివారం ఉదయం న్యూజిలాండ్‌కు చెందిన నార్త్ ఐలాండ్ తూర్పు తీరంలో ఒక్కసారిగా శక్తివంతమైన భూకంపం సంభవించడంతో తీర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైనట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ వెల్లడించింది.



## ఇరాన్‌పై భారీ పేలుళ్లకు బ్రేక్

### ట్రూత్ సోషల్‌లో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,ఆగస్టు 2:** ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి సం బంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచు కున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం హార్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించానని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.

# భూమిపై పడుతున్న అంతరిక్ష ప్రయోగాల చెత్త



**న్యూయార్కు,ఆగస్టు 2:** అంతరిక్ష రంగంలో ప్రయోగాలు వేగవంతం అవుతున్న కొద్దీ, భూమికి కొత్త ముప్పు పొంచి ఉంది. ప్రతి వారం సుమారు ఒక మెట్రిక్ టన్ను బరువున్న అంతరిక్ష శకలాల వర్షం భూమిపై కురుస్తోందని తాజా నివేదికల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. పెరిగిపోతున్న రాకెట్ ప్రయోగాలు, వేల సంఖ్యలో కక్ష్యలో పరిభ్రమిస్తున్న ఉపగ్రహాల కారణంగా ఈ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పోలెండ్ అంతరిక్ష సంస్థకు చెందిన నిపుణుడు మారియస్ స్లోనినా వెల్లడించిన వివరాల ప్రకారం, దాదాపు ప్రతిరోజూ అంతరిక్షం నుంచి ఏదో ఒక వస్తువు భూ వాతావరణంలోకి ప్రవేశిస్తోంది. ఇలా వారానికి సగటున ఒక టన్ను శకలాల చొప్పున భూమిని చేరుతున్నాయి. అమెరికా స్పేస్ ఫోర్స్ గణాంకాలు ఈ పెరుగుదలను స్పష్టంగా చూపుతున్నాయి. దశాబ్దం క్రితం ఏడాదికి సుమారు 110 వస్తువుల పునఃప్రవేశంపై హెచ్చరికలు జారీ చేస్తే, 2025 నాటికి ఆ సంఖ్య 820కి పెరిగింది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా 300కి పైగా రాకెట్ ప్రయోగాలు జరగడమే ఇందుకు నిదర్శనం. సాధారణంగా అంతరిక్ష శిథిలాల్లో అధిక భాగం భూ వాతావరణంలోకి ప్రవేశించగానే ఘర్షణకు గురై మండిపోతాయి. మిగిలినవి సముద్రాల్లో పడిపోతాయి. కొన్నిసార్లు పెద్ద పరిమాణంలో ఉండే భాగాలు పూర్తిగా కాలిపోకుండా భూమిపై పడుతున్నాయి. ఇటీవల ఇలాంటి ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. కెన్యాలోని ముకుకు గ్రామంలో ఒక వ్యవసాయ క్షేత్రంలో 16 ఏళ్ల క్రితం ప్రయోగించిన రాకెట్‌కు చెందిన భారీ లోహపు రింగ్ ఒకటి కూలిపోయింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి విడివడిన ఒక శిథిలం అమెరికాలోని ఫ్లోరిడాలో ఒక ఇంటిపై పడింది. పోలెండ్‌లో స్పేస్‌ఎక్స్ రాకెట్‌కు చెందిన భాగాలు, స్పెయిన్‌లోని కానరీ దీవుల్లో చైనాకు చెందిన పాత ఉపగ్రహ శకలాలు, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్‌లోనూ ఇలాంటి ఘటనలు నమోదయ్యాయి. అంతరిక్ష శిథిలాల వల్ల ఒక వ్యక్తి గాయపడే అవకాశం, పిడుగు పడే సంభావ్యత కంటే చాలా తక్కువ అని నిపుణులు చెబుతున్నప్పటికీ, ఈ ప్రమాదం క్రమంగా పెరుగుతోందని హెచ్చరిస్తున్నారు. 2035 నాటికి కేవలం స్పేస్‌ఎక్స్ ఉపగ్రహాల శిథిలాల వల్ల ప్రతి రెండేళ్లకు ఒకరు గాయపడటం లేదా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధ్యయనం అంచనా వేసింది. ఈ ముప్పును నియంత్రించడానికి స్పష్టమైన అంతర్జాతీయ నిబంధనలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో రూపొందించిన ఐక్యరాజ్యసమితి ఒప్పందాలు నేటి పరిస్థితులకు సరిపోవడం లేదు. 2007లో జారీ చేసిన మార్గదర్శకాలకు చట్టబద్ధత లేదు. అనియంత్రిత శిథిలాలు ఎక్కడ పడతాయో కచ్చితంగా అంచనా వేయడం కూడా చాలా కష్టం. కేవలం ఒక్క నిమిషం అంచనా తప్పినా, శిథిలాలు పడే ప్రదేశం దాదాపు 300 మైళ్ల వరకు మారే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో, శిథిలాలు పూర్తిగా కాలిపోయేలా వస్తువులను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నా, దానిని తప్పనిసరి చేసే చట్టాలు లేవు. సాంకేతికత వేగంగా ముందుకు వెళ్తున్నా, దానివల్ల తలెత్తే పర్యవసానాలను ఎదుర్కోవడానికి అవసరమైన నియంత్రణ వ్యవస్థలు వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

# రాష్ట్రాలకు రూ.1.09 లక్షలకోట్లు విడుదల చేసిన కేంద్రం

## 10న మళ్లీ యథావిధిగా పన్నుల్లో వాటా కేటాయింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని గిఫ్ట్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమే లక్ష్యంగా భారీ ఆర్థిక సాయన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతో సంబంధం లేకుండా, ఈనెల 1వ తేదీనే ఒకేసారి ఏకంగా రూ. 1,09,019కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా ప్రతినెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులు రాష్ట్రాలకు అందుతాయి. ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పది రోజుల ముందే ఈ భారీ అడ్వాన్స్‌ను కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, ప్రాజెక్టులు వంటి మూలధన వ్యయం పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తు పంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా రూ.19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బీహార్‌కు రూ.10,845 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.8,010 కోట్లు కేటాయించారు. పశ్చిమబెంగాల్‌కు రూ.7,866 కోట్లు, మహారాష్ట్రకు రూ.7,022కోట్లు లభించాయి. దక్షిణాదిరాష్ట్రాలకు కూడా కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,597 కోట్లు, కర్ణాటకకు రూ.4,504 కోట్లు, తమిళనాడుకు రూ.4,466 కోట్లు అందాయి. రాజస్థాన్ ఖాతాలో రూ.6,460కోట్లు, ఒడిశాకు రూ.4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు రూ.365 కోట్లు, గోవాకు రూ.398 కోట్లు, నాగాలాండ్‌కు రూ.524 కోట్లు కేటాయించారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో ట్యాక్స్ డెవల్యూషన్ అంటారు. ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు.




యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

# తక్షణం పిఆర్‌సి ప్రకటించండి

## రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు డిమాండ్

**పెనుమూరు(చిత్తూరుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయ సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, నవకోటేశ్వరరావు, జివి రమణలు డిమాండ్ చేశారు. స్థానిక ముత్తుమారియమ్మ కళ్యాణ మండపంలో చిత్తూరు జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, నవకోటేశ్వరరావు, జివి రమణలు మాట్లాడుతూ సత్వరం 12వ పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలకు సిబ్బంది విభజన జరగాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 2023 సంవత్సరం జులై 1 నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సి ఏర్పాటు చేసి, మధ్యంతర భృతి, ఐఆర్ ప్రకటించాలన్నారు. అలాగే ఐదు విడతల కరవు భత్యం విడుదల చేయాలని, 2022 నుండి సరెండర్ లీవు ఎన్‌హాన్స్‌మెంట్ విడుదల చేయాలని, పెండింగ్‌లో వున్న సిపిఎస్ ఉద్యోగుల 90 శాతం డిఎ ఆరియర్స్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని, ఇతర శాఖల తరహాలో విద్యాశాఖలో సైతం సత్వరం పదో న్నతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డప్పనాయుడు, మణిగండన్‌లు, జిల్లా గౌరవ అధ్యక్షులు కె సదాశివరెడ్డి, సహఅధ్యక్షురాలు రెహానబేగం, డి.ఏకాంబరంలు, రాష్ట్ర కౌన్సిలర్లు సోమశేఖర్‌నాయుడు, రఘుపతిరెడ్డి, ఎస్పీ భాషా, జిల్లా కార్యదర్శులు గాలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక టీచర్‌పై కొరడా

## పూర్వ విద్యార్థినికి అసభ్య సందేశాలతో వేధింపులు

## సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన డిఇవో

**తిరుపతి , ఆగస్టు 2, ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా నారాయణవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ (తమిళ్) ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె. మునివేలుపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. పూర్వ విద్యార్థినికి మొబైల్ ఫోన్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపి వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు, అనంతరం ఆ విద్యార్థిని మరణించిన ఘటన తీవ్ర ప్రాధాన్యం సంతరించుకోవడంతో సంబంధిత ఉపాధ్యాయుడిని తక్షణ ప్రభావంతో విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తిరుపతి జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి (డీఈవో) కేవీఎన్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందించిన మౌఖిక నివేదికతో పాటు నారాయణవనం మండల విద్యాశాఖాధికారి ఆగస్టు 2న సమర్పించిన ప్రాథమిక విచారణ నివేదికను సమగ్రంగా పరిశీలించిన అనంతరం క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈవో కె వి ఎన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై ఇలాంటి ఆరోపణలు రావడం అత్యంత తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ, ఎలాంటి జాప్యం లేకుండా శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల భద్రత, గౌరవం, వారి హక్కుల పరిరక్షణ విషయంలో విద్యాశాఖ రాజీపడదు. విద్యార్థులపై వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ ఉద్యోగి అయినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలను ఎదుర్కోవాల్సిందే అని డీఈవో కేవీఎన్ కుమార్ స్పష్టం చేశారు.పోలీసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో శాఖాపరమైన విచారణను కూడా వేగవంతం చేసినట్లు ఆయన తెలిపారు. విచారణలో వెలుగులోకి వచ్చే వాస్తవాలు, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు భద్రమైన, నమ్మకమైన వాతావరణం కల్పించడం విద్యాశాఖ ప్రధాన బాధ్యత అని, ఆ బాధ్యతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఈవో కేవీఎన్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి విఘాతం కలిగించే ఘటనలపై ప్రభుత్వం, విద్యాశాఖ జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోందని, ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచ బోమని డీఈవో కేవీఎన్ కుమార్ పేర్కొన్నారు.



# మిద్దెతోటలతో మెరుగైన ఆరోగ్యం

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మిద్దెతోటల పెంపకం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎన్‌టిఆర్ కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అభిప్రాయపడ్డారు. విజయవాడ సిటీటెర్రస్ గార్డెన్స్(సీటీజి) 5వ వార్షికోత్సవం ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మిద్దెతోటల పెంపకం వల్ల శారీరక శ్రమ కలగటంతోపాటు, పచ్చదనం పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిటీజి సభ్యులు బలిజెపల్లి వేణుగోపాలరావు, వరలక్ష్మీ దంపతులు, పగడాల సుభాష్‌బాబు ముత్యాల ఈశ్వరి దంపతులు, అబ్బూరి వెంకటేశ్వరావు, విజయలక్ష్మీ దంపతులు, యువగార్డెనర్ కె.శ్రీనివాస్ తదితరులను సత్కరించారు. పివిడి.నాగేశ్వరావు, షేక్ అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంకు పోటెత్తిన భక్తులు


**కాణిపాకం, ఆగస్టు 2 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిది ద్ధ వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కాణిపాకం కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారాంతపు రోజులు శని, ఆదివారాలు,వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి

# ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?

## అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

## కక్షసాధింపు చర్యలు మానుకోండి

## మాజీ సిఎం జగన్ ధ్వజం



**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, నారాసుర పాలనలో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యా యత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా ఆక్షేపించారు. 'ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అని జగన్ నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ 2025 అక్ర మాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు.

గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు.

**ఎన్ని కేసులు పెట్టినా వైసిపి వెనక్కి తగ్గదు**

**కర్నూలు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడితే వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులపైనే కేసులు నమోదు చేస్తున్నారని మాజీ సిఎం జగన్ విమర్శించారు. విరూపాక్షి అరెస్టు సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆయన ఎక్స్ వేదికగా ఇచ్చిన ట్వీట్‌లో ... నారాసుర పాలనలో పరాకాష్టకు అరాచకం అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు. బాధితులకు అండగా నిలబడితే ప్రజాప్రతినిధులపైనా కేసులు ! ప్రశ్నిస్తే అరెస్టులు ! నిలదీస్తే అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టడం! ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా న్యాయం? ఇదేనా చట్టం? అని మండిపడ్డారు.

చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో, ప్రాణభయంతో సహాయం కోరిన పార్టీ కార్యకర్తకు అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే విరూపాక్షి వెళ్లారని జగన్ పేర్కొన్నారు. బాధితులకు మద్దతు ఇవ్వడం నేరం కాదని, అయితే దాడికి గురైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేయడం అన్యాయమని అన్నారు. ఎన్ని కేసులు నమోదు చేసినా, ఎన్ని అరెస్టులు చేసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని, బాధితులకు అండగా నిలుస్తూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని జగన్ స్పష్టం చేశారు.

# ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వ రాయస్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా ఆదివారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ నెల 5 భరణి, 6న ఆడికృత్తిక నిర్వహించనున్నారు. ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వ రాయస్వామి ఆలయం వద్ద స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ప్రతిష్ఠించి ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వ రాయస్వామి ఉత్సవమూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఆలయ సంప్రదాయం మేరకునిర్వహించారు. హోమాలు, కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణలతో చెంగల్వరాయస్వామి ఎదురుగా ధ్వజపతాక ముగ్గును తీర్చిదిద్ది ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్ఛారణలతో శా స్త్రో క్తంగా నిర్వహించారు. చెంగల్వరాయస్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగాసాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వరాయస్వామి ఉత్సవమూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఆలయ సంప్రదాయం మేరకునిర్వహించారు. హోమాలు, కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రో చ్ఛారణలతో చెంగల్వరాయస్వామి ఎదురుగా ధ్వజపతాక ముగ్గును తీర్చిదిద్ది ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్ఛారణలతో శా స్త్రోక్తంగా నిర్వహించారు. . సూపరింటెండెంట్‌లు. ఎఇఓ, ఆలయ ఇన్స్పెక్టర్లు పిఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు. ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.ఈ నెల 5 భరణి, 6 ఆడికృత్తిక, 7 తెప్పోత్సవం, 8 కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఇఓ బికె వెంకటేశులు వివరించారు. వచ్చిన ప్రతి భక్తుడు సుదర్శనం తో పాటు సత్వర దర్శనం ఏర్పాటు చేసామని వివరించారు.



# దుర్గమ్మకు ఘనంగా ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ఆషాఢం సారె తెచ్చిన భక్తజనం భక్తిశ్రద్ధలతో దుర్గమ్మవారికి సమర్పించారు. శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్రకీలాద్రికి 20వ రోజు ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 79 సారె బృందాలకు చెందిన 29,567 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. దసరా రోజులను గుర్తు తెచ్చేలా జన ప్రవాహం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుండి మహిళలు మంగళ వాయిధ్యాలు, కోలాట నృత్యాలతో ఇంద్రకీలాద్రికి విచ్చేసారు. వారు దుర్గమ్మవారి దర్శనానంతరం 6వ అంతస్తులోని శ్రీ అమ్మవార్లకు సారెను సమర్పించి పూజాదికాలు నిర్వహించారు.

**బంగారు బొట్టు నత్తు బొల్లాకి**

దుర్గమ్మవారికి 19 గ్రాముల 500 మిల్లీగ్రాముల బరువైన సుమారు విలువ ఎంత మూడు లక్షలు మూడు లక్షలు విలువైన బంగారు బొట్టు నత్తు బొల్లాకిని విజయనగరంకు చెందిన కే సత్యనారాయణ, అప్పాయమ్మ దంపతులు ఆదివారంకానుకగా అందించారు.

**ఇన్‌స్టారీల్‌పై ఫిర్యాదు**

దుర్గమ్మవారి దేవస్థానంలో ఆక్షేపణీయమైన ఇన్‌స్టాగ్రామ్ రీల్ వివాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానం ఆచారాలు, సాంప్రదాయాలకు భంగం కలిగించేలా ఆలయంలోని మహామండపం 7వ అంతస్తు రాజగోపురం వద్ద ఒక అపరిచిత యువతి డ్యాన్స్ చేస్తూ చిత్రీకరించిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ సోషల్ మీడియాలో మరియు వివిధ న్యూస్ ఛానళ్లలో వైరల్ అవుతుండగా దీనిపై ఇఓ విజయవాడ వన్ టౌన్ పోలీస్ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు యువతి గుంటూరు భవానీ మేఘాపటేల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా జూలై 30న మధ్యాహ్నం 01:45 నుండి 01:47 గంటల సమయంలో (సుమారు 2 నిమిషాలు) ఈ వీడియో చిత్రీకరించినట్లు గుర్తించామని, ఈ రీల్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, వీడియోలోని యువతిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని దేవస్థానం నుండి కోరియున్నామని, మహా శక్తివంతమైన అమ్మవారి క్షేత్రంను విశిష్టత దెబ్బతీసేలా కొంతమంది ప్రవర్తన తో చాలా మంది భక్తులు మనస్తాపం చెందుతున్నారని, ఆలయ పవిత్రతను, సాంప్రదాయాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించే వారిపై తగు చర్యలు తీసుకొని, దేవస్థానం పవిత్రత కాపాడేందుకు దేవస్థాన యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ తెలియజేసారు.

# నెల్లూరు పార్కులకు కొత్త శోభ

## 40 ఉద్యానవనాల అభివృద్ధి పూర్తి : మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** నెల్లూరులోని 47 పార్కుల అభివృద్ధికి శ్రీకారం ఇప్పటికే 40 పార్కులు మంత్రి నారాయణ ప్రారంభించామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పార్కుల జాతర ఘనంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 39 లక్షలతో ఆధునీకరించిన బంగ్లాతోట పార్క్, ఏసీ కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసి, పిల్లలతో ఆడుకుంటూ సరదాగా గడిపిన మంత్రికి స్థానికులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలకగా, ఆయన పర్యటనలో ప్రోటోకాల్ పక్కనపెట్టి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా, సామాన్యుడిలా తోపుడు బండి వద్ద ఆగి టిఫిన్ చేసి, టీ తాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పార్కులను నిర్వీర్యం చేస్తే, తమ ప్రభుత్వంలో సిటీలో 47 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టి




ఇప్పటికే 40 పార్కులను ప్రారంభించామని, తక్కువ ఖర్చుతో పిల్లల పుట్టినరోజు వేడుకలు చేసుకునేందుకు ఏసీ కమ్యూనిటీ హాల్స్ ఉపయోగపడతాయని, అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వేగవంతం చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై స్పందిస్తూ 1,000 లోపు ఆస్తిపన్ను కట్టేవారికి ఉచితంగా, 1,000 నుండి 2,000 లోపు ఉన్నవారికి 50 శాతం రాయితీతో డ్రైనేజీ కనెక్షన్లు ఇస్తామని, 2,000 మించితే పూర్తి నగదు చెల్లించాలని, ప్రతి ఒక్కరూ కనెక్షన్ తీసుకొని దోమలు లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ నాయకులు కువ్వారపు బాలాజీ, పాకాల పెంచలయ్య, గోవర్ధన్, శ్రీధర్ రావు, బాబూరావు, సురేష్, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగాలు పుష్కలం

## దరఖాస్తు చేసుకోవడమే తరువాయి!

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్తప్రతిపిధి:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ భారీ శుభవార్త చెప్పింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2027- 28 సంవత్సరానికి సంబంధించి కస్టమర్ సర్విస్ అసోసియేట్ (క్లర్క్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను సీఆర్‌పీఎ - 16 ఐబిపిఎస్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 11,403 కస్టమర్ సర్విస్ అసోసియేట్ (క్లర్క్) పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్‌లో 186 పోస్టులు, తెలంగాణలో 191 పోస్టులు వరకు ఉన్నాయి. మొత్తం 11 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నియామకాలు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పోస్టుల సంఖ్య186,తెలంగాణలో పోస్టుల సంఖ్య191, కర్ణాటకలో పోస్టుల సంఖ్య ,414.ఉత్తరప్రదేశ్‌లో పోస్టుల సంఖ్య 1,731, మహారాష్ట్రలో పోస్టుల సంఖ్య1,051 ,పశ్చిమ బెంగాల్‌లో పోస్టుల సంఖ్య 946.తమిళనాడులో పోస్టుల సంఖ్య: 675 గుజరాత్‌లో పోస్టుల సంఖ్య: 698 మధ్యప్రదేశ్‌లో పోస్టుల సంఖ్య: 570, ఢిల్లీలో పోస్టుల సంఖ్య: 415, గోవాలో పోస్టుల సంఖ్య:61, కేరళలో పోస్టుల సంఖ్య: 108 భర్తీ చేయనున్నారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అయితే ఆగస్టు 21, 2026 నాటికి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. దరఖాస్తు చేస్తున్న రాష్ట్రానికి సంబంధించిన స్థానిక భాషను చదవడం, రాయడం, మాట్లాడడం, అర్థం చేసుకునే సామర్థం ఉండాలి. 10వ తరగతి లేదా అంతకంటే పై స్థాయిలో స్థానిక భాష చదివిన వారికి లిలిశిగి నుంచి మినహాయింపు ఉంటుంది. అభ్యర్థుల వయోపరిమితి ఆగస్టు 1, 2026వ తేదీ నాటికి 20 ఏళ్ల నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగులు, మాజీ సైనికులు తదితర రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్ట 21, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఈఎస్ఎం/ డీఈఎస్ఎం అభ్యర్థులు రూ.175 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.24,050 నుంచి రూ.64,480 వరకు జీతంగా చెల్లిస్తారు. దీనితో పాటు బ్యాంకు నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు లభిస్తాయి. ప్రిలిమినరీ, మెయిన్ ఆన్‌లైన్ పరీక్షలు, లోకల్ లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ , డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

# కాణిపాకంలో వైభవంగా సంకటహార గణపతివ్రతం

**కాణిపాకం, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో ఆదివారం సంకటహార గణపతివ్రతంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహిస్తుంటారు. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో బుధవారం సంకటహార చతుర్థి వ్రతంను ఉదయం, సాయంత్రం వేళల్లో నాలుగు దఫాలుగా అర్చకులు నిర్వహించారు.ఈమేరకు ఉదయం 9,11 గంటలకు, సాయంత్రం, 3,5 గంటలకు వ్రతాన్ని నాలుగు దఫాలుగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయం నుండి అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# డ్రోన్ కెమెరాలతో తిరుపతిలో నిఘా

**తిరుపతి, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** యాత్రాస్థలం,పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లావ్యాప్తంగా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు తిరుపతి జిల్లా పోలీసులు సమగ్ర కార్యాచరణ చేపట్టారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలపైనా ఉపేక్ష లేకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఈ చర్యల్లో భాగంగా డ్రోన్ కెమెరాల ద్వారా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాలు, గంజాయి సాగుకు అవకాశం ఉన్న ప్రాంతాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. భూమిపై పోలీసు బృందాల తనిఖీలతో పాటు డ్రోన్ పర్యవేక్షణను సమన్వయం చేయడం ద్వారా చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే అడ్డుకునే చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గంజాయి సాగు, గంజాయి రవాణా, అక్రమ మద్యం తయారీ, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిలో పాల్గొనే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షి ంచబోమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. "శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, మీ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు ,చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్112 కుగానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# వెండి అంబారిలో సుబ్బారాయుడు


**శ్రీకాళహస్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. శనివారం రాత్రి ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం ఎదురుగా అంకుర్పారణ గావించారు. మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో చెంగల్వరాయస్వామి ధ్వజారోహణ కార్యక్రమాలను ఆలయ ఇఓ బికె వవెంకటేశులు పర్యవేక్షణలో ఆలయ చైర్మెన్ కొట్యెటసాయి ప్రసాద్ సారధ్యంలో ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్థగిరి,ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,సంబంధం గురుకుల్ ల సారధ్యంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్దంగా హోమాలు, కలశస్థాపన జరిపిన ధ్వజారోహణం జరిపారు. ఆదివారం ఆలయానికి అతిధుల తాకిడి కనబడింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా, స్థానిక ఆచార వ్యవహారాలతో పూజలునిర్వహించి ధ్వజారోహణం జరిపారు. తరువాత వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా అలంకారమండపంలో రాజేష్‌గురుకుల్ ముస్తాబు చేసారు. వవెండి అంబారిలో ప్రతిష్టించిన తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. స్వామి అమ్మవార్ల పల్లకిని బోయిలు శివయ్య, రాజగోపురం గుండా పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరివీధి, బజారు వీదుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, సుబ్రమణ్యం స్వామి ఆలయ చైర్మెన్ నెమళ్ళూరు బుజ్జి సభ్యులు వెంటరాగా గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. టెంపులు ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌కు మద్దతు ఇచ్చేవారు దేశద్రోహులే

## తమిళనాడు రాజకీయ ప్రాతినిధ్యాన్ని హరించేందుకు కేంద్రం కుట్ర: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. భారతీయ జనతా పార్టీ తమిళనాడు రాజకీయ ప్రభావాన్ని తగ్గించి, అక్కడి ప్రజల రాజకీయ ప్రాతినిధ్యాన్ని హరించేందుకు కుట్ర పన్ను తోందని ఆయన ఆరోపించారు. ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించి, పార్లమెంట్‌లో ఓడించాలని పిలుపు నిచ్చారు. బీజేపీ డిలిమిటేషన్‌ను అమలు చేయాలని ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియ ద్వారా తమిళనాడు ప్రజల రాజకీయ హక్కులను హరించి, వారి రాజకీయ శక్తిని తగ్గించాలనే కుట్ర జరుగుతోంది. ఇది బీజేపీ పన్నిన కుట్ర. డిలిమిటేషన్‌కు మద్దతు ఇచ్చే ఎవరైనా తమిళనాడును, దాని భవిష్యత్తును ద్రోహం చేసినట్టే. అలాంటి వారు ఆర్ఎస్ఎస్, బీజేపీలకు తమిళ ప్రజలపై దాడి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టేనని రాహుల్ గాంధీ అన్నారు. తమిళ చరిత్రలో ద్రోహానికి ప్రతీకగా భావించే ఎట్టప్పన్ పేరును కూడా ఆయన ప్రస్తావించారు. డిలిమిటేషన్‌కు మద్దతు ఇచ్చే వారిని 21వ శతాబ్దపు



ఎట్టప్పన్‌లుగా అభివర్ణించారు. ఏ తమిళుడూ డిలిమిటేషన్‌కు మద్దతు ఇవ్వకూడదు. ప్రతి తమిళుడు దీనిని వ్యతిరేకించాలి. తమిళనాడుకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు, అలాగే జాతీయ పార్టీలు కూడా పార్లమెంట్‌లో ఈ ప్రతిపాదనను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును మరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ బిల్లు ప్రకారం లోక్‌సభ సభ్యుల సంఖ్యను గరిష్ఠంగా 850కు పెంచడంతో పాటు,నారీ శక్తి వందన్ అధినియమ్-2023 అమలుకు వీలు కల్పించనుంది. ఈ చట్టం ప్రకారం శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్‌లో నిర్వహించిన లోక్‌సభ ప్రత్యేక సమావేశంలో ఈ బిల్లును ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడింది. తర్వాత ప్రతిపక్ష పార్టీలకు చెందిన నలుగు పార్టీల 37 మంది ఎంపీలు అధికార పక్షంలో చేరడం విశేషంగా మారింది. 1985లో ఫిరాయింపుల నిరోధక చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షం నుంచి అధికార పక్షానికి జరిగిన అతిపెద్ద మార్పుగా దీనిని భావిస్తున్నారు.ప్రస్తుతం లోక్‌సభలో మూడు స్థానాలు ఖాళీగా ఉండటంతో మొత్తం సభ్యుల సంఖ్య 540గా ఉంది. వీరిలో ఇద్దరు ఎంపీలు జైలులో ఉన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ, ప్రస్తుతం 360 మంది సభ్యుల మద్దతు అవసరం. ఏప్రిల్‌లో జరిగిన ఓటింగ్‌లో 528 మంది ఎంపీలు పాల్గొనగా, ఆ సందర్భంలో అవసరమైన మూడింట రెండొంతుల సంఖ్య 352గా నిలిచింది. ఆ ఓటింగ్‌లో ప్రభుత్వానికి 298 ఓట్లు, ప్రతిపక్షానికి 230 ఓట్లు లభించాయి.ఆ సమయంలో ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు ఉండగా, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ)లో జరిగిన చీలికల అనంతరం ఆ సంఖ్య 319కు పెరిగింది.. ఇక ఎన్‌సీపీ (ఎస్‌పీ) కూడా బిల్లుకు మద్దతు ఇస్తే ఎన్డీఏ బలం 327కు చేరుతుంది.

3-8Pg7exHMNWJQE:3-8Pg7exHMNWJQE.qxd 8/3/2026 12:07 AM Page 1





## ఊపిరితిత్తుల తరలింపునకు గ్రీన్‌ఛానల్

**శంషాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త :** విశాఖపట్నం నుంచి ఇండిగో విమా నంలో హైదరాబాద్‌కు చేరిన అవయవ మార్పిడి కోసం తీసుకొచ్చిన ఊపిరితిత్తులను వేగంగా తరలించేందుకు ఆర్ జీఐఏ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయం నుంచి సికింధరాబాద్ మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రి వరకు అంబులెన్స్ (టిజి 09యూ 0642)కు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఆస్పత్రికి తరలించారు.

## పట్నం నరేందర్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ దశధినకర్మకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. పట్నం రుక్కమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కటీఆర్ వెంట మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, పలువురు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.

## దాదర్ రైల్వేస్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ తెగువ

**ముంబయి, ఆగస్టు 2:** ముంబైలోని దాదర్ రైల్వే స్టేషన్‌లో ఓ మహిళా కానిస్టేబుల్ అప్రమత్తంగా వ్యవహరించి పెను ప్రమాదాన్ని నివారించారు. ఆత్మహత్య చేసుకునేందుకు కదులుతున్న లోకల్ ట్రైన్ కిందకు వెళ్లబోయిన ఓ వ్యక్తిని ఆమె క్షణాల్లో కాపాడారు. గురువారం రాత్రి 10:54 గంటల సమయంలో జరిగిన ఈ నాటకీయ ఘటన స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. ప్లాట్‌ఫామ్ నుంచి లోకల్ ట్రైన్ నెమ్మదిగా కదులుతుండగా, 28 ఏళ్ల యువకుడు రైలు కిందకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. అక్కడే విధుల్లో ఉన్న ఏ. నర్వాడే అనే మహిళా కానిస్టేబుల్ వెంటనే స్పందించారు. వేగంగా పరుగెత్తుకెళ్లి, ఆ వ్యక్తి కాళ్లు పట్టుకుని వెనక్కి లాగేశారు. దీంతో అతడు ప్రాణాలతో బయటపడ్డాడు. అతనికి ఎలాంటి పెద్ద గాయాలు కాలేదని, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. అధికారులు అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి, పునరావాస కేంద్రానికి తరలించనున్నట్లు సమాచారం. ఈ రెస్క్యూకు సంబంధించిన వీడియో ఎక్స్‌లో షేర్ చేయగా, ఆ మహిళా అధికారిణి సాహసంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఆ మహిళా అధికారిణి అద్భుతంగా పనిచేశారు", "ఒక ప్రాణాన్ని కాపాడిన అధికారిణికి సెల్యూట్" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# నషా ముక్త్ భారత్‌తోనే వికసిత్ భారత్‌కు బాటలు

## యువత, విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్ శివప్రతాప్‌శుక్లా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** నషా ముక్త్ భారత్‌తోనే వికసిత్ భారత్‌కు బలమైన పునాది అని గవర్నర్ శివప్రతాప్‌శుక్లా పేర్కొన్నారు. దేశాన్ని నషా ముక్త్ భారత్‌గా తీర్చిదిద్దడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామాలు, రాష్ట్రాలు వ్యస నాల నుంచి విముక్తి పొందితేనే దేశం నిజమైన నషాముక్త్ భారత్‌గా ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ కార్య క్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించి మాట్లా డారు. ఈ కార్యక్రమాన్ని గవర్నర్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటో రియంలో యువత, విద్యార్థులతో కలిసి డిజిటల్ స్క్రీన్ పై వీక్షి ంచారు. 10 కోట్ల డ్రగ్‌ఫ్రీ ప్రతిజ్ఞ ఉద్యమం (10క్రోర్ డ్రగ్-ఫ్రీ ప్లెడ్జ్ క్యాంపెయిన్)ను రాష్ట్రంలో ప్రారంభించి యువత, విద్యార్థులతో మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యాంటి డ్రగ్ ప్రతిజ్ఞ (యాంటీ-డ్రగ్ ప్లెడ్జ్)ను గవర్నర్ చేయించారు. ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్‌శుక్లా యువత, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలలుగన్న వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కీలకమైన ప్రజా ఉద్యమమని గవర్నర్ పేర్కొన్నారు. దేశ బలం యువతేనని, ఆరోగ్య వంతమైన, క్రమశిక్షణ కలిగిన, చైతన్యవంతమైన యువతతోనే ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం సాధ్యమవు తుందన్నారు. దేశ జనాభాలో దాదాపు 65 శాతం యువతే ఉన్నారని, వారిని వ్యసనాల బారిన పడకుండా కాపాడటం అత్యంత ముఖ్యమని అన్నారు. మాదక ద్రవ్యాలు వ్యక్తి ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ సంతో షాన్ని, సామాజిక సామరస్యాన్ని, దేశ ప్రగతిని దెబ్బ తీస్తాయని పేర్కొన్నారు. యువత ఆధ్యాత్మిక విలువలు, యోగా, క్రీడలు, నైతిక జీవన విధానాన్ని అలవర చుకోవాలని సూచించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగ ధ్యానం ద్వారా శాంతి, సానుకూల ఆలోచన, నైతిక విలువలను సమాజంలో విస్తరించడంలో విశిష్ట సేవలు అందిస్తోందని గవర్నర్ కొనియాడారు. మహిళా సాధికారత, యువత అభివృద్ధి, విలువల ఆధారిత విద్య, పర్యావరణ పరిరక్షణ, వ్యసన నిర్మూలన, సామాజిక సేవలో సంస్థ చేస్తున్న కృషినీ గవర్నర్ అభినందించారు. మై భారత్ వేదిక ద్వారా యువతకు ఈ ఉద్యమ నాయకత్వాన్ని అప్పగించడం దూరదృష్టితో కూడిన నిర్ణయమని పేర్కొన్నారు. వచ్చే 100 వారాలపాటు వాక్ థాన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, వీధి నాటకాలు, ఈ ప్రతిజ్ఞల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్న ఈ ఉద్య మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, స్వామి వివేకానంద సందేశమైన లేచి నిలబడండి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు అనే స్ఫూర్తితో యువత ముందుకు సాగా లని, తాము వ్యసనాలకు దూరంగా ఉండటమే కాకుండా కుటుంబం, మిత్రులు, సమాజాన్ని కూడా వ్యసన రహితంగా తీర్చిదిద్దాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ 10 కోట్ల డ్రగ్ డీఅడిక్షన్ ప్లెడ్జ్ పోస్టర్‌ను ఆవి ష్కరించారు. వ్యసన నిర్మూలన సందేశాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లనున్న బ్రహ్మకుమారీస్ సభ్యులకు జెండాలను అందజేశారు. 10 కోట్ల డ్రగ్‌ఫ్రీ ప్రతిజ్ఞ ఉద్యమం నషా ముక్త్ భారత్ ప్రచారం కోసం బ్రహ్మ కుమారీలు ప్రత్యేకంగా సిద్ధం చేసిన మొబైల్ వాహనాన్ని ప్రారం భించారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిషోర్, బ్రహ్మకుమారీస్ హైదరా బాద్ డైరెక్టర్ రాజయోగిని బీకే కుల్దీప్ దీదీ, మైభారత్ తెలంగాణ డైరెక్టర్ అన్వేష్, భారత నౌకాదళానికి చెందిన కెప్టెన్ (ఐఎన్) శివ్ సింగ్, డీపీఎస్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ ఎం. కోమరయ్య, బ్రహ్మకుమారీస్ సంస్థ సీనియర్ ప్రతినిధులు, మైభారత్ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, రక్తదాతలు,



ఆదివారం గవర్నర్ శివప్రతాప్‌శుక్లా గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నషా ముక్త్ భారత్ ప్రచారం కోసం బ్రహ్మ కుమారీలు ప్రత్యేకంగా సిద్ధం చేసిన మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన దృశ్యం

# ఊరటనివ్వని వానలు!

## ఏ పంట వేయాలో దిక్కుతోచని రైతు

## వేసిన పంటలు చేతికొచ్చే వరకు అనుమానమే

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు ఆశించిన స్థాయిలో ఊరట లభించడం లేదు. భౌగోళిక మార్పులు, వాతావరణ హెచ్చుతగ్గుల కారణంగా ఈ సంవత్సరం వర్షపాతం అత్యంత స్వల్పంగా, అస్తవ్యస్తంగా నమోదవుతోంది. ఫలితంగా రాష్ట్రంలో టర్మినల్ డ్రాట్‌కు అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. నిర్ణీత సమయంలో వర్షాలు కురవకపోవడంతో రాష్ట్రంలోని అనేక వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో టర్మినల్ డ్రాట్ ముప్పు పొంచి ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, ప్రస్తుతం 12 జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు చేపట్టాల్సిన జూన్ 1 నుండి జూలై 25 వరకూ రాష్ట్రంలో 27 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులతో లోటు వర్షపాతం నెలకొంది. అయితే గత వారం రోజులుగా వర్షాలు కొన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం కురియడంతో వర్షపాతం లోటు ఉన్న జిల్లాలు 12కు, 242 మండలాలకు తగ్గాయి. మిగిలిన జిల్లాల్లోని 3 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం, మిగిలిన జిల్లాల్లో స్వల్ప లోటు ఉన్నా సాధారణ వర్షపాతం రికార్డయింది. తీంతో ఖరీఫ్ పంటలు గత వారం రోజులుగా ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 62 శాతం మేర 82,65,736 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో వరి 31 శాతం మేర 20,46,184 ఎకరాల్లో సాగు కాగా, పత్తి 98 శాతం చొప్పున 46,33,634 ఎకరాల్లో వేశారు. అయితే వాతావరణంలో చోటుచేసుకుంటున్న తీవ్రమైన మార్పులు, అస్తవ్యస్తమైన రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగా స్వరూపం వేగంగా మారుతోంది. సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం, ఎప్పుడైనా కురిసినా ఒకేసారి కుండపోతగా లేదా కొన్ని చోట్ల తీవ్ర వర్షాభావం నెలకొనడం వల్ల రైతులు సంప్రదాయ పంటల సాగులో భారీ నష్టాలను చవిచూస్తున్నారు.

ఈ ప్రతికూల పరిస్థితులను ఎలా అధిగమించాలనే దానిపై రాష్ట్ర రైతాంగం దృష్టిని సారిస్తోంది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో సమానంగా విస్తరించి పంటలకు అను కూలమైన వర్ష పాతాన్ని అందిస్తా యి. కానీ, ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో అకుండపోత వర్షాలు కురిసి వరదలు రాగా, మెజారిటీ ప్రాంతాల్లో చుక్క నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. వర్షపాతంలో నెల కొన్న ఈ తీవ్ర అసమానత వల్ల రైతులు ఏ సమ యంలో విత్తనాలు వేయాలో తెలియక తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. రైతులు పం టలు వేసినప్పటికీ పంట ఎదుగుదలకు లేదా గింజ గట్టే కీలక సమయంలో వర్షాలు ముఖం చాటేయ డానిన టర్మినల్ డ్రాట్ అంటారు. వర్షపాతం మందగించడం వల్ల రాష్ట్రంలోని ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, జొన్న, పప్పు ధాన్యాల సాగు తీవ్రంగా దెబ్బతిం టోంది. ప్రాజెక్టులలో, భూగర్భంలో నీటిమట్టాలు గణనీయంగా పడిపోవడం వల్ల వచ్చే రోజుల్లో బోర్ల ద్వారా నీరు అంతంత మాత్రంగా వచ్చే ముప్పు ఉంది. మరోపక్క రాష్ట్రంలో ఏరువాక సాగిపోవాల్సిన సమయంలో వర్షాలు పడకపోవడం, ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల విత్తనాలు మొలకెత్తక ముందే ఎండిపోతున్నాయి. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారు. మరోవైపు వాతావరణ శాఖ అంచనాలు కూడా తరచూ మారిపోతుండటంతో రాబోయే రోజుల్లో సాధారణ వర్షాలు కురుస్తాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్‌భూయాన్

## కొలీజియంలో కొరవడుతున్న పారదర్శకత

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేసే కొలీజియం వ్యవస్థలో మళ్లీ పారదర్శకత తగ్గుతోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాలకు సంబంధించిన సిఫార్సుల్లో సరైన కారణాలను వెల్లడించకపోవడం ప్రతిభావంతులైన న్యాయమూర్తులకు అన్యాయం చేయడమే కాకుండా, అనర్హులు, రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు వ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. న్యూఢిల్లీలో విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీకి చెందిన జల్ది కార్యక్రమం ఆధ్వర్యంలో రూపొందించిన జ్యుడీషియల్ ట్రాన్స్‌పరెన్సీ ఇండెక్స్ నివేదిక ఆవిష్కరణ సభలో జస్టిస్ భుయాన్ ప్రసంగించారు. ఇటీవల వెలువడిన చివరి మూడు కొలీజియం తీర్మానాల్లో న్యాయమూర్తుల పదోన్నతులకు ఎలాంటి కారణాలూ పేర్కొనలేదని ఆయన గుర్తుచేశారు. గతంలో కొన్నిసార్లు మొక్కుబడిగా ఉన్నప్పటికీ, కనీసం కొన్ని కారణాలనైనా చెప్పేవారు. కానీ ఇప్పుడు ఆ పద్ధతి కూడా లేకపోవడం పారదర్శకతా సూత్రానికి తిరోగమనమేనా అని ఆయన ప్రశ్నించారు.



కారణాలు వెల్లడించకపోవడం వల్ల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన న్యాయమూర్తుల సేవలను గుర్తించడంలో విఫలమవుతున్నామని జస్టిస్ భుయాన్ అన్నారు. ఇదే సమయంలో, వ్యవస్థలోకి కొందరు అనర్హులు ప్రవేశించడానికి ఆస్కారం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ హైకోర్టు మాజీ న్యాయమూర్తి విశ్వహిందూ పరిషత్ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఉదాహరణగా చూపారు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, అలాంటి వ్యక్తులు వ్యవస్థలోకి రాకుండా ఉండాలంటే నియామకాలపై బహిరంగ చర్చ జరగాలని, కారణాలు వెల్లడించాలని స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ సౌరభ్ కిర్పాల్ నియామకంపై గతంలో కొలీజియం ఇచ్చిన వివరణాత్మక తీర్మానాన్ని ఆయన ప్రశంసించారు. అయితే, ఆ నియామకం ఇంకా కార్యరూపం దాల్చలేదన్న విషయాన్ని గుర్తుచేస్తూ, అది వేరే చర్చ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అడ్వకేట్లు సౌరభ్ కిర్పాల్, ఆదిత్య సంధి కూడా పారదర్శకతకు మద్దతు తెలిపారు. నిష్పక్షపాత కారణాలను వెల్లడించడం ద్వారా ఏకపక్ష నిర్ణయాలను నిరోధించవచ్చని కిర్పాల్ అన్నారు. కొలీజియం సిఫార్సులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచే ప్రభుత్వం కూడా పారదర్శకంగా ఉండాలని సంధి అభిప్రాయపడ్డారు.

న్యాయవ్యవస్థ స్వాతంత్రం, జవాబుదారీతనం మధ్య సమతుల్యతపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చ నేపథ్యంలో జస్టిస్ భుయాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

తమకు న్యాయమూర్తులుగా ఎవరు వస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు ఉందని జస్టిస్ భుయాన్ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పారదర్శకత అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ బోనాల విందు

### పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు2:** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికార నివాసంలో ఆదివారం సంప్రదాయ బద్ధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేసిన బోనాల విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో మంత్రి పొన్నం ప్రభాకర్ అతిథులను ఆప్యాయంగా ఆహ్వానించి, తెలంగాణ సంప్రదాయ వంటకాలతో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతిథులతో స్నేహపూర్వకంగా ముచ్చ టిస్తూ వారికి స్వయంగా ఆతిథ్యం అందించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి మల్లమ్మ, సతీ మణి మంజుల, కుమారులు పృథ్వీ, ప్రణవ్, వారి సోదరులు వారి కుటుంబ సభ్యులు, బంధువులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ సందర్భంగా యశోద ఆసుపత్రులకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ దశరథ రామారెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల ఉత్స వాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఆతిథ్యానికి ప్రతీకగా నిలవడంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఆత్మీయ సమావేశంగా నిలిచింది.

# పోలీసు శాఖలో తరుగుతున్న విశ్వసనీయత!

## అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులుగా మారుతున్న అధికారులు

## కొరవడిన ఉన్నతాధికారుల అజమాయిషీ

## కానరాని థర్డ్ పార్టీ తనిఖీలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో శాంతి భద్రతల విభాగంలో ఎస్ఐలు, సిఐలుగా వుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన అధికారులు అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులుగా బోనులో నిలబడాల్సి రావడం సమాజంలో పోలీసు విభాగం వి శ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఇటీవల వారం రోజుల వ్యవధిలో ఒక ఇన్‌స్పెక్టర్, మరో ఎస్ఐపై అత్యాచార ఆరోపణల కింద కేసులు నమోదు కాగా ఇందులో ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ కాగా ఎస్ఐ అరెస్టయి జైలు పాలయ్యాడు. ఈ రెండు ఘటనలు పోలీసు శాఖలో ఉన్నతాధికారుల అజమాయిషీ లేమిని ఎత్తిచూపగా పోలీసుల పనితీరును అంతర్గతంగా గుర్తించేందుకు ఏర్పాటైన థర్డ్ పార్టీ తనిఖీలు కూడా తూచ్.. అన్నట్లుగా వుంది. తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అనేక అంశాలలో నంబర్ వన్ వుండడం తెలిసిందే. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నివా రణ, నేర గాళ్ల పట్టివేత, సైబర్ నేరాలను అదుపు చేయడంలో మంచి ఫలి తాలు సాధించడం వంటి అంశాలు టి. పోలీ సును అగ్రభాగంలో నిలిపాయి. అ యితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు క్షేత్రస్థాయిలో కీలకంగా ముఖ్యంగా శాంతి భద్రతల విభాగంలో ఎస్ఐలు, సిఐలుగా వున్న అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ, అజమాయిషీ పూర్తిగా కొరవడిందని ఇటీవల వెలుగుచూసిన కొన్ని ఘటనలు తేటతెల్లం చేస్తు న్నాయి. ప్రభుత్వం కొలువుతీరిన హైదరాబాద్‌లోనే పోలీసు పలువురు అధికారులు నేరాలకు పాల్పడి జైలు పాలవడం, లేదా సస్పెండ్ అవడం, విఆర్‌లో వెళ్లడం తరచూ జరుగుతున్నాయి. ఇందులో సస్పెండ్ లేదా విఆర్‌లో వెళ్లడం ఎలావున్నా ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిపై లైంగిక దాడి ఆరోపణలు రావడం నగరంలో తరచూ వెలుగు చూస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి తన సహాయం కోరి వచ్చిన మహిళ పై లైంగిక దాడికి పాల్పడడంతో పాటు ఆమె నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి, చంపుతానని బెదిరించిన కేసులో సస్పెండ్ అయ్యా డు. దీని తరువాత వరంగల్‌లో శ్రీకాంత్ అనే ఎస్ఐ సోషల్ మీడియాలో పరిచయం అయిన మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో అరెస్టయి జైలు పాలయ్యాడు. గతంలోనూ ఇటువంటి ఘటనలు జరిగిన ఉదంతాలున్నాయి. లాలాగూడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఓ అధికారి మహిళా కానిస్టేబుల్‌తో రాత్రి డ్యూటీ సమయంలో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన నాలుగేళ్ల క్రితం వెలుగు చూడగా సదరు అధికారి ని డిస్మిస్ చేశారు. అంతకు ముందు మారెడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన మరో అధికారి తనకు పరిచయం వున్న మహిళపై లైంగిక దాడికి పా ల్పడేందుకు ఆమెను కిడ్నాప్ చేయడం, సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించిన ఘటనలో అరెస్టయ్యాడు. ఇతన్ని కూడా డిస్మిస్ చేశారు. దీని తరువాత వరంగల్‌లో ఓ మహిళా ఎస్ఐపై మరో పురుష ఎస్ఐ రాత్రి వేళలో గస్తీ కోసం జీపులో తీసుకువెళ్లి అత్యాచారం చేసేందుకు యత్నించడం సంచలనం రేపింది. ఈ ఘటనలో సదరు పురుష ఎస్ఐపై వేటు వేశారు. దీని తరువాత మల్కాజిగిరి సిసిఎస్‌లో ఎస్ఐ ధరావత్ విజయ్ కు మార్ మిర్యాలగూడలో ఓ యువతిని వివాహం పేరిట పదేళ్లుగా సహజీవనం చేసి, మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ యువతిని మోసం చేసిన ఎస్ఐ విజయ్ కుమార్ తనకు రెండవ భార్యగా వుండాలని కోరడంతో పాటు ఆమె మరొకరితో వివాహం చేసుకోకుండా అడ్డుపడసాగాడు. దీంతో సదరు ఎస్ఐపై బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేయగా అతనిపై వేటు వేశారు. మరో ఘటనలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రె బ్బన పోలీసు స్టేషన్‌లో పనిచేసిన ఓ ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగానికి సిద్ధమవుతున్న ఓ నిరుపేద యువతిపై కన్నేసి ఆమెపట్ల అసభ్యంగా ప్రవ ర్తించగా అతన్ని సస్పెండ్ చేశారు. ఇక తాజాగా ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే.

### కొరవడిన ఉన్నతాధికారుల అజమాయిషీ..

### కానరాని థర్డ్ పార్టీ తనిఖీలు

ఇదిలా వుండగా పోలీసు శాఖలో క్షేత్రస్థాయిలో కీలకంగా వుండే ఎస్ఐలు, సిఐలు ఏకంగా అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులుగా మారుతున్న తీరు ఉన్నతాధికారుల అజమాయిషీలేమిని ఎత్తి చూపుతోంది. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ముఖ్యంగా ఎస్ఐలు, సిఐలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ, అజమాయిషీ నిరంతరం వుండాల్సి వుంది. కానీ అనేక కారణాల వల్ల ఇది సరిగ్గా వుండడం లేదు. దీనివల్ల కొందరు దారితప్పి అపర కీచకులుగా మారుతున్నారు. ఇక ఇదే సమయంలో పోలీసుల పనితీరును నిరంతరం పరిశీలించేందుకు ఏర్పాటైన థర్డ్ పార్టీ తనిఖీల వ్యవహారం కూడా సవ్యంగా సాగడం లేదని వరుస ఉదంతాలు చెబుతున్నాయి.

# ఒక్కనెలలోనే రూ.57 లక్షల కోట్లకుపైగా మస్క్ సంపద ఆవిరి!

**న్యూయార్కు, ఆగస్టు 2:** గ్లోబల్ బిలియనీర్ టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సంపద కేవలం నెల రోజుల వ్యవధిలోనే భారీగా పడిపోయింది. ఆయన నికర విలువలో సుమారు 600 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.57 లక్షల కోట్లకు పైగా కోత పడింది. స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల షేర్లు మార్కెట్లో తీవ్ర ఒత్తిడికి గురవడమే ఈ నష్టానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. అయినప్పటికీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అటానమస్ డ్రైవింగ్, రోబోటిక్స్ వంటి భవిష్యత్ టెక్నాలజీలపై తన పెట్టుబడుల ప్రణాళికలో జూన్ 16న మస్క్ నికర విలువ సుమారు 1.33 ట్రిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరుకుంది. ఆ సమయంలో స్పేస్‌ఎక్స్ షేర్ల దూకుడుతో ఆయన ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించారు.

నెల రోజులు గడిచేసరికి ఆయన సంపద 684 బిలియన్ డాలర్లకు పడిపోయింది. కేవలం మస్క్ సంపదలో వచ్చిన ఈ తగ్గుదల, ప్రపంచంలోని ఇతర బిలియనీర్ల మొత్తం సంపద కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ నష్టానికి స్పేస్‌ఎక్స్ షేర్ల పతనమే కీలక కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా 75 బిలియన్ డాలర్లను సమీకరించిన స్పేస్‌ఎక్స్, 135 డాలర్ల ఐపీఓ ధరకు బదులుగా 150 డాలర్ల వద్ద లిస్ట్ అయింది. ఆరంభంలో ఇన్వెస్టర్ల ఉత్సాహంతో మూడు ట్రేడింగ్ సెషన్లలోనే షేరు విలువ 50 శాతానికి పైగా పెరిగి, గతనెల 16న 202 డాలర్ల రికార్డు స్థాయికి చేరింది. కానీ ఈ జోరు ఎక్కువ కాలం నిలవలేదు. అప్పటి నుంచి షేరు విలువ సుమారు 46 శాతం పతనమై 108.37 డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. దీంతో మస్క్ సంపదలో వందల బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. టెస్లా షేర్ల బలహీనత కూడా మస్క్ సంపదపై మరింత ఒత్తిడి పెంచింది.

గతనెల 22న రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 17 శాతం మేర పడిపోయాయి. రెండేళ్లలో తొలిసారిగా టెస్లా లాభాల అంచనాలను అందుకోలేకపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్‌పై ఖర్చులను పెంచడం వల్ల కంపెనీ నగదు నిల్వలు కూడా ప్రతికూలంగా మారాయి. వాహన డెలివరీలు పెరిగినప్పటికీ, ఏఐ పెట్టుబడుల వల్ల నిర్వహణ ఖర్చులు పెరగడం, కార్ల సగటు అమ్మకం ధరలు తగ్గడం వంటివి లాభాలపై ప్రభావం చూపాయని కంపెనీ వివరించింది.

అయితే, స్వల్పకాలికంగా ఆర్థిక ఒత్తిళ్లు ఎదురైనా, మస్క్ మాత్రం తన దూకుడు పెట్టుబడుల వ్యూహాన్ని మార్చుకోవడం లేదు. ఏఐ ఆధారిత సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీ, రోబోట్యాక్సీలు, హ్యూమనాయిడ్ రోబోల సామ ర్థ్యాన్ని పెంచేందుకు ఈ ఏడాది 25 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయాలని టెస్లా యోచిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇది గతేడాది పెట్టిన పెట్టు బడులతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు అధికం.



## పిఒకెలో ఉద్రిక్త పరిస్థితులు

### 12 శరణార్థి స్థానాలకు పోలింగ్

**ముజఫరాబాద్,ఆగస్టు 2:** పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్ (పీఓకే)లో భద్రతా పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని వారాలుగా ఆందోళనలు కొనసాగుతుండగా, నిరసనకారులను చెదరగొట్టేందుకు పాకిస్థాన్ భద్రతా బలగాలు షెల్లింగ్, ప్రత్యక్ష కాల్పులకు పాల్పడ్డాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. తీవ్ర రాజకీయ ఉద్రిక్తతలు, హింసాత్మక ఘటనలకు కేంద్రంగా మారిన 12 శరణార్థి అసెంబ్లీ స్థానాలకు ఆదివారం రెండో దశ ఎన్నికల పోలింగ్ నిర్వహించింది. మొత్తం 21 నియోజకవర్గాల్లో సుమారు 12 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగిలిన తొమ్మిది నియోజకవర్గాలు ముజఫరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియకు ముందు అనేక వారాలుగా కొనసాగిన ఆందోళనలు, హింసాత్మక ఘటనల నేపథ్యంలో పోలింగ్ జరిగింది. స్థానిక ప్రజల గొంతును అణచివేస్తూ, ఎన్నికల ప్రక్రియతో పాటు శరణార్థి నియోజకవర్గాల ప్రాతినిధ్యంపై వస్తున్న డిమాండ్లను అణిచివేసేందుకు పాకిస్థాన్ బలగాలు తీవ్ర బలప్రయోగానికి దిగాయని జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆరోపించింది.

3-8pg10:3-8pg10.qxd 8/2/2026 10:36 PM Page 1



# టీమిండియాకు బిగ్ ఛాలెంజ్



## డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు శ్రీలంక మ్యాచ్ కీలకం

**న్యూఢిల్లీ:** సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ క్రికెట్ ఆడేందుకు సిద్ధమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు వెళ్లేందుకు ఈ శ్రీలంక మ్యాచ్ కీలకం కానున్న నేపథ్యంలో భారత్‌కు ఇది బిగ్ ఛాలెంజ్‌గా నిలిచింది. ఆగస్ట్ 15 నుంచి ఈ రెండు టెస్ట్‌లసిరీస్ ప్రారంభం కానుంది. తొలి టెస్ట్ గాలె వేదికగా ఆగస్ట్ 19 వరకు జరగనుండగా, రెండో టెస్ట్ కొలంబో వేదికగా ఆగస్ట్ 23 నుంచి 27 వరకు జరగనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా గెలవడం చాలా కీలకం. ఎందుకంటే డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో భారత్ ప్రస్తుతం ఐదో స్థానంలోఉంది. డబ్ల్యూటిపి 2025-27 ఎడిషన్‌లో ఇప్పటి వరకు భారత్ 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, 4 ఓడి, ఒకటి డ్రా చేసుకొని 48.15 విన్నింగ్ పర్సంటేజీతో ఐదో స్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, 87.50 విన్నింగ్ పర్సంటేజీతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, 4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, 75 విన్నింగ్ పర్సంటేజీతో సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 72.22 విన్నింగ్ పర్సెంటేజీతో మూడో స్థానంలోను, 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 58.33 విజయాల శాతంతో బంగ్లాదేశ్ నాలుగో స్థానంలో నిలిచింది. డబ్ల్యూటిసి సైకిల్ ముగిసే సరికి టాప్2లో నిలిచిన జట్లు ఫైనల్ ఆడుతాయి.

భారత్ ఫైనల్ చేరాలంటే టాప్2లో నిలవాలి. ఈ పరిస్థితుల్లో 9 మ్యాచ్‌ల్లో భారత్ 7 గెలవాల్సి ఉంటుంది. శ్రీలంకతో 2, న్యూజిలాండ్ 2 ఆవే సిరీస్‌లు ఆడనున్న భారత్, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ 9 మ్యాచ్‌ల్లో భారత్ కనీసం 7 మ్యాచ్ గెలిస్తే డబ్ల్యూటిసి టాప్ 2 ప్లేస్ దక్కుతుంది. భారత్ ఆడే తదుపరి సిరీస్‌ల్లో శ్రీలంకనే సులువైన ప్రత్యర్థి. కాబట్టి ఈ రెండు టెస్ట్‌ల సిరీస్ గెలిస్తే భారత్ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఆ తర్వాత ఏడు మ్యాచ్‌ల్లో ఐదు గెలిస్తే సరిపోతుంది. అయితే టెస్ట్‌ల్లో భారత్ ఘోర పరాజయాలను చవిచూస్తోంది. ఎన్నడూ లేని విధంగా సొంతగడ్డపై సిరీస్‌ల్లో క్లీన్ స్వీప్ అయ్యింది. డబ్ల్యూటిసి భాగంగా గతేడాది నవంబర్‌లో సొంగడ్డపై జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ వైఫల్యాలకు భారత్ చెక్ పెడుతుందా? లేక కొనసాగిస్తుందా? అనేది చూడాలి.



## తైపే ఓపెన్.. ఛాంపియన్‌గా తన్వి శర్మ

**న్యూఢిల్లీ:** పదిహేడేళ్ల భారత షట్లర్ తన్వి శర్మ తన తొలి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300 టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. తద్వారా తైపే ఓపెన్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న అత్యంత పిన్న వయస్కురాలైన క్రీడాకారిణిగా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్‌లో వియత్నాంకు చెందిన ఆరో సీడ్ గుయెన్ థుయ్ లిన్‌ను 21-16, 21-16 తేడాతో ఓడించిన తన్వి, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను గెలుచుకున్న సైనా నెహ్వాల్ (2008) తర్వాత రెండవ భారత మహిళల సింగిల్స్ క్రీడాకారిణిగా నిలిచింది.

తన్వి ఫైనల్‌ను దూకుడుగా ప్రారంభించి, తొలి గేమ్‌లో 102 ఆధిక్యాన్ని సంపాదించింది. గుయెన్ పోరాడి ఆధిక్యాన్ని 108కి తగ్గించినప్పటికీ, ఈ భారత యువ క్రీడాకారిణి తన పట్టును నిలుపుకొని గేమ్‌ను 21-16 తేడాతో కైవసం చేసుకుంది. రెండవ గేమ్‌లో గుయెన్ ఆరంభంలోనే 3-0 ఆధిక్యం సాధించినప్పటికీ, తన్వి త్వరగా పుంజుకుంది. దాడి చేసే విధానం, పదునైన క్రాస్‌కోర్ట్ షాట్లు మరియు కచ్చితమైన ప్లేస్‌మెంట్‌లను ఉపయోగించి, ఆమె బలమైన ఆధిక్యాన్ని సంపాదించి, కేవలం 36 నిమిషాల్లోనే ఒక నిర్ణయాత్మక క్రాస్‌కోర్ట్ డ్రాప్ షాట్‌తో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో తైపే ఓపెన్ టైటిల్ కోసం భారతదేశం 17 ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరీక్షణ ముగిసింది.

## టి 20 సిరీస్ శ్రీలంక కైవసం

### చిత్తుగా ఓడిన పాకిస్థాన్



**న్యూఢిల్లీ:** శ్రీలంక పర్యటనలో పాకిస్థాన్ మహిళల క్రికెట్ జట్టుకు వరుస పరాభవాలు ఎదురవుతున్నాయి. తొలుత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 1-2 తేడాతో కోల్పోయిన పాక్‌జట్టు, తాజాగా మూడు మ్యాచ్‌ల టి20ని మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో 0-2 తేడాతో ఓటమి పాలై సిరీస్‌ను కోల్పోయింది. దంబుల్లా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు పాక్‌పై 6 వికెట్ల తేడాతో శ్రీలంక ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 175 పరుగులు చేసింది. శ్రీలంక మరో 14 బంతులు (17.4 ఓవర్లు) మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (40), సంజనా కవిండి (46) మెరుపు ఇన్నింగ్స్ ఆడి లంక విజయంలో కీలకపాత్ర పోషించారు. విష్మి గుణరత్నే (31), హర్షిత సమరవిక్రమ (37 నాటౌట) కూడా ఉపయోగకరమైన ఇన్నింగ్స్ ఆడారు. ఆఖర్లో కవిష దిల్హరి (14 నాటౌట్) కూడా బ్యాట్ ఝుళిపించింది. పాక్ బౌలర్లలో హానీ 2, వహీదా, అయేషా జాఫర్ తలో వికెట్ తీశారు. అంతకు ముందు పాక్ తరపున ఓపెనర్లు మునీబా అలీ (45), షవాల్ జుల్ఫికర్ (48) రాణించారు. ఆఖర్లో ఫాతిమా (30 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. మిగిలిన ప్లేయర్లలో ఎమాన్ నసీర్ 21, అయేషా జాఫర్ 8, సైరా జబీన్ 16, హానీ 2 (నాటౌట్) పరుగులు చేశారు. లంక బౌలర్లలో ప్రబోధ 2, సుగంధక కుమారి, చమారీ ఆటపట్టు, కవిష దిల్హరి తలో వికెట్ తీశారు. ఇక ఈ సిరీస్ చివరి నామమాత్రపు మూడో టి20 ఈ నెల 4న జరగనుంది.





## డబ్ల్యూఎసిటి బ్రాంజ్ మీట్‌లో

# జ్యోతి విజయం

### అవినేష్ రికార్డ్

**న్యూఢిల్లీ:** గాయం నుండి కోలుకుని ప్రోత్సాహకరంగా పునరాగమనం చేసిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజి డబ్ల్యూఎసిటి బ్రాంజ్ ఇఎ-ఐఎఫ్ఎఎం అవుట్‌డోర్ మీట్‌లో మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో 12.85 సెకన్ల సమయం నమోదు చేసి విజయం సాధించింది. ఎసిఎల్ గాయం నుండి కోలుకున్న తర్వాత బెల్జియంలోని ఓర్డెగెమ్‌లో జరిగిన తన మొదటి విదేశీ పోటీలో పాల్గొంటూ జాతీయ రికార్డు హోల్డర్ మూడేళ్లలో తన అత్యంత వేగవంతమైన సమయాన్ని నమోదు చేసి, తన 12.78 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయానికి మరో అడుగు దగ్గరైంది. యేడాదికి పైగా ఆటకు దూరంగా ఉన్న తర్వాత, జూన్‌లో జరిగిన జాతీయ అంతర్‌రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 12.99 సెకన్లలో స్వర్ణం గెలుచుకుని విజయవంతంగా పునరాగమనం చేసిన ఆమె ప్రదర్శన తర్వాత ఈ ప్రదర్శన వచ్చింది. అలాగే పురుషుల 100 మీటర్ల పరుగులో 23 యేళ్ల అనిమేష్ నాలుగో స్థానంలో నిలిచాడు. పురుషుల 100 మీటర్ల పరుగులో, 200 మీటర్ల జాతీయ రికార్డు హోల్డర్ అయిన అనిమేష్ కుజుర్ 10.30 సెకన్ల సమయంతో నాలుగో స్థానంలోనిలిచాడు. భారతస్ప్రింటర్ కుజుర్ యూరోపియన్ టోర్నమెంట్‌లో ఫలవంతమైన ప్రదర్శన తర్వాత ఈ ఫలితం వచ్చింది. ఈనెల ప్రారంభంలో, జర్మనీలోని వెట్జ్లార్‌లో కుజుర్ 10.14 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని నమోదుచేశాడు. ఇది విదేశీగడ్డపై ఒక భారతీయుడు పరుగెత్తిన అత్యంతవేగవంతమైన 100 మీటర్ల పరుగుగా రికార్డు సృష్టించాడు.

## మహిళల ఆసియా కప్..

# భారత్ జట్టు ఖరారు

### చోటు దక్కని శ్రేయాంక



**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2026 కోసం భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) టీమిండియాను ఖరారు చేసింది. ఈ జట్టులో 15 మంది సభ్యులు ఉన్నారు. కెప్టెన్సీ పై ఇటీవల చర్చ జరిగినప్పటికీ హర్మన్‌ప్రీత్ కౌర్‌నే కెప్టెన్‌గా కొనసాగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక స్మృతి మంధానను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. జట్టులో స్మృతితో పాటు, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ వంటి కీలక ప్లేయర్లకు చోటు దక్కింది. అయితే టి20 ప్రపంచ కప్ జట్టులో ఉన్న శ్రేయాంక పాటిల్‌కు ఆసియా కప్ టీమిండియాలో చోటు దక్కలేదు. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో ఆమె కుడి చీలమండకు గాయం అయింది. శ్రేయాంక స్థానంలో టి20 ప్రపంచ కప్ జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్ ఆసియా కప్ జట్టులోనూ కొనసాగింది. ఇదే జట్టులో జరిగిన ప్రధాన మార్పు. భారత మహిళల ఆసియా కప్-2026 జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, భారతి పుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి కమిలిని, అరుంధతిరెడ్డి, ప్రేమా రావత్, రాధా యాదవ్; శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, క్రాంతి ఉన్నారు. కాగా ఈ ఆసియా కప్ సెప్టెంబరు 17న ప్రారంభమై 22వ తేదీ వరకూ జరుగనుంది.

## గడువులోపు ఐటిఆర్ చేయకుంటే

# భారీ జరిమానా




**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** అసెస్మెంట్ ఇయర్ 2026-27కు సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే ప్రక్రియలో ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం గడువు తేదీలను ఖరారు చేసింది. జులై 31తో వేతన జీవుల సాధారణ గడువు ముగిసినప్పటికీ ఇతర వర్గాల పన్ను చెల్లింపుదారుల వ్యాపారం, ఆడిట్ స్వభావం ఆధారంగా వేరు వేరు గడువు తేదీలు అందుబాటులో ఉన్నాయి. ఫైనాన్స్ యాక్ట్ ప్రకారం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 139 కింద ఈ సవరించిన క్యాలెండర్ అమలులోకి వచ్చింది. కేవలం జీతం, పెన్షన్, వడ్డీ ఆదాయం లేదా క్యాపిటల్ గెయిన్స్ ఉండి ఎలాంటి ఆడిట్ అవసరం లేని నిరుద్యోగులు ఐటీఆర్1 ఐటీఆర్2 ఫైల్ చేసేందుకు జులై 31 వరకు మాత్రమే గడువు ఉంటుంది. ఈ ఏడాదికి సంబంధించి ఈ గడువు ముగిసింది. ఒక వేళ మిస్ అయితే ఆలస్య రుసుముతో బిలేటెడ్ రిటర్న్ వేయవచ్చు. ఫ్రీలాన్సర్లు, నిపుణులు, చిన్నతరహా వ్యాపారులు సెక్షన్ 44ఎడి, 44ఎడిఎ, 44ఏఈ కింద ప్రిజంప్టివ్ టాక్సేషన్ ఎంచుకున్నవారు ఐటీఆర్ 3 లేదా ఐటీఆర్ 4ఫైల్ చేసేవారు ట్యాక్స్ ఆడిట్ పరిధిలోకి రాకపోతే వారికి అదనపు గడువు లభిస్తుంది. ఆదాయ పన్ను చట్టం కింద కచ్చితంగా తమ ఖాతాలను ఆడిట్ చేయించాల్సిన వ్యాపార సంస్థలు, కంపెనీలు, వ్యక్తులకు అక్టోబర్ 31వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఆడిట్ నివేదికను సెప్టెంబర్ 30 నాటికే దాఖలు చేయాల్సి ఉంటుంది.

అంతర్జాతీయ లావాదేవీలు లేదా నిర్దేశిత స్వదేశీ లావాదేవీలు కలిగి ఉండి సెక్షన్ 92ఈ ప్రకారం నివేదిక ఇచ్చే సంస్థలు, వ్యక్తులు నవంబర్ 30వ తేదీ వరకు ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. మీ కేటగిరీకి వర్తించే ఆఖరు తేదీ దాటితే డిసెంబర్ 31, 2026 వరకు సెక్షన్ 234 ఎఫ్‌కింద జరిమానా రూ.1000నుంచి రూ.5000 వరకు చెల్లించి రిటర్నులు ఫైల్ చేయవచ్చు. దాఖలు చేసిన ఐటీఆర్‌లో తప్పులు సరిదిద్దుకోవడానికి అయితే మార్చి31, 2027 వరకు సమయం ఉంటుంది. ఇక అదనపు పన్ను చెల్లించి రిటర్న్ ఐటీఆర్ యూ దాఖలు చేసే గడువును 48 నెలల వరకు పొడిగించారు.

## సిప్ ఫండ్స్‌తో పదేళ్లకే కరోడ్‌పతిలు

### ఫండ్ సంస్థల అంచనాలు

**ముంబయి,ఆగస్టు 2:** పెట్టుబడుల పరంగా క్రమం తప్పకుండా చిన్న మొత్తం ఇన్వెస్ట్ చేసినా సరైన ఫండ్లను ఎంచుకుంటే 10 యేళ్ల వ్యవధిలో కోటీశ్వరులు కావడం అసాధ్యమేమీ కాదని ఈ ఫండ్ల తీరును నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఫండ్స్ రంగ నిపుణుల అంచనాలప్రకారం పదేళ్ల కాలంలో 20 శాతం కంటే ఎక్కువ రాబడి ఇచ్చిన ఫండ్లలో ప్రధానంగా స్మాల్ క్యాప్ , కొన్ని మిడ్ క్యాప్ ఈక్విటీ ఫండ్లు అగ్రస్థానంలో నిలిచాయి. నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ అత్యధికంగా దాదాపు 22.21 శాతం పైగా వార్షిక ఎస్ఐపీ రాబడిని ఇచ్చి అగ్రస్థానంలో నిలిచింది. రూ.10 వేలు నెల నెలా పొదుపు చేసినట్లయితే రూ.38.80 లక్షలు అందించింది. ఇన్వెస్కో ఇండియా మిడ్ క్యాప్ ఫండ్ 21.97 శాతం వార్షిక రాబడితో రెండో స్థానంలో ఉంది. 10 సంవత్సరాల వార్షిక పద్ధతిలో సిప్ ద్వారా హైరిటర్న్స్ రూ.10 వేల పొదుపుతో రూ.38.30 లక్షలు అందించింది. ఎడెల్వీస్ మిడ్ క్యాప్ ఫండ్ గత 10 సంవత్సరాల కాలంలో సగటున వార్షిక రాబడి 21.52 శాతం మేర అందించింది. రూ.10 వేల పొదుపుతో రూ.37.40 లక్షలు అందించింది. ఎస్‌బిఐ ఫండ్స్ నుంచి మరో కొత్త స్కీమ్ రూ.5000 ఉంటే చాలు.. ఆగస్టు 5వ తేదీ వరకే ఛాన్స్ ఇచ్చింది. 4. నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ పదేళ్లలో 20.95 శాతం సిప్ రాబడి అందించింది. రూ.10 వేల సిప్ పెట్టుబడిని 10 యేళ్లలోనే రూ.36.20 లక్షలు అందించింది. యాక్సిస్ స్మాల్ క్యాప్ ఫండ్ గత పది సంవత్సరాల కాలంలో సగటున 20.66 శాతం చొప్పున రాబడి అందించింది. రూ.10 వేల పొదుపుతో రూ.35.70 లక్షలు అందించింది. యూనియన్ స్మాల్ క్యాప్ ఫండ్ గత పదేళ్లలో సగటున వార్షిక రాబడి 20.28 శాతం అందించింది. రూ.10 వేల పొదుపుతో రూ.35 లక్షల వరకు అందించింది. హెచ్‌డీఎఫ్‌సీ మిడ్ క్యాప గత పది సంతవ్సరాల కాలంలో వార్షిక రాబడి 20.21 శాతం చొప్పున రాబడి అందించింది. రూ.10 వేల సిప్ పొదుపుతో రూ.34 లక్షలకు పైగా అందించింది.

## వాణిజ్యం

# ఒక్కనెలలో రూ.20,200 కోట్ల విదేశీ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** వరుసగా నాలుగు నెలల పాటు భారత ఈక్విటీ మార్కెట్లలో భారీగా పెట్టుబడులను విత్‌డ్రాచేసిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు జూలై నెలలో మళ్లీ కొనుగోళ్ల బాట పట్టారు. ఆకర్షణీయమైన షేర్ల విలువలు, కార్పొరేట్ కంపెనీల లాభాల మెరుగుదల, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అనుకూల మార్పులు కలిసి రావడంతో జూలైలో భారత ఈక్విటీల్లో రూ.20,200 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ గణాంకాల ప్రకారం, ముందు వరుసగా నాలుగు నెలలు విదేశీ పెట్టుబడిదారులు భారీ స్థాయిలో నిధులను వెనక్కి తీసుకున్నారు. జూన్‌లో రూ.49,340 కోట్లు, మేలో రూ.32,963 కోట్లు, ఏప్రిల్‌లో రూ.60,847 కోట్లు, మార్చిలో ఏకంగా రూ.1.17 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నారు. ఈ విక్రయాల పరంపరకు ముందు ఫిబ్రవరిలో మాత్రం వారు భారత ఈక్విటీ మార్కెట్లలో రూ.22,615 కోట్ల పెట్టుబడులు పెట్టారు. తిరిగి జూలైలో తిరిగి పెట్టుబడులు వచ్చినప్పటికీ, 2026 యేడాది ప్రారంభంనుంచి ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీల నుంచి నికరంగా రూ.2.54 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్నారు. ఇది 2025 మొత్తం సంవత్సరంలో నమోదైన రూ.1.66 లక్షల కోట్ల ఉపసంహరణ కంటే చాలా ఎక్కువ.మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, దేశీయ మార్కెట్లు స్థిరంగా ఉండటం, లార్జ్‌క్యాప్ షేర్లు సముచిత విలువలవద్ద లభించడం, కంపెనీల ఆర్థిక ఫలితాలు మెరుగుపడే అవకాశాలు కనిపించడం, అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా మారడం వంటి అంశాలు విదేశీ పెట్టుబడిదారులను మళ్లీ భారత మార్కెట్ వైపు ఆకర్షించాయి. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ మాట్లాడుతూ, దక్షిణ కొరియా, తైవాన్ వంటి మార్కెట్లలో అధిక అస్థిరత నెలకొనడం, సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడుల కేంద్రీకరణవల్ల ఏర్పడుతున్న రిస్క్‌కారణంగా ఎఫ్‌పిఐలు భారత్‌లాంటి సుస్థిర మార్కెట్లను ఎంచుకుంటున్నారన్నారు. రూపాయి మారకం విలువ స్థిరంగా ఉండటం, లార్జ్‌క్యాప్ షేర్ల విలువలు ఆకర్షణీయంగా ఉండటం కూడా విదేశీ పెట్టుబడులకు అనుకూలంగా మారిందన్నారు. ఇక విదేశీ ఇన్వెస్టర్ల ఆసక్తి కేవలం ఈక్విటీలకే పరిమితం కాలేదు. డెట్ మార్కెట్‌లో కూడా జూలై నెలలో గణనీయమైన పెట్టుబడులు నమోదయ్యాయి. జనరల్‌రూటులో రూ.29,212 కోట్లు, పూర్తిగా అందుబాటులో ఉన్న మార్గం ద్వారా మరో రూ.3,033 కోట్లు పెట్టుబడులు పెట్టారు. బజాజ్ బ్రోకింగ్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ (రిసెర్చ్) పవిత్రో ముఖర్జీ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ముడి చమురు ధరల కదలికలు, అమెరికా-ఇరాన్ భౌగోళిక ఉద్రిక్తతలు విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దేశీయంగా తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాల సీజన్, అలాగే ఆగస్టు 5న జరిగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్షపై పెట్టుబడిదారుల దృష్టి కేంద్రీకృతమై ఉంటుందని పేర్కొన్నారు.





## ఎఫ్‌డిలపై బ్యాంకులకు ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు

### అక్టోబరు 1వ తేదీనుంచే అమలులోకి

**ముంబయి,ఆగస్టు 2:** బ్యాంకుల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్లపై లభించే వడ్డీ రేట్ల ప్రకటన, నిర్ణయంలో మరింత పారదర్శకతను పెంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను సవరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్లపై వడ్డీ రేట్లు సవరణ ఆదేశాలు 2026 జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. అక్టోబర్ 1 నుంచి వచ్చే కొత్త నిబంధనలు వాణిజ్య బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు,ప్రాంతీయగ్రామీణబ్యాంకులు, పేమెంట్ బ్యాంకుల, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు ఈ నూతన మార్గదర్శకాలు వర్తిస్తాయని ఆంబిఐ స్పష్టం చేసింది. ఇకపై ఒకే బ్యాంకుకు చెందిన విభిన్న శాఖాల్లో ఒకే మొత్తానికి, ఒకే రోజు ఓపెన్ చేసే డిపాజిట్లకు వేరు వేరు వడ్డీ రేట్లు ఇవ్వడానికి వీలు లేదు. అన్ని బ్రాంచులలోనూ ఒకే రోజు ఆమోదించిన సమాన డిపాజిట్లకు సమాన వడ్డీ రేటు వర్తింపజేయాల్సి ఉంటుంది. బ్యాంకులు తమ డిపాజిట్ వడ్డీ రేట్ల వివరాలను ముందుగానే వెబ్‌సైట్లో ప్రచురించాల్సి ఉంటుంది.

# ఆర్బీఐ రెపోరేట్, ఎఫ్ఐఐల కొనుగోళ్లే కీలకం

### ఈ వారం మార్కెట్ తీరుపై నిపుణుల అంచనాలు

**ముంబయి, ఆగస్టు 2:** స్టాక్ మార్కెట్లలో ఈ వారం ఇన్వెస్టర్లు కంపెనీల త్రైమాసిక ఆర్థిక ఫలితాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల కొనుగోలు, అమ్మకాల ధోరణిని నిశితంగా పరిశీలించనున్నారు. ఇవే మార్కెట్ తదుపరి దిశను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ పరిశోధన విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ, ఆగస్టు 3 నుంచి 5 వరకు జరిగే భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఈ వారంలో దేశీయ మార్కెట్లకు అత్యంత కీలక అంశంగా నిలవనుందని చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాల సీజన్ కొనసాగుతుండటంతో పలు లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్ కంపెనీలు తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయని తెలిపారు.అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ ఘర్షణకు సంబంధించిన పరిణామాలు, కీలక సముద్ర మార్గాల ద్వారా ముడి చమురు సరఫరా స్థిరత్వం మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా కొనసాగనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.నాలుగు నెలల వరుస విక్రయాల అనంతరం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు జూలై నెలలో భారతీయ ఈక్విటీ మార్కెట్‌లో తిరిగి నికర కొనుగోలుదారులుగా మారారు. ఆకర్షణీయమైన విలువలు, కార్పొరేట్ లాభాల మెరుగుదల, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల సడలింపు కారణంగా వారు సుమారు రూ.20,200 కోట్లు భారతీయ షేర్లలో పెట్టుబడి పెట్టారు.ఎన్‌రిచ్ మనీ సిఇఒ పొన్‌ముడి ఆర్ మాట్లాడుతూ, ఈ వారం పశ్చిమ ఆసియాలో భౌగోళికరాజకీయ పరిణామాల పైనే మదుపరుల దృష్టి కేంద్రీకృతమై ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా అమెరికా-ఇరాన్ ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చితే ముడి చమురు ధరలతో పాటు ప్రపంచ మార్కెట్లలో రిస్క్ సెంటిమెంట్‌పై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ వారం తమ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనున్న ప్రధాన కంపెనీల్లో డిఎల్ఎఫ్, ఎయిర్‌టెల్, ఒఎన్‌జిసి, హీరోమోటోకార్ప్, ఎల్ఐసి, ఎస్‌బిఐలు ఉన్నాయి.మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధన అధిపతి సిద్ధార్థ ఖేమ్కా మాట్లాడుతూ, దేశీయ ఆర్థిక సూచీలు బలంగా ఉండటం, తొలి త్రైమాసిక కార్పొరేట్ ఫలితాలు ఆశాజనకంగా రావడం వల్ల భారతీయ ఈక్విటీ మార్కెట్లు సానుకూల ధోరణితో కొనసాగే అవకాశం ఉందన్నారు. ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయం, భారత తయారీ మరియు సేవల కొనుగోలు పిఎంఐ సూచీ గణాంకాలు, ముడి చమురు ధరల కదలికలు, పశ్చిమ ఆసియాలో భౌగోళిక ఉద్రిక్తతలపై మార్కెట్ దృష్టి నిలవనుందని తెలిపారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

3 -8 Pg9th chel 2:3 -8 Pg9th chel 2.qxd 8/2/2026 10:35 PM Page 1



# ఉత్సాహం పొందేదెలా ?



కెరియర్‌లో ఏదో ఒక దశలో ఇలా అనిపించడం సహజమే. మీరు దాన్ని గుర్తించి, మార్పు రావాలని కోరుకోవడం మంచి ఆలోచన. అయితే, చాలామంది ఉద్యోగులకు వారాంతం తర్వాత ఆఫీసుకి వెళ్లాలంటే నిరుత్సాహపడుతుంటారు. కొంత మంది అయితే, జీతం కోసమే పనిచేస్తున్నామనీ అంటుంటారు. అందుకు కారణం పనిలో కొత్తదనం లేదని వాళ్లు భావించడమే. అలా అనుకుని పనిచేస్తే మాత్రం దీర్ఘకాలంలో ఏ ఉద్యోగమూ సంతోషాన్ని ఇవ్వదు. పైగా మనం రోజులో ఎక్కువ సమయం ఆఫీసులోనే ఉంటాం. కాబట్టి, చేసే పనిని నచ్చేలా చేసుకునే బాధ్యత మనదే. కొందరికి ఎక్కువ సమయం కూర్చొనే పని చేయాల్సి ఉంటుంది.

ఈ పరిస్థితి కూడా విసుగుకీ, డీమోటివేషన్‌కీ కారణమే. అలాంటప్పుడు..

మీరు శరీరాన్ని యాక్టివ్ చేసుకోవడానికి కొంత సమయం కేటాయించుకోండి. రోజుకి కనీసం అరగంటైనా సరే.. ఏదైనా వర్క్‌వుట్ చేయండి. శారీరక శ్రమ వల్ల ఎండార్ఫిన్లు విడుదలై నూతనోత్సాహం వస్తుంది. దాంతోపాటు మరీ విసుగ్గా అనిపిస్తే, పనికి కొంత విరామం తీసుకుని మళ్లీ మొదలుపెట్టండి. కుదిరితే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నించండి. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్లో అనేక సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీ ఉద్యోగార్హతను పెంచే లేదా మిమ్మల్ని ఉత్సాహపరిచే మరే కోర్సులో అయినా చేరి, నేర్చుకోవడం ప్రారంభించండి. ఇలా చేయడం వల్ల మనలో కొత్త ఉత్సాహం నిండుతుంది. తిరిగి పనిలో నిమగ్నమవడానికీ ఉపయోగపడుతుంది.

మధు మేహం, సైనస్ లాంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్‌క్రీమ్ తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతిష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లోచేసినా. ఐస్‌క్రీమన పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు.

## ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..

అందుకు ఐదు పదార్థాలు అవసర మౌతాయి. అవేమంటే.

200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10ఎం. ఎల్ వెనీలా లేదా స్ట్రాబెర్రీ వంటి ఫుడ్ ఎసెన్స్, 10 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబై సల్ఫేట్.. అంటే నిలవుం దేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక.. పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్‌క్రీమ్ పౌడర్ తయారైనట్లే! దీన్ని తడిలేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది. టేస్టీ టేస్టీ ఐస్‌క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలోనూ చేయొచ్చు.



# ఈ కాలంలో ఏం తినాలి ? ఏం తినకూడదు?



వర్షాకాలంలో చాలామంది జబ్బు పడుతుంటారు. ఇందుకు వాతావరణంలో జరిగే మార్పులే కాదు. మనం తీసుకునే ఆహారం కూడా ఓ కారణమే. జీర్ణక్రియ మందకొడిగా ఉండే ఈ కాలంలో తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది.. మరి, ఈకాలంలో ఫుడ్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం..

**ఫ్రైడ్ ఫుడ్.. వద్దు !.....** వర్షాకాలంలో నూనెలో వేయించిన పదార్థాలు, ఫ్రైడ్ ఫుడ్స్ మంచివి కాదు. ఎందుకంటే ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి జీర్ణ వ్యవస్థపనితీరు మందగిస్తుంది. కాబట్టి ఈ సమయంలో నూనె సంబంధిత పదార్థాలు తినడం వల్ల అవి తొందరగా జీర్ణం కావు. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అంతేకాదు.. ఇలాంటి అనారోగ్య పూరిత ఆహారం బరువు పెరిగేలా చేసి ఇతర అనారోగ్యాలకూ దారితీస్తుంది. అందుకే వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.



**కడిగాకే తినాలి...** ఆకుకూరలు మట్టిలో మొలకెత్తుతాయి. వీటిని నేరుగా భూమిలోంచి తీసి కట్టలు కట్టి అమ్ముతుంటారు. ఈ క్రమంలో మట్టిలోని క్రిములు, పురుగులు ఈ ఆకులపై చేరతాయి. ఆకుల రంగులోనే కలిసిపోయిన ఈ పురుగుల్ని కనిపించ కుండా ఆకుల్ని అలగే కట్‌చేసి తీసుకోవడం వల్ల నక్రిములు కడుపులోకి చేరతాయి. కాబట్టి ఒక్కో ఆకు పరిశీలించకే తరుక్కోవాలి. అలాగే శుభ్రంగా కడిగాకే వండుకోవాలి. భూమిలో మొలకెత్తే పుట్టగొడుగులు, దుంపలకూఇది వర్తిస్తుంది.

**ఇవి తొనద్దు!..** అలాగే వర్షా కాలంలో బయట దొరికే చాట్, పానీపూరీ, కట్‌లెట్, పావ్‌బాజీ, వంటి పదార్థాలు తినడం వల్ల విరేచనాలు, పచ్చకామెర్లు.. వంటి సమస్యలు రావచ్చంటున్నారు నిపుణులు. ఇందుకు వాటి తయారీలో వాడే కలుషితమైన నీరే కారణం. అలాగే వీటితో పాటు బయట దొరికే పండ్ల రసాలకు కూడా దూరంగా ఉండాలి. అంతగా కావాలనుకుంటే ఇంట్లో స్వయంగా తయారుచేసుకొని తీసుకోవాలి.

**కావాల్సినప్పుడే...** ఆఫీసులకు వెళ్లే మహిళలు పండ్లు, కూరగాయలు ముందురోజు రాత్రే కట్‌చేసుకొని పెట్టుకుంటారు. అయితే వర్షాకాలంలో ఈ పద్ధతి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎదుకంటే కట్ చేసుకొని పెట్టుకున్న పండ్లు, కాయగూరల ముక్కల్ని ఎంత జాగ్రత్తగా భద్రపరచినా.. ఈ కాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండడం వల్ల వాటిపై బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంటుంది. వీటిని అలాగే తీసుకోవడం వల్ల లేనిపోనీ ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటిని ఎప్పటికప్పుడే కట్ చేసుకోవడం మంచిది.

**మాంసాహారం...** ఈ కాలంలో మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో జీర్ణవ్యవస్థ పనితీరు నెమ్మదించడమే ఇందుకు కారణం. కాబట్టి వానాకాలంలో వీటికి సాధ్యమైనత దూరంగా ఉండడమే మేలంటున్నారు నిపుణులు ఇక చేపలు, రొయ్యలు.. వంటి సీఫుడ్‌ని సైతం దూరం పెట్టేయడమే మంచిదంటున్నారు.

# దక్షణ కాశీ

పంచారామ క్షేత్రాలలో ద్రాక్షారామం ఒకటిగా కనిపిస్తుంది. పూర్వం 'దక్షారామం'గా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం, కాలక్రమంలో ద్రాక్షా రామంగా పిలవబడుతోంది. పరమశివుడు ఇక్కడ భీమేశ్వరుడుగా కొలవబడుతుంటాడు. సాక్షాత్తు వ్యాసుడు ఇక్కడి స్వామివారిని దర్శించుకుని, తపస్సు చేసుకున్నాడని స్థల పురాణం చెబుతోంది. కాశీలో భిక్ష దొరకని కారణంగా వ్యాసుడు కాశీ నగరాన్ని శపించబోతాడు. అప్పుడు సాక్షాత్తు పార్వతీ పరమేశ్వరులు వచ్చి స్వయంగా భోజనం వడ్డించి, ఆయన ఆకలి బాధ తీరిన తరువాత ఇక కాశీ నగరాన్ని విడిచి వెళ్లవలిసిందిగా చెబుతారు. విశ్వనాథుడిని వదిలి వెళ్లడానికి వ్యాసుడు అంగీకరించడు. దక్షా రామం వెళ్లి అక్కడి భీమేశ్వరుడిని పూజించ మనీ, దక్షారామం దక్షిణ కాశీ అనీ .. అక్కడి స్వామి విశ్వనాథుడి ప్రతిరూపమని పార్వతీదేవి చెబుతుంది. దాంతో అక్కడి నుంచి బయలుదేరిన వ్యాసుడు .. అగస్త్య మహర్షిని కలుసుకుంటాడు. అగస్త్య మహర్షితో కలిసి అనేక క్షేత్రాలను ఆకాశ మార్గం ద్వారా దర్శిస్తూ దక్షారామా నికి చేరుకుంటాడు. అక్కడ అను నిత్యం ఆ స్వామి సేవలో గడుపుతాడు. అంతటి మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని దర్శించుకోవడం వలన, సమస్త దోషాలు తొలగిపోయి సకల శుభాలు చేకూరతాయి.



# కురులకు గుడ్డు

**నిగనిగ లాడే నల్లటి వాలు** కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్ ప్యాక్‌నుప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన-1,తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,



**తయారీ** : ముందు కోడిగుడ్డ సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచు కుంటే సరి. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి.

# ఆరోగ్యానికి వేపపూత

ఎండిన వేపపూతను తడిలేకుండా చూసితేనెలో వేసి ఎండలో కొన్నాళ్ళుంచి గట్టిపడిన తర్వాత ప్రతిరోజూ ఉదయాన ఒక చెంచా చొప్పున తింటే కఫదోషంపోయి జీర్ణశక్తిని కలిగించడమేకాక ఆకలిని పుట్టిస్తుంది. వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపినూరండి. పచ్చడిలా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది.



తెర

# 'చెన్నై లవ్ స్టోరీ' బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్




హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ వద్ద 50 కోట్ల రూపాయల భారీ వసూళ్ల సాధించింది. హార్ట్ టచింగ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ సినిమాకు ప్రతి ఒక్కరి ప్రశంసలు దక్కుతున్నాయి. టాలీవుడ్‌లో మరోసారి ప్రేమ కథా చిత్రాల స్టామినా తెలియజేసింది 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ సక్సెస్ నేపథ్యంలో 50 కోట్ల రూపాయల బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ మా 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాకు ఇంత ఘన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్. మీరు థియేటర్స్‌కు వెళ్లి టికెట్స్ కొని సినిమా చూడబట్టే ఈ విజయం సాధ్యమైంది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరించడం ద్వారా ఇంకా మరికొన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశాన్ని కల్పించారు అన్నారు.

డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ ప్రతి సినిమాకు అన్ని క్రాఫ్టుల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటాం. ఈ సారి మాత్రం మా ప్రొడ్యూసర్స్ నుంచి చాలా నేర్చుకున్నాను. ఒక సినిమాను ఇంతలా ప్రమోట్ చేయడం ఇటీవల కాలంలో మా సినిమాకే జరిగింది. నా తొలి చిత్రానికి ఇంత మంచి ప్రచారం కల్పించిన మా ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్ అన్నారు. హీరోయిన్ శ్రీగౌరి ప్రియ మాట్లాడుతూ 'ఇటీవల మిమ్మల్ని రెగ్యులర్‌గా కలుస్తూనే ఉన్నాం. మా సినిమాకు ఇంతటి విజయాన్ని అందించి 50 కోట్ల రూపాయల వసూళ్ల మూవీగా మార్చినందుకు ప్రేక్షకులకు పేరు పేరునా కృతజ్ఞతలు చెబుతున్నా. కంటెంట్ బాగుంటే విజయాన్ని అందించడంలో తెలుగు ఆడియెన్స్ ముందుంటారు' అని అన్నారు.ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ మాట్లాడుతూ 'మా అందరికీ వైరల్ ఫీవర్స్ ఉన్నాయి. అందుకే మేమేం మాట్లాడినా ఇప్పుడు వైరల్ అయినట్లే. ప్రీమియర్స్ వేస్తే రనౌట్ అయిపోతాం అనుకున్నాం కానీ హాఫ్ సెంచరీ కొట్టాం. మంచి కంటెంట్ తీసిన వాళ్లు తలదించుకోవాల్సిన అవసరం రాదు అని తెలుగు ఆడియెన్స్ ప్రూవ్ చేశారు. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ కొద్ది రోజులుగా మా కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా మన మీడియా మిత్రులను కలుస్తున్నాం. మీరు మా మూవీకి అందిస్తున్న సపోర్ట్‌కు థ్యాంక్స్. మా ప్రొడ్యూసర్స్ ఎస్‌కేఎన్, సాయి రాజేష్, ధీరజ్‌లకు సినిమా మీద ఉన్న ప్యాషనే మమ్మల్ని డ్రైవ్ చేస్తోంది. ఇంత పెద్ద సక్సెస్ మా సినిమాకు దక్కిందంటే కారణం మా ప్రొడ్యూసర్స్. సినిమా కోసం మీరు రాజీ పడకుండా ఖర్చు పెడుతుంటారు.

# 'శ్రీనివాస మంగాపురం'తో జై కృష్ణ హీరోగా సక్సెస్ అయ్యాడు

## ప్రెస్ మీట్‌లో ఘట్టమనేని ఆదిశేషగిరిరావు



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని బ్లాక్ బస్టర్ మూవీ 'శ్రీనివాస మంగాపురం'తో హీరోగా పరిచయం అయ్యారు. ఈ చిత్రానికి అజయ్ భూపతి దర్శకత్వం వహించారు. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వినిదత్ సమర్పించారు. నిర్మాత పి. కిరణ్ నిర్మించారు. రాషా తడాని హీరోయిన్‌గా పరిచయమైయింది. జూలై 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో ఘన విజయం అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రెస్ మీట్‌లో ఘట్టమనేని ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ: "ప్రేక్షకులకు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాపై అభిమానులు ఎంతో ప్రేమ, ఆదరణ చూపించారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. కృష్ణ అభిమానులు దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'మేము కృష్ణ అభిమానులం' అని చెప్పుకోవడానికి వారు ఎప్పుడూ గర్వపడుతుంటారు అన్నారు. హీరో జై కృష్ణ మాట్లాడుతూ 'నా తొలి సినిమా శ్రీనివాస మంగాపురంకు, నా పెర్ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఇస్తున్న ఆదరణకు థ్యాంక్యూ సో మచ్. చాలా ఆనందంగా ఉంది. ఘట్టమనేని అభిమానులందరికీ ధన్యవాదాలు' అన్నారు. నిర్మాత కెఎస్ రామారావు మాట్లాడుతూ 'ఈ సినిమా నేను చూశాను. చాలా అద్భుతంగా ఉంది. జై కృష్ణ ఎక్స్‌ట్రార్డినరీగా పెర్ఫార్మ్ చేశాడు. దత్తు గారు పెద్ద సినిమాలను ఎంత గ్రాండ్‌గా నిర్మిస్తారో, ఈ సినిమాను కూడా అదే స్థాయిలో తీశారు' అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ 'జై కృష్ణకు కంగ్రాచ్యులేషన్స్. మేము కృష్ణ అభిమానులం. మా బ్యానర్‌లో తొలి సినిమా మహేష్ బాబు చేశారు. ఈ సినిమాను నేను ఫస్ట్ డే, ఫస్ట్ షో చూశాను. జై కృష్ణ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశాడు' అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ 'మాకు జై కృష్ణ రూపంలో మరో హీరో దొరికాడు. అభిమానులు కూడా ఆయనకు థ్యాంక్స్ చెబుతారు, అంత బాగా చేశాడు. పాటలు, ఫైట్స్, పెర్ఫార్మెన్స్... ప్రతి విషయంలో తన ప్రతిభను చక్కగా చూపించాడు. తన ప్రతి సినిమా మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను' అన్నారు.


# 8న 'టాక్సిక్' ట్రైలర్ రిలీజ్



రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ ఎదురుచూపులకు తెరదించుతూ మేకర్స్ తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసి, సినిమా ట్రైలర్‌ను ఆగస్టు 8, 2026న రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కొత్త పోస్టర్‌లో యష్ పోషిస్తున్న 'రాయా' పాత్రను సిల్హౌట్ రూపంలో చూపించారు. చేతిలో టామీ గన్ పట్టుకుని కనిపించే ఈ పోస్టర్, సినిమా ప్రపంచం ఎంత రా, ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో సూచిస్తోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌లాగే ఈ పోస్టర్ కూడా సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తూ, సినిమా కథపై అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ట్రైలర్‌ను బెంగళూరులో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. యష్, కేవీఎన్ ప్రొడక్షన్స్ హోమ్ స్టేట్ అయిన కర్ణాటక నుంచే సినిమా ప్రమోషన్స్‌కు శ్రీకారం చుడుతున్నారు. అలాగే ఆగస్టు 8 తేదీకి మరో ప్రత్యేకత కూడా ఉంది. 'టాక్సిక్' షూటింగ్ ప్రారంభమై సరిగ్గా రెండేళ్లు పూర్తవుతున్న రోజునే ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు.

ఇప్పటివరకు పోస్టర్లు, గ్లింప్స్, పాటల ద్వారా మేకర్స్ సినిమా ప్రపంచాన్ని కొద్దికొద్దిగా పరిచయం చేస్తూ వచ్చారు. కానీ కథలోని అసలు మిస్టరీని మాత్రం బయటపెట్టలేదు. ఇప్పుడు విడుదల కానున్న ట్రైలర్‌తో 'టాక్సిక్' ప్రపంచం, ప్రధాన పాత్రలు, సినిమా స్కేల్, కథలోని అసలు కాన్ఫ్లిక్ట్ ను ప్రజెంట్ చేయనున్నారు. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యష్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో కూడా విడుదల కానుంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ నిర్మిస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' చిత్రం ఆగస్టు 26, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# KJQ (కింగ్ జాకీ క్వీన్) నుంచి సాంగ్ విడుదల



Šõసక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి SLV సినిమాస్ బ్యానర్‌పై నిర్మించిన క్రైమ్‌డ్రామా KJQ (కింగ్ జాకీ క్వీన్). 1990ల నాటి నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో 'దసరా', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలతో గుర్తింపు పొందిన దీక్షి త్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. వీరితో పాటు నూతన నటుడు శశి ఓదెల, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గత ఏడాది కన్నుమూసిన దర్శకుడు KK కి ఇది చివరి చిత్రం. ఆయన క్రియేటివిటీ, సినిమా పట్ల ఆయనకున్న అంకితభావానికి ఇది ఒక నివాళిగా నిలుస్తుంది. ఇప్పటికే విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. తాజాగా మేకర్స్ నువ్వే తోపు సాంగ్ రిలీజ్ రిలీజ్ చేశారు. పూర్ణచంద్ర తేజస్వి పవర్ ఫుల్ బీట్స్‌తో ఈ సాంగ్‌ని కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ క్యాచిగా

# 'సమ్మర్ హాలిడేస్'నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. 'సమ్మర్ హాలిడేస్' సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే 'సమ్మర్ హాలిడేస్' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రతి స్నేహితుడికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ 'సమ్మర్ హాలిడేస్' సినిమా నుంచి మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో కీ రోల్స్ చేస్తున్న రోహన్ రాయ్, అరుణ్ ఊరి కాలువలో సరదాగా ఆడుకుంటున్న స్టిల్ ఆకట్టుకుంటోంది. వీళ్లిద్దరి పాత్రలు ప్రతి ప్రేక్షకుడు తన ప్రాణ మిత్రుడిని గుర్తుచేసుకునేలా ఉండబోతున్నాయి.

3-8Pg8exHMNWJQE:3-8Pg8exHMNWJQE.qxd 8/2/2026 11:59 PM Page 1



## ఉచిత చేపలు, రొయ్య పిల్లల కోసం రూ.116 కోట్లు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** మత్స్యకారుల జీవనోపాధి, అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేపలు, రొయ్య పిల్లల పంపిణీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 116 కోట్లు మంజూరు చేసింది. త్వరలో టెండర్ల ద్వారా ప్రక్రియ పూర్తి చేసి చెరువుల్లోకి ఉచితంగా చేప, పిల్లలను ప్రభుత్వం విడుదల చేయనున్నది.

## ప్రజల హక్కుల కోసమే సిపిఐ పోరాటం

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన లక్ష్యమని, అధికారాన్ని సాధించడం కోసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు స్పష్టం చేశారు. సిపిఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మక్దుం భవన్‌లో సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిం ది. కూనంనేని సాంబాశివరావు మాట్లాడుతూ.. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, విద్య వైద్య రంగాల ప్రైవేటీకరణ, కార్మిక-రైతు వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల తరఫున నిరంతరం పోరాడుతూ, వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ నెల 6 నుండి 14 వరకు పార్టీ నిర్వహించే ప్రచారయాత్రలను అన్ని నియోజకవర్గాల్లోని బలమైన డివిజన్లలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయడం సీపీఐ నైజమన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, దర్మేంద్ర, స్వామి, లక్ష్మణ్, రచ్చ కిషన్, హరినాథ్ రావ్, నర్సింహా సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖజానాకు పెరిగిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

### జూన్, జులైలో రూ.2,600 కోట్లు రాక

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం మాత్రం పెరిగింది. రిజిస్ట్రేషన్లు తగ్గినప్పటికీ, భూముల విలువలు సవరించడం మూలంగా గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 20 శాతం మేర రూ.400 కోట్లు పెరగడం విశేషం. ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం తొలిసారి జూన్ 5 నుంచి సవరించిన భూముల విలువలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. భూములు, ఆస్తుల మార్కెట్ విలువలను ప్రభుత్వం 25 నుండి 100 శాతం మధ్య ధరల శ్లాబులతో సమగ్రంగా సవరించింది. ఈ సవరణ తరువాత ఎక్కువగా రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి అత్యధికంగా ఆదాయం సమకూరింది. గతేడాది జూన్ జూన్ 5వ తేదీ నుంచి జూలై నెలాఖరు వరకు 2.9 లక్షల రిజిస్ట్రేషన్లు కాగా, రూ.2,200 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరాయి. గతేడాది ఈ జూన్, జూలై నెలల్లోజరిగిన రిజిస్ట్రేషన్లతో పోల్చితే ఈ ఏడాది జూన్ 5వ తేదీ నుంచి జూలై నెలాఖరు వరకు 2.55 లక్షల రిజిస్ట్రేషన్లు మాత్రమే నమోదు అయ్యాయి. అంటే సుమారు 35 వేల రిజిస్ట్రేషన్లు తగ్గాయి. అయితే ఆదాయ పరంగా గత సంవత్సరంతో పోల్చితే 20 శాతం పెరుగుదల కన్పించి రూ.2,600 కోట్లు సమకూరడంతో ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. సవరించిన మార్కెట్ మార్గదర్శక విలువలు మరియు సవరణకు ముందు జరిగిన హడావిడి కారణంగా ఒక్క జూన్ 2026 నెలలోనే రూ.1,698.96 కోట్ల వసూళ్లతో దాదాపు రికార్డు స్థాయికి చేరుకుంది.

## ఎరువుల కోసం కేంద్రం ప్రత్యేక యాప్

### రాష్ట్రంలో 6 నుండి దీని ద్వారా ఎరువులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం ఎరువుల అమ్మకాల ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) అనే కొత్త డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌కు సంబంధించి యాప్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా రైతులు సబ్సిడీ ఎరువులను సులభంగా పొందవచ్చని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం యూరియా తదితర ఎరువుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి దాని ద్వారానే యూరియాను విక్రయిస్తోంది. ఇప్పుడు తాజాగా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ యాప్‌ను ఈ నెల 6వ తేదీ నుండి తెలంగాణలో అమలు చేయనుంది.

రైతులు తమ మొబైల్‌లోని ఈ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ లేదా సేవా కేంద్రాల ద్వారా ఎరువుల అవసరాన్ని ముందుగానే డిజిటల్‌గా బుకింగ్ చేసుకోవచ్చు. అవసరమైన ఎరువులను బుకింగ్ పూర్తయిన తర్వాత క్యూఆర్ కోడ్ లేదా టోకెన్ నంబర్ వస్తుంది. దాన్ని డీలర్ వద్ద చూపించి ఎరువులు తీసుకోవచ్చు. ఎక్కువసేపు క్యూలో వేచి ఉండకుండా, తాము ఎంచుకున్న స్థానిక రిటైలర్ నుండి తమ ధృవీకరించబడిన కోటాను సేకరించడానికి వీలు కలుగుతుంది. ఇక ఎరువులు పక్కదారి పట్టకుండా, బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతను నివారించడానికి ఈ యాప్‌ను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. ఇది ఉపయోగపడుతుంది. ఈ యాప్ పాయింట్ ఆఫ్ సేల్, ఇంటిగ్రేటెడ్ ఫర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తో అనుసంధానించబడి ఉంటుందని కేంద్ర వ్యవసాయ వాఖ అధికారులు వెల్లడించారు.



అదుపుతప్పి వాహనదారులపైకి దూసుకొచ్చిన కారు

## కార్మికనగర్‌లో బాలుడి కారు బీభత్సం

### ప్రమాదంలో అన్న మృతి, తమ్ముడికి గాయాలు.. ఏడు బైకులు ధ్వంసం

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** కారు నడిపుతున్న ఒక మైనరు వేగంగా వచ్చి అదుపుతప్పి ప్రమాదానికి కారణమైన సంఘటనలో అన్న మృతి చెందగా, తమ్ముడు తీవ్రంగా గాయపడ్డాడు. మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొన్న ఈ ఘటనలో రోడ్డుపై నిలిపి ఉంచిన ఏడు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ హెచ ఎఫ్‌నగర్‌కు చెందిన బాలుడు(17) జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు. ఆదివారం ఇద్దరు స్నేహితులతో కలిసి కార్మికనగర్‌కు వచ్చాడు. అందులో ఒక బాలుడు అద్దెకు తీసుకున్న టీఎస్09ఎఫ్‌కే4804 నంబరు గల బాలెనో కారును శుభ్రం చేసిన అనంతరం బాలుడు తన బైక్‌పై ఇంటికి వెళ్లాడు. కారు తాళాలు వాహనంలోనే ఉండగా, బాలుడి స్నేహితుడు కొద్దిదూరం కారు నడిపి పక్కన నిలిపాడు. ఆ తర్వాత మరో మైనర్ కారు నడపడానికి ప్రయత్నిం చాడు. నియంత్రణ కోల్పోయి కారు రోడ్డుపై నిలిపి ఉన్న ఏడు బైకులను, ఎదు రుగా వెళ్తున్న ద్విచక్రవాహనంపైకి దూసుకెళ్లడంతో వాహనంపై ప్రయా ణిస్తున్న సోదరులు రాజ్‌కుమార్(60), ప్రభాకర్ (55) తీవ్రంగా గాయపడ్డారు. వీరు కార్మికనగర్ నివాసితులు కాగా, ఆదివారం ఉదయం చర్చికి వెళ్తుండగా ప్రమాదానికి గురైనట్లు గుర్తించారు. గాయపడిన వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రాజ్‌కుమార్ పరిస్థితి విషమించి మృతి చెందగా అతని సోదరుడు మరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు వాహనం నడపడం, అద్దె కారును ఎలా విని యోగించారు అనే కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా లష్కర్ బోనాలు



ఆలయంలో పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తదితరులు



ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు తలసాని, జగదీశ్ తదితరులు

**ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్**

**తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం**

**పాల్గొన్న పిసిసి చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 2, ప్రభాతవార్త:** లష్కర్ బోనాలు అంగరంగ వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. సికిందరాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆషాడ బోనాల జాతర ఘటోత్సవం జులై 19న ప్రారంభమై 31తో ముగిసింది. ఆదివారం బోనాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాలైన పూలతో కోల్‌కతా డెకరేషన్‌తో అందంగా అలంకరించారు. వివిధ రకాలైన విద్యుద్దీపాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం సికిందరాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ముఖ్యమంత్రికి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇఒ గుత్తా మనోహర్‌రెడ్డి ఆలయ సంప్రదాయాల ప్రకారం మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. సనత్‌నగర్ శాసన సభ్యుడు, డెక్కన్ మానవ సేవా సమితి శతాబ్ది అధ్యక్షుడు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఖైరతాబాద్ శాసన సభ్యుడు దానం నాగేందర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికి శాలువా, మెమెంటోతో సత్కరించారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిన్‌రెడ్డి ఉన్నారు.

కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మధ్యాహ్నాం గం.12.45 నిలకు ఆలయానికి చేరుకున్న సీఎం ఆలయంలో 15 నిమిషాలపాటు ఆలయంలో ఉన్నారు. ఆదివారం ఉదయం మంత్రి పొన్నం ప్రభాకర్, మంజుల దంపతులు తొలిబోనం (బంగారు బోనం) సమర్పించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురియాలని అమ్మ వారిని వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళీ అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలన్నారు. రాష్ట్రం మధురకరంగా ఉండేలా అమ్మవారు ఆశీర్వదించాలని కోరుకున్నారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సికిందరాబాద్‌లో వెలిసి భక్తుల కొంగుబంగారంగా విలసిల్లు తున్న అమ్మ ప్రజలందరినీ చల్లంగా చూడాలన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండేలా అమ్మవారు ఆశీర్వదించాలని వేడుకున్నానని, ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అమ్మవారి ఆశీర్వాదం తోడవ్వాల న్నారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన సికిందరాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి దయతో ప్రజలంతా సుఖంగా, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. సీఎం రేవంత్ పాలనలో ప్రజలు ఆనం దంగా ఉన్నారన్నారు.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కెటిఆర్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తల్లి ఆశీర్వాదంతోనే తెలంగాణ సాధించామన్నారు. అమ్మకు ఇచ్చిన మాట ప్రకారం ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమ స్యలు తలెత్తవద్దని ఆకాంక్షించారు. వర్షాభావ పరిస్థితులు తొలగి వర్షాలు బాగా కురియాలని రైతులంతా సంతోషంగా ఉండేలా అమ్మవారు దీవించాలన్నారు.

తెలంగాణ సాంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కెసిఆర్‌దేనని కెటిఆర్ అన్నారు. ఎంపి ఈటల రాజేందర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు పవన్‌ఖేరా, రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌రావు, హైకోర్టు న్యాయమూర్తి సూర్యపల్లి నంద, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, హర్కర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ ప్రియాంకా ఆలా, నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్, జైళ్ల శాఖ డిజి సౌమ్యామిశ్రా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారథి వెన్నెల గద్దర్, కోట నీలిమ, తదితరులు ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## అధిక వడ్డీల ఆశ చూపి ఒకరు, చిట్టీల పేరుతో మరొకరు మోసం

### ఇంటికి తాళం వేసి పరారైన వ్యాపారస్తులు

### బుద్వేల్‌లో బాధితుల ఆందోళన



పరారైన చిట్టీ వ్యాపారస్తుల ఇంటి ముందు ధర్నా చేస్తున్న బాధితులు

**అత్తాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** చిట్టీల పేరుతో ఇద్దరు పలువురిని మోసం చేయడంతో బాదితులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌రెడ్డి వివరాల ప్రకారం..రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ గ్రామానికి చెందిన ప్రణీత్, శాంతిలు స్థానికంగా చిట్టిల వ్యాపారం చేస్తున్నారు. కాగా గత కొంత కాలంగా అడిగిన వారికి చిట్టిల డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడు. అంతే కాకుండా స్థానికుల నుంచి అధిక వడ్డీల ఆశ చూపి లక్షలలో డబ్బులు వసులు చేసినట్లు తెలిపారు. బాదితులు పిర్యాదు మేరకు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో రూ.5 కోట్ల వరకు మోసం. రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ గ్రామానికి చెందిన ఆశోక్ స్థానికంగా ఉన్న ప్రజలను చిట్టిల పేరు మోసానికి పాల్పడి తానే తనను వేదిస్తున్నారని బాధితులపై సీసీఎస్ లో పిర్యాదు చేసి నోటీసులు పంపిచడం గమనర్హం. బుద్వేల్ గ్రామంలో నివాసం ఉంటూ ఎస్ఆర్సీఎస్‌లో ఉద్యోగం చేస్తు స్థానికల వద్ద నమ్మకంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆశోక్ చిట్టిల వ్యాపారం చేస్తు వస్తున్నాడు. లక్షలలో వ్యాపారం చేయడంతో గ్రామ ప్రజలు దాదాపు అతని వద్ద చిట్టిలు వేసేవారని బాదితులు ఆరోపిస్తున్నారు.సుమారు 5 కోట్ల వరకు మోసం చేసి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో పాటు వెళ్లి పోయాడు. అంతే కాకుండా ఆశోక్ ఐపి పెట్టుకుని బాదితులు తనను అరస్ చేస్తున్నారని సీసీఎస్ లో పిర్యాదు చేసి వారికి నోటీసులను పంపించడంతో బాదితులు కంగు తిన్నారు. దీంతో వారు తాము మోసపోయామని గుర్తించి లొబోదిబో మని రోదిస్తున్నారు. ఈ విషయం గ్రామంలో చర్చనీయశంగా మారింది. మోసానికి పాల్పడిన ఆశోక్ ను చట్టపరమైన చర్యలు తీసుకుని భాదితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన ఇంటి ముందు ప్రజలు, బాధితులు ధర్నాకు దిగారు.

## విద్యార్థులు, యువకులపై లాఠీఛార్జి అమానుషం

### క్రిమినల్ వేస్ట్ అన్నందుకు సిఎం క్షమాపణ చెప్పాలి : ఎంపి డికె అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2, ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అని సంబోధించడం పై బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు, ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేక అడ్డమైన మాటలతో, విద్యార్థులను అగౌరవ పరిచేలా మాట్లాడటం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమేనని, ఇది క్షమించరానిదని మండిపడ్డారు. పేద విద్యార్థుల, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని, కూలీ పనులు చేస్తూ..కష్టాలు పడి పిల్లలను చదివిస్తూ..తమ పిల్లలు ఉన్నత విద్యవంతులు కావాలని కాలేజీలకు పంపిస్తే.. క్రిమినల్ వేస్ట్ అనడం సమంజసం కాదని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీలో వీకెండ్ క్లాసులకు వెళ్లి రెండు మాటలు నేర్చుకొని విద్యార్థులను అవమానించాల్సిన అవసరం లేదని, విద్యార్థులందరికీ మీ మాదిరి అటువంటి అవకాశం రాదని, చేతనైతే విద్యార్థులకు అటువంటి అవకాశాలు కల్పించాలని అంతేకాని విద్యార్థులను అవమానించేలా మాట్లాడటం సరికాదని అన్నారు. విద్య శాఖ ఎవరి చేతుల్లో ఉంది. విద్య శాఖ మంత్రి ఎవరు ఉన్నారు..? క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎందుకు ఇవ్వడం లేదు..? మూడు ఏళ్లలో మీరు విద్యారంగానికి చేసింది ఏంటనీ ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులను అగౌరవపరిచేలా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. విద్యార్థులు,యువకులు ప్రశ్నిస్తే.. లాఠీ ఛార్జ్ చేయిస్తూ.. కేసులు పెట్టడం పై విద్యార్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. విద్యార్థులు శాంతియుత నిరసన వ్యక్తం చేస్తే, లాఠీ ఛార్జ్ చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. నిన్న మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో విద్యార్థుల పై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జ్ ను ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల పై ఎటువంటి కేసులు నమోదు చేయవద్దని కోరారు. విద్యార్థులను గౌరవించలేని వారు విద్య శాఖ మంత్రి, రాష్ట్ర సీఎం అంటే విద్య వ్యవస్థ ఎటు వెళ్తుందని, విద్యార్థులను అవమానించిన రేవంత్ రెడ్డికి విద్యా శాఖ మంత్రిగా ఆ కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు.

## 9 నెలల చిన్నారిని చెరువులో ముంచి చంపిన తల్లి

### బైరామల్‌గూడలో విషాదం



**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** ఎల్బీనగర్ సమీపంలోని బైరామల్‌గూడలో మాతృత్వానికి మచ్చ తెచ్చింది ఓ తల్లి. నవమాసాలు మోసి కన్న పసిగుడ్డును కర్కశంగా చెరువులో ముంచి చంపేసింది మహిళ. ఈ ఘటన ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటలకు జరిగింది. మృతి చెందిన పాపాయిని 9 నెలల లోకసాని అనురాధగా గుర్తాంచారు. నిందితురాలైన తల్లి పేరు లోకసాని రాజేశ్వరి (34). ఇంజాపూర్‌లో నివసించే లోకసాని రాజేశ్వరీ అభంశుభం తెలియని చిన్నపాపాయిని చెరువులో ముంచి చంపేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని.. పోస్టుమార్టం కోసం చిన్నారి మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కన్నబిడ్డనే అమానుషంగా హత్య చేసిన రాజేశ్వరీ. మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు హత్యకు దారితీసిన కారణాలు తెలుసుకునేందుకు ఆమెను విచారిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి కృషి

### డిగ్రీ లెక్చరర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### టిజిసిజిటిఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల అభి.వృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టిజిసిజిటిఏ) స్పష్టం చేసింది. రాష్ట్రంలోని డిగ్రీ లెక్చరర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి తెలిపారు. వరుసగా నాలుగోసారి తమ ప్యానెల్ ఘన విజయం సాధించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఆదివారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్‌లో నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశం అనంతరం జరిగిన ఎన్నికల్లో డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి నాయకత్వంలోని ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. పదేళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధి, అధ్యాపకుల హక్కుల పరిరక్షణ, క్యాడర్ సమస్యల పరిష్కారం, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) అమలు, సేవా అంశాల పరిష్కారం, ప్రభుత్వంతో నిరంతర చర్చలు జరిపి అనేక విజయాలు సాధించడమే ఈ ఘన విజయానికి ప్రధాన కారణమని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సంఘ బలోపేతం, సంస్థాగత సంస్కరణలు, సభ్యుల భాగస్వామ్యం పెంపు, నూతన బైలాస్ అమలు, మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పించడం, జిల్లా, యూనిట్ స్థాయిలో సంఘాన్ని మరింత పటిష్టం చేయడం వంటి కీలక తీర్మానాలను చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ 2026-29 సంవత్సరాలకు ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడుగా డాక్టర్ జె. చిన్న, పాధ్యక్షుడుగా డాక్టర్ కె. తిరుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బెల్లి యాదయ్య, ఆర్థిక కార్యదర్శిగా ఎన్. రమేష్‌గౌడ్, మహిళా కార్యదర్శిగా డాక్టర్ సి.హెచ్.జ్యోత్స్న, ఈసీ సభ్యులుగా డాక్టర్ డి.ఈ. పావని, డాక్టర్ కె. కిరణ్ కుమార్ ఎన్నికైనట్టు తెలిపారు. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రతిష్ఠను ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు పనిచేస్తామని తెలిపారు.



ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తరిమెల నాగిరెడ్డి 50వ జయంతి సభ

## విప్లవ కమ్యూనిస్ట్ యోధుడు తరిమెల నాగిరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2 ప్రభాతవార్త:** విప్లవ కమ్యూనిస్ట్ యోధుడు తరిమెల నాగిరెడ్డి 50వ జయంతి సభ ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.ఝాన్సీ అధ్యక్షతన జరిగింది. తరిమెల నాగిరెడ్డి రాజకీయ దృక్పథం పై సభలో సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు సుబోధ్ మిత్ర, గుర్రం విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగిరెడ్డి దేశంలోని విభిన్న కమ్యూనిస్టు శక్తులను ఏకం చేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన రచించిన తాకట్టులో భారతదేశం పుస్తకం అప్పటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించిన ప్రామాణిక గ్రంథమని అన్నారు. సభను ప్రారంభిస్తూ ఎస్. ఝాన్సీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తరిమెల నాగిరెడ్డి చేసిన కృషి, ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్రను వివరించారు. ఐదు దశాబ్దాలుగా ఆయన రాజకీయ ఆలోచనలపై విస్తృత చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సభను నిర్వహించినట్లు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యురాలు తోట జ్యోతిరాణి మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ విదేశీ పెట్టుబడులపై అధికంగా ఆధారపడుతోందని, స్వదేశీ ఉత్పత్తి రంగం బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాగిరెడ్డికి వర్గ దృక్పథం ఏర్పడి కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారని చెప్పారు. అనంతరం ధరిత్రి క్రియేషన్స్ రూపొందించిన 'మ్యాన్ ఆఫ్ ది ఎర్త్ తరిమెల నాగిరెడ్డి' డాక్యుమెంటరీని ప్రదర్శించారు. డాక్టర్ గంటా వెంకట్రావు, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ ప్రసంగిస్తూ నాగిరెడ్డి ఉద్యమ నిబద్ధత, దేశ ఆర్థిక విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కర్ణాటక రైతు సంఘం తరఫున అడ్వకేట్ మల్లికార్జున్ రెడ్డి సందేశం ఇచ్చారు. సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్ నాయకుడు జయ్కుమార్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, భాస్కర్, సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకుడు గుర్రం విజయ్కుమార్, పత్రికా విలేకరి హర్ష ఠాకూర్ తదితరులు ప్రసంగించారు. సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## భరతమాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య

### మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి



సమావేశంలో ప్రసంగిస్తున్న మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి) ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఆజన్మాంతం భరత మాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య అని శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య యాదిలో సభ చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి.ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన గానసభలోని కళాలలిత కళావేదికలో తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిరికొండ మధుసూద నాచారి మాట్లాడుతూ జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారని , ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే త్రివర్ణ పతాకాన్ని అందించిన ఆ మహనీయుని స్మరించుకోవాలి అని అన్నారు.కోట్లాది మంది భారతీయులను ఏకం చేసే త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన వెంకయ్య కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక గొప్ప శక్తి అని పేర్కొన్నారు. అంతటి మహోన్నతమైన పని చేసినా, ఆయన జీవితాం తం నిరాడం బరంగా, సామాన్య వ్యక్తిగా గడపడం ఆయనలోని నిబద్ధతకు నిదర్శన మన్నారు. ఆయన కేవలం జెండా రూపకర్త మాత్రమే కాదని, భూగర్భ శాస్త్రం, వ్యవసాయం అపారమైన జ్ఞానం కలిగిన మేధావి అని నేటి తరానికి వివరించారు. పింగళి వెంకయ్య ఆశయాలను స్మరించుకుంటూ, జాతీయ పతాకం పట్ల గౌరవం కలిగి ఉండటమే కాకుండా, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ రచయిత్రి కేతవరకు రాజ్యశ్రీ, అంతర్జాతీయ గాయకుడు చింతలపూడి త్రినాథ్‌రావు, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.